బుధవారం 25 నవంబరు 2026

https://www.telugudesam.org

చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

జనవరి 1 నుంచి

విజయవాడ బుక్ ఫెస్టివల్

సీఎం చంద్రబాబును ఆహ్వానించిన ప్రతినిధులు

మున్సిపల్ స్టేడియం కేటాయించాలని వినతి

- వివరాలు 3లో..

మత్స్యకారుల ఆచూకీ గుర్తించండి




- గాలింపు చర్యలు ముమ్మరం చేయాలి
- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

5

కాకినాడ జిల్లా ఉప్పాడకు చెందిన ఏడుగురు మత్స్యకారులతో సముద్రంలో గల్లంతైన బోటు ఆచూకీ కనుగొనేందుకు సమన్వయంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. గాలింపు చర్యలపై అధికారులతో మంగళవారం సమీక్షించారు. మత్స్యకారుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడంతో పాటు సమాచారాన్ని వారికి ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు. బోటు ఆచూకీ కనుగొని మత్స్యకారులను క్షేమంగా తీసుకురావాలని స్పష్టం చేశారు.



లాభసాటిగా పంటల సాగు



- సీజన్‌కు ముందే యాక్షన్ ప్లాన్ సిద్ధం
- ఉద్యానరంగంలో పెట్టుబడుల ఆకర్షణకు ప్రత్యేకంగా హార్టికల్చర్ సమ్మిట్ నిర్వహణ
- వీలైనంత త్వరలో హార్టికల్చర్ హబ్ పనులు
- రైతుల ఆదాయం పెంచేలా మార్పులు తేవాలి
- వ్యవసాయ శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు

2

రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని మరింత ఆధునికంగా, లాభసాటిగా తీర్చిదిద్దేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందిం చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖలపై సచివాలయంలో మంగళవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇటీవల సంభవించిన వరుస తుఫాన్లు, ఎల్‌నినో విపత్తుల వంటి ప్రకృతి వైపరీత్యాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో పంట నష్టాన్ని నివారించేలా సాగు విధానాల్లో మార్పులు తీసుకురావాలని సూచించారు. తుఫాన్ల కారణంగా పంటలకు నష్టం వాటిల్లకుండా అవస రమైతే పంటల సాగు క్యాలెండర్‌ను ముందుకు జరపాలని ఆదేశించారు. ఉద్యానవన రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రత్యేకంగా 'హార్టికల్చర్ సమ్మిట్'ను నిర్వహించాలని సూచించారు.



పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు

- పోలీసు బలగాలతో పటిష్ట బందోబస్తు
- సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు భద్రత
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా

11

మూడు దశల్లో జరగనున్న పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ రెండో దశ ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారు లతో సమీక్షించారు. నవంబరు 26న జరగనున్న తొలిదశ గ్రామ పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ మలిదశ ఎన్నికలు ప్రశాంతం గా నిర్వహించేందుకు అవసరమైన పోలీసు బలగాలను ముందు గానే సమకూర్చుకోవాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మున్సిప ల్ ఎన్నికల్లో మేయర్, మున్సిపల్ చైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్ల ఎన్నికలకు సంబంధించి సూచనలు చేశారు.

విశాఖలో ఇంటర్నేషనల్ స్టోన్ ఫెస్ట్

- డిసెంబర్ 10 నుంచి నాలుగురోజులు
- పాల్గొననున్న సీఎం చంద్రబాబు
- ఏపీ ఖనిజ సంపద ప్రదర్శనకు ఏర్పాట్లు
- ప్రపంచవ్యాప్త మైనింగ్ వ్యాపారులకు
- మంత్రి కొల్లు రవీంద్ర ఆహ్వానం

7



రాష్ట్రంలోని ఖనిజ సంపదను ప్రపంచానికి చాటి చెప్పే లక్ష్యంతో డిసెంబర్ 10, 11, 12, 13 తేదీల్లో విశాఖ ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ (గ్రౌండ్స్)లో అంతర్జాతీయ స్టోన్ ఫెస్ట్ -2026 నిర్వహించనున్నారు. సీఎం చంద్రబాబు, కేంద్ర మైనింగ్ మంత్రి కిషన్‌రెడ్డి, దేశ విదేశాల నుండి మైనింగ్ రంగంలో ఉన్న వ్యాపార వేత్తలు హాజరుకానున్నారు. ఏపీ ఖనిజ సంపదను ప్రపంచానికి చూపించాలన్న లక్ష్యంతో ఈ స్టోన్ ఫెస్ట్ నిర్వహిస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

పంచాయతీ ఎన్నికలకు భారీ భద్రత

విజయోత్సవ ర్యాలీలపై నిషేధం: డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు మలివిడత స్థానిక సంస్థల ఎన్నికలకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా వెల్లడించారు. ప్రశాంతమైన, స్వేచ్ఛా యుత వాతావరణంలో ఈ ఎన్నికల నిర్వహణ కోసం 46,080 మంది పోలీసులతో భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల వద్ద ప్రత్యేక నిఘా, అదనపు బలగాల మోహరిస్తామని చెప్పారు. ఓటర్లు ఎలాంటి భయం, ఒత్తిళ్లకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ ఎన్నికల అనంతరం విజయోత్సవ ర్యాలీలపై నిషేధం విధించినట్లు ప్రకటించారు.

అమరావతి రీజియన్ అభివృద్ధిపై ముందడుగు

పోర్టులు, లాజిస్టిక్స్‌పై ప్రత్యేక దృష్టి - ఏఈఆర్ తొలి రౌండ్ టేబుల్ సమావేశం



అమరావతి ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికపై కీలక ముందడుగు పడింది. మంగళవారం లాజిస్టిక్స్, రవాణా, పోర్టులు, విమానాశ్రయాల రంగాలపై ఏఈఆర్ తొలి రౌండ్ టేబుల్ సమావేశం రాయపూడిలోని ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో జరిగింది. విజయవాడ విమానాశ్రయంలో అంతర్జాతీయ కార్గో టెర్మినల్ ఏర్పాటుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. మచిలీ పట్నం పోర్టును తూర్పు తీరానికి కీలక గేట్‌వేగా తీర్చిదిద్దాలని మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి సూచించారు.

3



శ్రీవారి భక్తులకు బీమా సౌకర్యం

- దేశంలోనే తొలిసారిగా అమలు
- సహజ మరణానికి రూ.2 లక్షలు

ఏడు కుటుంబాలకు చెక్కులు

- మిగత 6 లో..



లాభసాటిగా పంటల సాగుకు కార్యాచరణ

- సీజన్‌కు ముందే యాక్షన్ ప్లాన్ సిద్ధం
- ఉద్యానరంగంలో పెట్టుబడుల ఆకర్షణకు ప్రత్యేకంగా హార్టికల్చర్ సమ్మిట్ నిర్వహణ
- వీలైనంత త్వరలో హార్టికల్చర్ హబ్ పనులు
- రైతుల ఆదాయం పెంచేలా మార్పులు తేవాలి
- వ్యవసాయ శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని మరింత ఆధునికంగా, లాభసాటిగా తీర్చిదిద్దేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖలపై సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇటీవల సంభవించిన వరుస తుఫాన్లు, ఎల్‌నినో విపత్తుల వంటి ప్రకృతి వైపరీత్యాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో పంట నష్టాన్ని నివారించేలా సాగు విధానాల్లో మార్పులు తీసుకురావాలని సూచించారు. వ్యవసాయ రంగంలో గణనీయమైన మార్పులు, స్పష్టమైన ఫలితాలు, అధిక లాభాలు కనిపించాలని స్పష్టం చేశారు. హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు సహకారంతో సుమారు రూ.40 వేల కోట్ల నిధులను సమీకరించాలని, మిగిలిన రూ.60 వేల కోట్లను వివిధ పెట్టుబడుల ద్వారా సమకూర్చుకుని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వీలైనంత త్వరలో హార్టికల్చర్ హబ్ పనులు ప్రారంభించాలని, ప్రతినెలా పురోగతిపై సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. ఇందులో ప్రకృతి వ్యవసాయం, మైక్రో ఇరిగేషన్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఉద్యాన పంటల్లో కొత్త రకాలను పరిచయం చేస్తూ ఆధునిక సాగు విధానాలను ప్రోత్సహించాలని తెలిపారు.

ఆధునిక పంటల సాగును ప్రోత్సహించాలి

ఉద్యానవన రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు, బలో పేతం చేసేందుకు ప్రత్యేకంగా 'హార్టికల్చర్ సమ్మిట్'ను నిర్వహిం చాలని అధికారులను సీఎం ఆదేశించారు. అలాగే ఫుడ్ ప్రాసెసిం గ్ రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని, పంటల ఉత్పత్తి నుంచి ప్రాసెసింగ్, మార్కెటింగ్ వరకు సమగ్ర వ్యవస్థను అభివృ ద్ధి చేయాలని సూచించారు. ఉద్యానవన పంటల సాగుతో కరువు పరిస్థితులను అధిగమించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఉద్యానవన సాగులో అన్ని రాష్ట్రాల కంటే ఏపీ ముందుందని అధికారులు వివరించారు. వ్యవసాయంలో ఆధునిక యంత్రాల వినియోగాన్ని పెంచాలని సూచించారు. అందుబా టులో ఉన్న ఆధునిక వ్యవసాయ యంత్రాలను ప్రదర్శించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఆధునిక పంటల సాగును ప్రోత్సహించడంతో పాటు కొత్త రకాల పంటలను రైతులకు పరిచయం చేయాలని, భూసార పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. రైతులతో పాటు కౌలు రైతుల ప్రయోజనాలను కూడా కాపాడాలని సూచించారు.

తుఫాన్లను తట్టుకునేలా పంటల సాగు క్యాలెండర్

తుఫాన్ల కారణంగా పంటలకు నష్టం వాటిల్లకుండా అవస రమైతే పంటల సాగు క్యాలెండర్‌ను ముందుకు జరపాలని సీఎం ఆదేశించారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి సాగును ముందుగానే ప్రారంభించి తుఫాన్ల ప్రభావం పంటలపై పడకుండా చూడాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయంలో సాగు చేసిన వరి పంటలకు ఇటీవల సంభవించిన తుఫాన్లతో పెద్దగా నష్టం వాటిల్లలేదని, దీనిపై వరి రైతుల్లో అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. ప్రతి పంట సీజన్ ప్రారంభానికి ముందే సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం సూచించారు. వాతావరణ పరిస్థితులు, మార్కెట్ అవసరాలు, నీటి లభ్యత, పంటల సాగు కాలం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. 2027-28 నాటికి 26.5 లక్షల మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేలా ప్రోత్సహించాలని, ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తరించాలని తెలిపారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించే రైతులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తు న్న ఆర్థిక ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ అంశానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను ఉటంకిస్తూ మరోసారి కేంద్రానికి లేఖ రాయాలని తెలిపారు. అలాగే కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమర్థ నీటి నిర్వహ ణ చేపట్టాలని సూచించారు. జలధార-2 పనులను మార్చి నాటికి పూర్తి చేయాలని, అవసరమైతే జలధార-3 కార్యక్రమాన్ని కూడా చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. రాష్ట్రంలో వర్షపాతం ఎంత నమోదవుతోంది, భూగర్భ జలాల లభ్యత ఎంత ఉందనే అంశాలపై కచ్చితమైన సమాచారం అందుబాటులో ఉండాలని, వర్షపు నీటి వినియోగం, భూగర్భ జలాల సంరక్షణకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.

రైతుల కోసం అన్ని సేవలూ ఒకే యాప్‌లోకి

వ్యవసాయం, ఆక్వా, హార్టికల్చర్ రంగాలకు సంబంధించిన సేవలన్నింటినీ ఒకే యాప్ పరిధిలోకి తీసుకురావాలని సూచిం చారు. రైతులకు అవసరమైన సమాచారం, సాగు సూచనలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఒకే వేదిక ద్వారా అందుబాటు లోకి తేవాలని తెలిపారు. రైతు సేవా కేంద్రాల నుంచి క్షేత్రస్థాయి సమాచారం సేకరించి ఏడాది పొడవునా రాష్ట్రంలో పచ్చదనం ఉండేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అగ్రివాచ్‌పై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించి దాని సమర్థ వినియోగంపై అధికా రులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. రాష్ట్రంలో పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచాలని సూచించారు. మేకలు, గొర్రెల పెంపకాన్ని ప్రోత్సహించి పశుసంపదను పెంచాలని, వీబీ-జీ రామ్-జీ పథకాన్ని పశుసంపద అభివృద్ధికి ఏ మేరకు వినియో గించుకోవచ్చో అధ్యయనం చేయాలని సూచించారు.

12.64 లక్షల హెక్టార్లలో పంట నష్టం

ఈ ఏడాది ఖరీఫ్‌లో ఎల్‌నినో కరువు పరిస్థితులు, అర్నబ్, మురసు తుఫాన్లు, భారీ వర్షాల కారణంగా 26 జిల్లాల్లో మొత్తం 12.64 లక్షల హెక్టార్లలో వ్యవసాయ, ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లినట్లు అధికారులు వివరించారు. ఇందులో 9.67 లక్షల హెక్టార్లలో ఎల్‌నినో కరువు ప్రభావంతో పంటలు దెబ్బతిన్నాయి. అర్నబ్ తుఫాను కారణంగా 13 జిల్లాల్లో 3.82 లక్షల మంది రైతులకు చెందిన పంటలు దెబ్బతినగా, మురసు తుఫాను ప్రభా వంతో 9 జిల్లాల్లో 52,402 మంది రైతులకు చెందిన పంటలకు నష్టం వాటిల్లింది. తుఫాన్ల కారణంగా దెబ్బతిన్న పంట నష్టం వివరాలతో నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందించినట్లు అధికా రులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రకృతి వైపరీత్యాల కారణం గా దెబ్బతిన్న పంటలకు మొత్తం రూ.2,743 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని అధికారులు ప్రతిపాదించారు. రాష్ట్రంలో 11.55 లక్షల హెక్టార్ల సాగు విస్తీర్ణం పంటల బీమా పరిధిలో ఉందని అధికారు లు తెలిపారు. నష్టపోయిన పంటలకు రూ.1,732 కోట్ల బీమా క్లెయిమ్‌లు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నట్లు వెల్లడిం చారు. ప్రతి రైతు బీమా పరిధిలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బీమా కింద ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు బీమా పరిహారం కూడా అందే అంశంపై సమగ్ర అవగాహన కల్పించాలని తెలిపారు. డిజి రైతుబజార్ ప్రారంభించాక ఇప్పటికి లక్షకు పైగా ఆర్డర్లకు పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే మొబైల్ రైతుబజార్లు వచ్చే ఫిబ్ర వరి కల్లా మరో 40 పెంచనున్నట్లు వివరించారు. ఈ సమీక్షలో వ్యవసాయ, ఉద్యాన శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జనవరి 1 నుంచి విజయవాడ బుక్ ఫెస్టివల్

- **సీఎం చంద్రబాబును ఆహ్వానించిన ప్రతినిధులు**
- **మున్సిపల్ స్టేడియం కేటాయించాలని వినతి**



అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ, ప్రింటర్స్ అండ్ పబ్లిషర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సచివాలయంలో మంగళవా రం కలిశారు. 2027 జనవరి 1 నుంచి 11వ తేదీ వరకు విజయవాడలో నిర్వహించనున్న 37వ పుస్తక మహోత్సవానికి ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. జనవరి 1వ తేదీ సాయంత్రం 5 గంటలకు జరిగే పుస్తక మహోత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని కోరారు.

గత 36 ఏళ్లుగా విజయవాడలో పుస్తక మహోత్సవాలను నిర్వహిస్తున్నామని ప్రతి నిధులు ముఖ్యమంత్రికి వివరించారు. పుస్తక పఠనాన్ని ప్రోత్సహిం చడంతో పాటు విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాలు, సాహిత్య సమావేశాలు, పుస్తక ప్రియుల పాదయాత్ర వంటి కార్యక్రమాలను నిర్వహిస్తోన్నట్లు తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సహా పలువురు ప్రముఖులు, రచయితలు, సాహితీవేత్తలు ఈ పుస్తక మహోత్స వాల్లో పాల్గొన్న విషయాన్ని గుర్తుచేశారు. గతంలో పీడబ్ల్యూడీ మైదానంలో పుస్తక మహోత్సవాలను నిర్వహించామని, అనంతరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించామని తెలిపారు. గత రెండు పుస్తక మహోత్సవాలను ఇందిరాగాంధీ మున్సి పల్ స్టేడియంలో నిర్వహించిన నేపథ్యంలో ఈసారీ అదే వేదికను కేటాయించాలని కోరారు. పుస్తక మహోత్సవ ఏర్పాట్లతో సహా ఇతర అవసరాల నిమిత్తం డిసెంబరు 22 నుంచి జనవరి 16 వరకు స్టేడియంను కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. ప్రజల్లో పుస్తక పఠనాభిరుచిని పెంపొందించేందుకు విజయవాడలో రీసెర్చ్ అండ్ రిఫరెన్స్ లైబ్రరీని కూడా నిర్వహిస్తున్నట్లు సీఎంకు వివరించారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా పుస్తక మహోత్సవ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం, వివిధ ప్రభుత్వ శాఖల సహకారం అందించాలని కోరారు. ముఖ్యమంత్రిని కలిసిన వారి లో విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షుడు టి.మనోహర్ నాయుడు, వైస్ ప్రెసిడెంట్ జి.లక్ష్మీ, సెక్రటరీ కె.లక్ష్మయ్య, ప్రింటర్స్ – పబ్లిషర్స్ అసోసియేషన్ సెక్రటరీ కాట్రగడ్డ మోహన్ ఉన్నారు.

ఏపీలో భారీ రైల్వే ప్రాజెక్టుకు టెండర్ల ఆహ్వానం

- **బిక్కవోలు-దువ్వాడ మధ్య 3, 4 బ్రాడ్ లైన్లు**
- **45 మాసాల్లో పూర్తి చేయడమే లక్ష్యం**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో మరో భారీ రైల్వే ప్రాజెక్టు కు దక్షిణ కోస్తా రైల్వే టెండర్లను ఆహ్వానించింది. రూ. 4,299 కోట్లకు పైగా విలువ చేసే బిక్కవోలు-దువ్వాడ మధ్య 3, 4 బ్రాడ్ లైన్ల నిర్మాణానికి ఈపీసీ కాంట్రాక్టుకు ఆహ్వానం పలికిం ది. 151.08 కిలోమీటర్ల పొడవున కొత్త రైల్వే ట్రాక్‌లు నిర్మాణానికి ప్రతిపాదించింది. బిక్కవోలు-దువ్వాడలను కలుపుతూ సామర్ల కోట మీదుగా ఈ రైల్వే లైన్ మ్యాపింగ్ చేశారు. తుని, అనకాపల్లి ప్రస్తుత స్టేషన్లను బైపాస్ చేస్తూ ఈ రైల్వే లైన్ రూపుదిద్దుకుం టుంది. 45 మాసాల్లో ఈ రైల్వేలైన్ల నిర్మాణాన్ని పూర్తి చేయాల న్నది లక్ష్యంగా నిర్ణయించారు. దీనివల్ల విజయవాడ-విశాఖ మెయిన్‌లైన్ మీద రద్దీని తగ్గించేందుకు వీలు కానుంది. ఈ విస్తరణ వల్ల సరకు రవాణా రైళ్లకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో సివిల్, ఎలక్ట్రికల్, సిగ్నలింగ్, టెలి కమ్యూనికేషన్ పనులతో పాటు, విద్యుదీకరణ, కవచ్ పనులు ఇమిడి ఉన్నాయి. అనకాపల్లి-కొత్త వలస కొత్త బ్రాడ్ గ్రేజ్ లైన్‌కి ఈ ట్రాక్‌లను అనుసంధానం చేయనున్నారు. దక్షిణ కోస్తా పరిధిలో విజయవాడ, విశాఖపట్నం రైల్వే డివిజన్ల ట్రాక్‌లో ఇది పెద్ద పురోగతికి కారణం కానుంది. ప్రీ బిడ్ కాన్ఫరెన్స్‌ను డిసెంబరు 23న నిర్వహించ నున్నారు. 2027 ఫిబ్రవరి 15 వరకు టెండర్ల దాఖలుకు అను మతిస్తారు. నాలుగు సంస్థలతో కూడిన కన్సార్టియం కూడా ఈ పనులకు ఏక మొత్తంగా టెండర్ దాఖలుకు అవకాశం కల్పించా రు. చెన్నై- కోల్‌కతా ప్రధాన మార్గంలో ఉన్న ఈ ట్రాక్‌పై రైళ్ల రాకపోకల ఒత్తిడి తీవ్రంగా పెరిగింది. పెరిగిన ప్రయాణికుల రైళ్లకు తోడు సరకు రవాణా కూడా పెరగడంతో ట్రాక్‌లన్నీ చాలా రద్దీగా మారాయి. ప్రస్తుతం ఉన్న రెండు ట్రాక్‌లు సరిపోవడం లేదు. మూడు, నాలుగు ట్రాక్‌లు అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ మార్గాన్ని ప్రతిపాదించింది.

అమరావతి రీజియన్ అభివృద్ధిపై ముందడుగు

పోర్టులు, లాజిస్టిక్స్‌పై ప్రత్యేక దృష్టి - ఏఈఆర్ తొలి రౌండ్ టేబుల్ సమావేశం



అమరావతి (చైతన్యరథం): అమరావతి ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికపై కీలక ముందడుగు పడింది. మచిలీపట్నం, రామాయపట్నం గ్రీన్‌ఫీల్డ్ పోర్టుల అభివృద్ధి, ప్రత్యేక రవాణా మార్గాలపై ప్రధాన చర్చించారు. మంగళవారం లాజిస్టిక్స్, రవా ణా, పోర్టులు, విమానాశ్రయాల రంగాలపై ఏఈఆర్ తొలి రౌండ్ టేబుల్ సమావేశం రాయపూడిలోని ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యా లయంలో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, ఏపీ సీఆర్డీఏ అదనపు కమిషనర్ రాహుల్ కుమార్‌రెడ్డి, ఏపీఈడీబీ, ఏపీఐఐసీ, మారిటైమ్ బోర్డు, సీఐఐ సహా పలు ప్రైవేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, కంటైనర్ రైలు టెర్మినల్స్ ఏర్పాటుపై అధికారులు సమీక్షించారు. విజయవాడ విమానాశ్రయంలో అంతర్జాతీయ కార్గో టెర్మినల్ ఏర్పాటుపై ప్రత్యే కంగా దృష్టి సారించారు. విజయవాడ – గుంటూరు – అమ రావతి పరిధిలో ఆధునిక గిడ్డంగుల నిర్మాణ అవసరాలపై అధికారులు చర్చించారు. భూమి లభ్యత, కస్టమ్స్ ఖర్చుల రికవరీ, సరుకు రవాణా అంచనాలపై పెట్టుబడిదారులు స్పష్టత కోరారు. మచిలీపట్నం పోర్టును తూర్పు తీరానికి కీలక గేట్‌వేగా తీర్చి దిద్దాలని ఏపీ మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్‌కుమార్ సూచించారు. ఆక్వా, ఉద్యానవన ఎగుమతుల కోసం ఎయిర్ కార్గో, కోల్డ్‌చైన్ సదుపాయాలను బలోపేతం చేయాలని ఆదేశించా రు. అంతర్గత జలరవాణా పునరుద్ధరణ, సూక్ష్మస్థాయి లాజిస్టిక్స్ ప్రణాళికల రూపకల్పనకు పిలుపునిచ్చారు. ఏఈఆర్‌లో మొత్తం 8 రంగాల సమావేశాల్లో మొదటిది పూర్తి చేయగా, త్వరలో మిగతా రంగాలపై ఆయా సమావేశాలు జరగనున్నాయని సురేశ్ కుమార్ తెలిపారు.



ఆత్మవిశ్వాసానికి నిలువెత్తు నిదర్శనం

దివ్యాంగుడి డ్యాన్స్‌కు మంత్రి లోకేష్ ఫిదా

అమరావతి(చైతన్యరథం): మంత్రి నారా లోకేష్ మంగళవారం ఓ ఆసక్తికర వీడియోను తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. ఆత్మవిశ్వాసానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన దివ్యాంగుడైన మనోహర్ ప్రతిభను ఆయన ప్రశంసించారు. అతడి డాన్స్ చేస్తు న్న వీడియోను సామాజిక మాధ్యమాల్లో మంత్రి లోకేష్ చూశారు. మనోహర్ గురించి వివరాలను ఆరా తీసిన ఆయన అతడి ప్రతిభ ను ప్రశంసిస్తూ ఎక్స్‌లో వీడియో పోస్ట్ చేశారు. 'నీ సంకల్పానికి ఆ విధి సైతం చప్పట్లు కొట్టి అభినందించాల్సిందే మనోహర్. నీ ఆత్మవిశ్వాసం ఓ అద్భుతం. సోషల్ మీడియాలో నీ డ్యాన్స్ వీడియో చూసి వివరాలు తెలుసుకున్నాను. నాటు నాటు పాటకు డ్యాన్సే కాదు.. మనోహర్ షాట్ పుట్ అథ్లెట్, పాటలు కూడా పాడతాడట. ఆర్డీటీలో మనోహర్ లాంటి వందలాది దివ్యాంగు లకు నైతిక విలువలతో కూడిన విద్య, క్రీడలు, జీవన నైపుణ్యాలు నేర్పిస్తున్నారని తెలిసి సంతోషించాను. ఆకాశమే హద్దుగా ప్రయ త్నిస్తున్న మీరు బాల బాలికల భవిష్యత్తుకు వెలుగు దీపికలు. నిండైన ఆత్మవిశ్వాసపు ప్రతీకలు.. మీ ప్రతిభ అనన్య సామాన్యం. మీ అందరికీ అభినందనలు, ఆశీస్సులు' అని పేర్కొన్నారు.





నేడు పల్లె ప్రగతి... నాడు తిరోగతి


- **పశుసంపదతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త బలం**
- **కూటమి ప్రభుత్వంలో పశుసంవర్ధక రంగంలో అగ్రగామిగా ఏపీ**
- **రైతు కుటుంబాల ఆదాయానికి కూటమి ప్రభుత్వం భరోసా**



గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముక అయితే.. పశుసంవర్ధక రంగం ఆ వెన్నెముకకు మరింత బలాన్నిచ్చే కీలక ఆధారం. వ్యవసాయంతో పాటు పశుపోషణను ఉపాధి మార్గంగా మలుచుకోవడం ద్వారా గ్రామీణ కుటుంబాలకు నిరంతర ఆదాయం, రైతులకు ఆర్థిక భద్రత, గ్రామాలకు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. కూటమి ప్రభుత్వం పశుసంపద అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తోంది.

పశు సంపదే పల్లె ప్రగతికి పెట్టుబడి

ఆంధ్రప్రదేశ్‌లో పశు సంపద విస్తృతి గ్రామీణ ప్రాంతాల ఆర్థిక సామర్థ్యానికి నిదర్శనం. రాష్ట్రంలో పశు సంపద ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంచడమే కాకుండా పాల ఉత్పత్తి, మాంసం ఉత్పత్తి, కోళ్ల పరిశ్రమ, పశుదాణా తయారీ, రవాణా, మార్కెటింగ్ వంటి అనుబంధ రంగాలు అభివృద్ధి చెందుతున్నాయి. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు పశుపోషణ అదనపు ఆదాయ వనరుగా ఉపయోగపడుతోంది. పంటల సాగు ద్వారా వచ్చే ఆదాయం కాలానుగుణంగా ఉన్నప్పటికీ పాడి పశువుల ద్వారా ప్రతిరోజూ ఆదాయం పొందే వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తోంది. గొర్రెలు, మేకల పెంపకం వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పిస్తోంది. పశుసంవర్ధక రంగాన్ని గ్రామీణ కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మార్చే సమగ్ర అభివృద్ధి ప్రక్రియగా మార్చింది కూటమి ప్రభుత్వం.



గోకులాలతో గ్రామీణ పశుపోషణకు ప్రోత్సాహం

గ్రామీణ ప్రాంతాల్లో పశు సంపద పరిరక్షణ, పశుపోషణ అభివృద్ధికి 'పల్లె పండుగ' కార్యక్రమాల ద్వారా కూటమి ప్రభుత్వం రెండేళ్లలో 30,313 గోకులాలు నిర్మించింది. గ్రామీణ ప్రాంతాల్లో పశు పోషణను మరింత ప్రోత్సహించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది.

పశుగ్రాస భద్రతతో రైతులకు అండ

పశు సంపద అభివృద్ధిలో పశు గ్రాస (మేత) అత్యంత కీలకం. కరవు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పశుపోషకులు సమస్యను అధిగమించేందుకు కూటమి ప్రభుత్వం పశుగ్రాస పంపిణీపై దృష్టి సారించింది. 2024-25లో 4,770 మెట్రిక్ టన్నులు, 2025-26లో 26,432 మెట్రిక్ టన్నులు... మొత్తం 31,202 మెట్రిక్ టన్నుల పశుగ్రాసాన్ని పంపిణీ చేసింది. అదే విధంగా పశుగ్రాస సాగును ప్రోత్సహించేందుకు రెండేళ్లలో 4,217 మెట్రిక్ టన్నుల పశుగ్రాస విత్తనాలను రైతులకు అందించింది. దీనివల్ల రైతులు తమ గ్రామాల్లోనే మేతను సాగు చేసుకునే అవకాశాలు పెరిగాయి. పశుగ్రాస భద్రత కల్పించడం ద్వారా పాడి పరిశ్రమకు స్థిరత్వం లభించడంతో పాటు పశు పోషకులపై ఆర్థిక భారం తగ్గుతుంది.

పశు ఆరోగ్యమే రైతు ఆర్థిక ఆరోగ్యం

పశువులకు వచ్చే వ్యాధులు రైతుల ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ఈ పరిస్థితిని నివారించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో పశువైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం రెండేళ్లలో 26,512 పశు ఆరోగ్య శిబిరాల ద్వారా పశువులకు వైద్య పరీక్షలు, వ్యాధి నిర్ధారణ, టీకాలు వంటి సేవలు ప్రభుత్వం అందించింది.

పశు బీమాతో పశుపోషకులకు ఆర్థిక రక్షణ

పేద, మధ్య తరగతి కుటుంబాలకు పశువులే ప్రధాన ఆదాయ వనరు. అలాంటి పశువులు ప్రమాదాలు, వ్యాధులు లేదా ఇతర కారణాలతో మరణిస్తే ఆ కుటుంబాలు ఆర్థికంగా కుదేలయ్యే ప్రమాదం ఉంది. ఈ సమస్యకు పరిష్కారంగా కూటమి ప్రభుత్వం పశు బీమా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 2024-25లో 41,454 పశువులకు, 2025-26లో 18,546 పశువులకు కలిపి మొత్తం 60వేల పశువులకు బీమా సౌకర్యం కల్పించింది. పశు బీమా ద్వారా నష్ట భయం తగ్గి రైతుల్లో కూటమి ప్రభుత్వం భరోసా నింపింది.

కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో గుడ్ల ఉత్పత్తిలో మొదటి స్థానం, మాంసం ఉత్పత్తిలో నాలుగో స్థానం, పాల ఉత్పత్తిలో ఏడో స్థానం సాధించింది. రాష్ట్రంలో 25 లక్షలకు పైగా కుటుంబాలకు పశుసంవర్ధక రంగం జీవనాధారంగా మారింది. రాష్ట్ర స్థూల ఆర్థికోత్పత్తిలో 12.17 శాతం వాటా కలిగి ఉంది. పశుసంవర్ధక రంగాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకుంది. 2025-26 సంవత్సరానికి ఈ రంగంలో రూ.1,76,150 కోట్ల స్థూల విలువ జోడింపు (Gross Value Added)- First Advance Estimates) సాధించింది. స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో భాగంగా 2028-29 నాటికి ఈ రంగాన్ని రూ.3 లక్షల కోట్ల GVA స్థాయికి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకుంది.



వైసీపీ పాలనలో పశుసంవర్ధక రంగం నిర్లక్ష్యం

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పశుసంవర్ధక రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైంది. రాష్ట్రంలో 3,176 పశు వైద్య కేంద్రాలు ఉన్నప్పటికీ వాటిలో అనేక కేంద్రాల్లో కనీస సదుపాయాలు కూడా లేకుండా పోయాయి. పశువుల చికిత్సకు అవసరమైన మందులు, ఆధునిక పరికరాలు అందుబాటులో లేకపోవడం, భవనాలు శిథిలావస్థకు చేరడం వల్ల పశుపోషకులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యారు. రైతుల విరాళాలతో నిర్మించిన పాత భవనాలను కూడా సంరక్షించలేని పరిస్థితి ఏర్పడింది.


పశుసంపద బలోపేతమైతే రైతు కుటుంబం బలపడుతుంది.. రైతు కుటుంబం బలపడితే గ్రామం అభివృద్ధి చెందుతుంది.. గ్రామాలు అభివృద్ధి చెందితేనే స్వర్ణాంధ్ర నిర్మాణం సాకారమవుతుంది. ఇదే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పశుసంవర్ధక రంగానికి కొత్త ఊపునిస్తూ పల్లె ప్రగతికి బాటలు వేస్తోంది.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో 8 మంది మృతి

- **ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి**
- **ప్రమాదాలకు గల కారణాలపై ఆరా**
- **అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశం**



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రోడ్ ప్రమాదాల్లో 8 మంది మృతిచెందడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం జరిగిన ఈ రోడ్డు ప్రమాదాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విజయనగరం, విశాఖ పట్నం, పల్నాడు జిల్లాల్లో జరిగిన ప్రమాదాల్లో 8 మంది చనిపోయినట్లు అధికా రులు తెలిపారు. భోగాపురం సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మృతిచెందారని తెలిపారు. శ్రీకాకుళం నుంచి విశాఖపట్నం వైపు వెళుతున్న వాహనం, రహదారి పక్కన నిలిపి ఉన్న ట్యాంకర్‌ను వెనుక నుంచి బలంగా ఢీకొట్టిందని... డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవ డమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా గుర్తించి నట్టు చెప్పారు. ఈ ఘటనలో గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని అధికారులు వెల్లడించారు. విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలంలో మరో ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. బాటజంగాలపాలెం టోల్‌గేట్ వద్ద ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మంటలు చెలరేగి లారీ క్యాబిన్‌లో చిక్కుకున్న డ్రైవర్, క్లీనర్ ఇద్దరూ సజీవ దహనమ య్యారని వెల్లడించారు. మరోవైపు పల్నాడు జిల్లా క్రోసూరు మండలంలో జరిగిన మరో విషాద ఘటనలో ఇద్దరు అయ్యప్ప భక్తులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. క్రోసూరుకు చెందిన ముగ్గురు అయ్యప్ప మాలధారులు అమరావతిలో దర్శనం ముగించుకుని కారులో తిరిగి వస్తుండగా డ్రైవర్ నిద్రమత్తు కారణంగా వాహనం అదుపు తప్పి పక్కనే ఉన్న కాలువలోకి దూసుకెళ్లిందని వివరించారు. ఈ ప్రమాదంలో ఇద్దరు చనిపోగా... ఒకరు తీవ్రంగా గాయపడినట్లు చెప్పారు. గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించి వైద్యం



అందిస్తున్నామని వివరించారు. ఈ మూడు ఘటనలపై సంబంధిత జిల్లాల అధికారులు, పోలీస్, రవాణా శాఖ అధికారులు సమీక్షించాక కారణాలను విశ్లేషించి నివారణా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రమాదాల కట్టడికి అవసర మైన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.



గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ గుర్తించండి

గాలింపు చర్యలు ముమ్మరం చేయాలి

అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం

అమరావతి (చైతన్యరథం): కాకినాడ జిల్లా ఉప్పాడకు చెందిన ఏడుగురు మత్స్యకారులతో సముద్రంలో గల్లంతైన బోటు ఆచూకీ కనుగొనేందుకు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. గాలింపు చర్యలపై సంబంధిత అధికా రులతో మంగళవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో సమీక్షించారు. ఈ నెల 4వ తేదీన చేపల వేటకు వెళ్లిన మోటరైజ్డ్ ఫిషింగ్ బోటును పారాదీప్ పోర్టు సమీపంలో చివరిసారిగా గుర్తించినట్టు అధికారులు వెల్లడించారు. ఈ నెల 19వ తేదీ నుంచి ఆ బోటుతో సంబంధాలు తెగిపోయాయని వివరించారు. మత్స్యకారుల మొబైల్ ఫోన్లు, బోటులోని ట్రాన్స్‌పాండర్ స్విచ్ఛాఫ్ అయ్యాయని, జీపీఎస్ ద్వారా కూడా సమాచారం లభించకపోవ డంతో బోటు ఆచూకీ గుర్తించడం కష్టంగా మారిందని తెలిపారు. కాకినాడ, చెన్నై, ఒడిశా కోస్ట్‌గార్డ్ అధికారులతో సమ న్వయం చేసుకుంటూ గాలింపు కొనసాగిస్తున్నట్లు వివరించారు. భారత కోస్ట్‌గార్డ్ నౌకలు, హెలికాప్టర్లతో పారాదీప్ తీర ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. మత్స్యకారుల కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పడంతో పాటు, గాలింపు చర్యలకు సంబంధించిన సమాచారాన్ని వారికి ఎప్పటికప్పుడు తెలియజే యాలని సీఎం వారికి సూచించారు. బోటు ఆచూకీ కనుగొని మత్స్యకారులను క్షేమంగా తీసుకొచ్చేందుకు గాలింపు చర్యల్లో ఎలాంటి అలసత్వం లేకుండా చూడాలని స్పష్టం చేశారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు

రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

ప్రత్యేక ట్రాఫిక్ సిస్టం ఏర్పాటు



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, మరణాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ట్రాఫిక్ నిర్వహణను శాస్త్రీయంగా, సాంకేతికంగా ఆధునీకరించేందుకు రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయం కేంద్రంగా డైరెక్టరేట్ ఆఫ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ (డీటీఎంఆర్ఎస్)ను ఏర్పాటు చేస్తూ హోంశాఖ జీవో జారీ చేసింది. రాష్ట్ర డీజీపీ పరిపాలన, కార్యాచరణ నియంత్ర ణలో ఈ ప్రత్యేక విభాగం పనిచేయనుంది. ఎలక్ట్రానిక్ మానిట రింగ్, రహదారి ప్రమాదాలపై శాస్త్రీయ విశ్లేషణ, జాతీయ రహదారులపై నిరంతర పెట్రోలింగ్ విధానాల రూపకల్పనకు ఈ డైరెక్టరేట్ కేంద్రబిందువుగా మారుతుంది. పోలీస్, రవాణా, రోడ్లు-భవనాల శాఖల మధ్య సమన్వయం సాధించి, రాష్ట్రవ్యాప్తం గా ఏకరీతి ట్రాఫిక్ నిబంధనలు అమలు చేస్తుంది. కేంద్ర, రాష్ట్ర రహదారి భద్రతా సంస్థలతో సమన్వయం కోసం ఈ డైరెక్టర్ ప్రిన్సిపల్ పోలీస్ నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తారు. ఐజీ స్థాయి ఐపీఎస్ అధికారి డైరెక్టర్‌గా, డీఐజీ స్థాయి అధికారి సహాయకు డిగా వ్యవహరిస్తారు. కొత్త పోస్టులు సృష్టించకుండా, ప్రస్తుతం పోలీస్ శాఖలో ఉన్న సిబ్బందిని సర్దుబాటు చేయడం ద్వారా 50 నుంచి గరిష్ఠంగా 75 మంది సిబ్బందితో దీనిని నిర్వహిస్తారు. ఇందులో ఇద్దరు ఎస్పీ/ అదనపు ఎస్పీ స్థాయి అధికారులతో పాటు ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు ఉంటారు. అవసరాన్ని బట్టి రవాణా, ఆర్ అండ్ బీ శాఖల సాంకేతిక నిపుణులను డిప్యుటేషన్‌పై తీసుకుంటారు. కొత్త భవనాలు నిర్మించకుండా మంగళగిరి పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్న వసతులనే స్టేట్ ట్రాఫిక్ కమాండ్ అండ్ అనలిటిక్స్ సెంటర్ కోసం వినియోగిస్తారు. ఎలక్ట్రానిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పరికరాలకు స్టేట్ రోడ్ సేఫ్టీ ఫండ్, రోడ్ సేఫ్టీ సెస్, పోలీస్ ఆధునికీకరణ నిధులను వాడుకుంటారు. విభాగాల మధ్య అధికారాల పునరుక్తిని నివారించేందుకు, ప్రస్తుతం ఉన్న చైర్మన్, రోడ్ సేఫ్టీ అథారిటీ పదవి అవసరమా లేదా విలీనం చేయాలా అనే అంశాన్ని సమీక్షించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఉత్తర్వుల మేరకు తదుపరి కార్యాచరణ ప్రారంభించాలని రాష్ట్ర డీజీపీని ఆదేశిస్తూ హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ జీవో జారీ చేశారు.

అభివృద్ధికి, సంక్షేమానికే పట్టం కట్టాలి


- **పంచాయతీల్లోనూ కూటమి అభ్యర్థులను గెలిపించాలి**
- **టీడీపీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి మహమ్మద్ నూర్**

అమరావతి(చైతన్యరథం): పంచాయతీ ఎన్నికల్లోనూ అభివృ ద్ధికి, సంక్షేమానికే ప్రజలు ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని టీడీపీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షేక్ మహమ్మద్ నూర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ముగిసిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కూటమికి ప్రజలు పట్టం కట్టారన్నారు. ఈ రెండున్నర సంవత్సరాల కూటమి పాలన చూసి సమర్థ నాయకత్వానికి ప్రజలు ఓటు వేశారన్నారు. కూటమి ప్రభుత్వం సుపరిపాలనకు నిదర్శనం. గత వైసీపీ ప్రభుత్వం అరాచకంతో 20 సంవత్సరాల వెనక్కి తీసుకెళ్లి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని అడ్డుకున్నారన్నారు. అయితే కూటమి వచ్చాక ఈ రెండున్నర సంవత్సరాల పాలనలో చంద్రబాబు పాలన చూసి ఓర్వలేక గొడ్డలి పార్టీ ఎన్నో అరాచకాలు సృష్టిస్తూ ప్రజలలో ఎన్నికల వ్యవస్థపై అపోహలు సృష్టిస్తుందని విమర్శించారు. ఈవీఎంలైనా బ్యాలెట్ అయిన ఏదైనా స్పష్టమైన మెజార్టీతో కూటమి ప్రభుత్వానికి ప్రజలు జేజేలు పలుకుతున్నారన్నారు. ప్రజా తీర్పును గొడ్డలి హేళన చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అవమా నించడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. 2029 ఎన్నికల్లో వైసీపీ కనుమరుగు కావడం ఖాయమని జోస్యం చెప్పారు. పంచాయతీ



ఎన్నికలు, మున్సిపల్ మలి దశ ఎన్నికలలో కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.





ఇంద్రకీలాద్రిపై గిరి ప్రదక్షిణ



అమరావతి(చైతన్యరథం): కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని విజయవాడ ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ ఘనంగా జరిగింది. దుర్గా మల్లేశ్వరులు, విఘ్నేశ్వరుడు, సుబ్రహ్మణ్యస్వామి, ఆంజనేయ స్వామి తదితరులు కొలువైన ఇంద్రకీలాద్రి చుట్టూ గిరి ప్రదక్షిణ చేయడం వలన తమ కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాసం. పౌర్ణమి రోజున ఇంద్రకీలాద్రి గిరిప్రదక్షిణ శ్రేష్టమని పండితుల మాట. ఉదయం ఘాట్ రోడ్డు ప్రవేశంలోని కామధేను అమ్మవారి సన్నిధి నుంచి ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ వైభవంగా ప్రారంభం కాగా స్థానాచార్యులు విష్ణుభొట్ల శివ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ధర్మ ప్రచారం నిమిత్తం దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంప్రదాయ కోలాట నృత్యప్రదర్శనలు, భజన సంకీర్తనా గానం వంటి కళా బృందాల కళా ప్రదర్శనలు, మంగళవాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ గిరి ప్రదక్షిణ ఎంతో ఆధ్యాత్మిక అనుభూ తిని కలిగించింది.

కార్తికమాసం శివకేశవులకు అత్యంత ప్రీతి కరమైన మాసం. ఈ మాసంలో పుణ్యస్నానాలు, దీపారాధన, దాన ధర్మాలు, భగవన్నామస్మరణకు విశేష ప్రాధాన్యం ఉంది. ముఖ్యం గా కార్తిక పౌర్ణమి రోజున దీపాలు వెలిగించడం అత్యంత పుణ్య ప్రదమని పురాణాలు పేర్కొంటున్నాయి.



శ్రీవారి భక్తులకు బీమా సౌకర్యం

దేశంలోనే తొలిసారిగా అమలు - సహజ మరణానికి రూ.2 లక్షలు

పడు కుటుంబాలకు చెక్కులు



తిరుమల (చైతన్యరథం): ఇప్పటివరకు ప్రమాదాలకు మాత్రమే పరిమితమైన బీమా సౌకర్యాన్ని విస్తరించి తొలిసారిగా సహజ మరణాలకు కూడా వర్తించేలా టీటీడీ చర్యలు చేపట్టింది. దేశంలో ఎక్కడా లేనివిధంగా తిరుమలలో సహజ మరణానికి రూ.2 లక్షల బీమా ప్రయోజనం అందించే పథకాన్ని తొలిసారిగా అమల్లోకి తెచ్చింది. శ్రీవారి భక్తులకు 'శ్రీవారి యాత్ర సురక్ష' పథకం ద్వారా దేశంలోనే తొలిసారిగా భరోసా కల్పిస్తున్నట్లు టీటీడీ సాధికారిక మండలి చైర్మన్, ఈవో ముద్దాడ రవిచంద్ర తెలిపారు. గత రెండు నెలల్లో శ్రీవారి దర్శనం కోసం తిరుమలకు విచ్చేసి సహజంగా మరణించిన ఏడుగురు భక్తుల కుటుంబసభ్యులకు టీటీడీ అదన పు ఈవో వెంకయ్య చౌదరి, ఎల్ఎసీ ఆఫ్ ఇండియా సీఈవో, ఎండీ ఆర్.దొరైస్వామిలతో కలిసి మంగళవారం రూ.2 లక్షలు చొప్పున బీమా చెక్కలను అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న మృతుల కుటుంబసభ్యులు భావోద్వేగానికి గుర య్యారు. ఈవో రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబరు 9న ఈ పథకాన్ని ప్రారంభించినట్టు చెప్పారు. దేశానికే ఆదర్శ వంతంగా ఉండేలా శ్రీవారి యాత్ర సురక్ష పథకాన్ని రూపొందిం చామన్నారు. సహజ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాదంలో మరణించిన వారికి రూ.10 లక్షల చొప్పున అందించడం. జరుగుతుందన్నారు. గత రెండు నెలల్లో 17 మంది భక్తులు తిరుమలలో మరణించారని, వారిలో ఏడుగురి సభ్యులకు బీమా పరిహారాన్ని అందించామన్నారు. మిగిలిన వారికి త్వరలో అంది స్తామని తెలిపారు. అదనపు ఈవో వెంకయ్య చౌదరి మాట్లాడుతూ టీటీడీ కోసం ఈ బీమా పథదాన్ని ప్రత్యేకంగా తీసుకొచ్చేందుకు సహకరించిన ఎల్ఎసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో బీమా పరిహారాన్ని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

టికెట్ ఉన్నా.. చేకున్నా అందరికీ వర్తింపు

దర్శనం టికెట్లు ముందుగానే బుక్ చేసుకున్న వారితో పాటు నేరుగా వచ్చే భక్తులందరికీ ఈ బీమా వర్తిస్తుంది. దర్శన టికెట్లు ఉన్నవారి వివరాలు నేరుగా ఎల్ఎసీ డేటా బేస్‌లో నమోదవు తాయి. టికెట్ లేని వారు క్యూలైన్లలోకి ప్రవేశించగానే తిరుమ లలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోని సాంకేతికత ఆధారంగా వారిని గుర్తించి బీమా పరిధిలోకి తీసుకొస్తారు. భక్తుల తో పాటు తిరుమలలో నిస్వార్థంగా సేవలందించే 'శ్రీవారి సేవకు లకూ ఈ సదుపాయం వర్తిస్తుంది.

అన్నవరంలో వైభవంగా సత్యదేవుని గిరి ప్రదక్షిణ

- **కోలాహలంగా సాగిన రథం ఊరేగింపు**
- **గోవింద నామస్మరణతో మార్మోగిన రత్నగిరి**
- **కార్తీక పౌర్ణమి వేళ పోటెత్తిన భక్త జనం**



కాకినాడ(చైతన్యరథం): కాకినాడ జిల్లా అన్నవరం సత్యనారా యణ స్వామి గిరి ప్రదక్షిణ వైభవంగా, కనులపండువగా జరిగింది. పవిత్ర కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయ అధికారులు ఈ మహా ఉత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారి అనుగ్రహం పొందేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు అన్నవరానికి పోటెత్తారు. భక్తుల గోవింద నామస్మరణలతో రత్నగిరి, సత్యగిరి పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో మార్మోగిపోయాయి. ఉదయం 8 గంటలకు వేదపండితుల మం త్రోచ్చారణల నడుమ స్వామి, అమ్మవార్లను తిరుచ్చిపై ఆసీనులను చేశారు. అనంతరం గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారం భించారు. మధ్యాహ్నం 1.15 గంటలకు అన్నవరం తొలిపావం చాల వద్ద ప్రధాన గిరి ప్రదక్షిణ మొదలైంది. అక్కడి నుంచి గ్రామంలోని ప్రధాన రహదారి, జాతీయ రహదారి, బెండపూడి పోలవరం కాలువ గట్టు, పంపా సరోవరం మీదుగా ప్రదక్షిణ కొనసాగింది. రత్నగిరి, సత్యగిరుల చుట్టూ సుమారు 8.2 కిలోమీటర్ల మేర భక్తులు భక్తిశ్రద్ధలతో నడుస్తూ ప్రదక్షిణ పూర్తి చేశారు.

సత్యదేవుని రథం ఊరేగింపు...భక్తుల కోలాహలం

గిరి ప్రదక్షిణలో భాగంగా నిర్వహించిన సత్యదేవుని రథం ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. సుమారు మూడున్నర గంటల పాటు రథం ఊరేగింపు కోలాహలంగా సాగింది. స్వామివారి రథాన్ని దర్శించుకునేందుకు, మొక్కులు చెల్లించుకునేం దుకు భక్తులు పోటీపడ్డారు. ఉదయం ప్రారంభమైన భక్తజన సందడి రాత్రి వరకు ఏ మాత్రం తగ్గలేదు. గిరుల చుట్టూ ఎటు చూసినా భక్తుల కోలాహలమే కనిపించింది. లక్షలాది మంది భక్తులు వస్తారని ముందే అంచనా వేసిన రాష్ట్ర ప్రభుత్వం పక్కా ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వ ఆదేశాలతో దేవాదాయ శాఖ కమిష నర్ రామచంద్రమోహన్ స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు. అధికారులు చేపట్టిన చర్యల పట్ల భక్తులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. మరోవైపు గిరి ప్రదక్షిణ మార్గంలో స్వచ్ఛంద సంస్థలు తమ సేవా దృక్పథాన్ని చాటుకున్నాయి. నడక మార్గంలో భక్తులు అలసిపోకుండా దారి పొడవునా తాగునీరు, మజ్జిగ, పళ్లు, ఆహా రాన్ని ఉచితంగా పంపిణీ చేశాయి.

భారీగా భక్తులు తరలిరావడంతో పోలీసు శాఖ పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేసింది. గిరి ప్రదక్షిణ మార్గమంతా సీసీ కెమెరాలు, డ్రోన్ల సాయంతో పోలీసులు ప్రత్యేకంగా పర్యవేక్షిం చారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకు న్నారు. అన్ని శాఖల సమన్వయంతో అన్నవరం గిరి ప్రదక్షిణ ప్రశాంతంగా ముగిసింది.

బంగాళాఖాతంలో ద్రోణి

- **రాష్ట్రంలో నాలుగురోజుల పాటు పిడుగులతో కూడిన వర్షాలు**

అమరావతి(చైతన్యరథం): నైరుతి బంగాళాఖాతం నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు ద్రోణి విస్తరించి ఉంది. దీని ప్రభావంతో రానున్న నాలుగురోజులు రాష్ట్రంలో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం పేర్కొంది. బుధవారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు, కోనసీమ, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, శ్రీ సత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. మిగతా జిల్లా ల్లోనూ చెదురుమదురుగా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ప్రకటించింది. మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే సమయంలో చెట్ల కింద నిలబడరాదని వాతావరణ సంస్థ హెచ్చరించింది. కోస్తాంధ్ర, యానాం ప్రాంతాల్లో తేలిక పాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. గంటకు 30 నుంచి 40 కి.మీ, గరిష్ఠంగా 50 కి.మీ వేగంతో బలమైన గాలులు వీచే వీలుంది. తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు పడతాయి. ఉరుములతో కూడిన మెరుపులు సంభవించే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది. కాగా మంగళవారం కొండాపురంలో 39.2 మి.మీ, కొత్తపట్నం లో 34.4 మిమీ, కావలిలో 34.2 మిమీ, మారెళ్లలో 33.5 మిమీ, త్రిపురాంతకంలో 27.9 మిమీ, నెల్లూరులో 27.5 మిమీ, ములుకుదురులో 26 మిమీ, నెల్లూరు రూరల్లో 25.7 మిల్లీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.

గల్లంతైన ఆరుగురు మత్స్యకారుల కోసం ముమ్మర గాలింపు

- కోస్ట్‌గార్డ్, నౌకాదళ అధికారులతో నిరంతర సమన్వయం
- తుఫాను ప్రభావంతో బోటు దారి తప్పి ఉండొచ్చని అంచనా.. బంగ్లాదేశ్, మయన్మార్ దేశాలకు సమాచారం
- మత్స్యకారులను సురక్షితంగా తీసుకువచ్చేందుకు అన్ని చర్యలు
- కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దు.. ప్రభుత్వం అండగా ఉంటుంది
- రాష్ట్ర వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు భరోసా

అమరావతి (చైతన్యరథం): కాకినాడ జిల్లా ఉప్పాడ కొత్తపల్లి మండలం సుబ్బంపేట గ్రామానికి చెందిన ఆరుగురు మత్స్యకారులు సముద్రంలో గల్లంతైన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. వారి ఆచూకీ కనుగొనేందుకు భారత నౌకాదళం, కోస్ట్‌గార్డ్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ గాలింపు చర్యలను ముమ్మరం చేసినట్టు వెల్లడించారు. బాధిత కుటుంబాలు అధైర్యపడవద్దని, మత్స్యకారులను సురక్షితంగా తిరిగి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని భరోసా ఇచ్చారు. సుబ్బంపేటకు చెందిన గరికాని సింహాద్రి (తండ్రి మాములు) బోటుతో పాటు మరో పడవ ఈ నెల 4న చేపల వేట కోసం ఒడిశాలోని పారాదీప్ వైపు బయలుదేరాయని మంత్రి వివరించారు.

కుటుంబ సభ్యులు అందించిన సమాచారం ప్రకారం పారాదీప్‌కు సుమారు 200 కిలోమీటర్ల దూరంలోని సముద్ర జలాల్లోకి వెళ్లినట్లు తెలిపారు. రెండు బోట్లలో ఒకటి ఈ నెల 18న తిరిగి రాగా మరొకటి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు 19న కోస్ట్‌గార్డ్ టోల్‌ఫ్రీ నెంబరుకు ఫిర్యాదు చేశారన్నారు. విషయం తెలియగానే రాష్ట్ర మత్స్య శాఖ అధికారులు ఈ నెల 19వ తేదీ రాత్రే కోస్ట్‌గార్డ్‌కు లేఖ రాసి తక్షణ గాలింపు చర్యలు చేపట్టాలని కోరినట్టు మంత్రి తెలిపారు. దీంతో కాకినాడ పారాదీప్ కోస్ట్‌గార్డ్ విభాగాలు, చెన్నైలోని



మారిటైమ్ రెస్క్యూ కో-ఆర్డినేషన్ సెంటర్ సమన్వయంతో అన్వేషణ ప్రారంభించాయని వివరించారు.

గల్లంతైన బోటులో సుమారు 1,500 లీటర్ల డీజిల్‌తో పాటు 30 రోజులకు సరిపడా ఆహార పదార్థాలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారని మంత్రి పేర్కొన్నారు. మంగళవారం కాకినాడ కోస్ట్‌గార్డ్ నిర్వహించిన సమావేశంలో బోటు ప్రయాణించిన మార్గం, చివరిగా వెళ్లిన ప్రాంతానికి సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని కుటుంబ సభ్యులను అధికారులు కోరినట్టు తెలిపారు. వారు సూచించిన సముద్ర ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఇప్పటివరకు పడవ జాడ లభించలేదన్నారు. తుఫాను ప్రభావంతో బోటు దారి తప్పి ఇతర దేశాల సముద్ర జలాలవైపు కొట్టుకుపోయి ఉండే అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నట్టు మంత్రి వెల్లడించారు. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్, మయన్మార్ దేశాలకు సైతం సమాచారం అందించామని, అందుబాటులో ఉన్న అన్ని మార్గాల ద్వారా అన్వేషణ కొనసాగిస్తున్నామని తెలిపారు.

గల్లంతైన మత్స్యకారులు: సోరాడ కొండల్రావు, గుంపల ప్రకాశు, తిర్రి నారాయణ, సోరాడ చిన్న, మెరుగు నారాయణ, కండల రాము బోటులో ఉన్న ఇంధనం, ఆహార నిల్వలను పరిగణలోకి తీసుకుంటే మత్స్యకారులు క్షేమంగా ఉంటారనే ఆశాభావం ఉందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. వారి ఆచూకీ లభించే వరకు సంబంధిత విభాగాలతో సమన్వయం కొనసాగుతుందని స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆరుగురినీ సురక్షితంగా స్వస్థలాలకు చేర్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

వైసీపీకి ఓటేస్తే మురికి కాలువలో వేసినట్టే

- అభివృద్ధి కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించండి
- బి.కొత్తకోట ఎన్నికల ప్రచారంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



బి.కొత్తకోట (చైతన్యరథం): బి.కొత్తకోట నగర పంచాయతీ టీడీపీ చైర్మన్ అభ్యర్థి కుడుము శ్రీనివాసులుకు మద్దతుగా ఆర్ అండ్‌బీ, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖల మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మంగళవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ గతఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని, రహదారులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. గత ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు. విధ్వంసకర పాలనకు భిన్నంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. నగర పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనుల కోసం ఇప్పటికే రూ. 2కోట్ల వరకు నిధులు తెచ్చామని వెల్లడించారు. పట్టణాలు, గ్రామాల్లో సీసీ రోడ్లనిర్మాణానికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని చెప్పారు. ఆర్‌అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో తంబళ్లపల్లె నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి ఇప్పటివరకు రూ.42 కోట్ల నిధులు కేటాయించి పనులు చేపట్టినట్టు మంత్రి వివరించారు. ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రవాణా మార్గాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. రోడ్లపై గుంతల సమస్యను పరిష్కరించి, ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కుడుము శ్రీనివాసులు సహా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో కొత్తకోట మండలంలోని ఆరు రహదారుల అభివృద్ధి పనులను పూర్తి చేసే బాధ్యత తాము తీసుకుంటామని మంత్రి హామీఇచ్చారు.

బి.కొత్తకోటలో మురికి కాలువలు, సిమెంటు రోడ్లు, తాగునీటి సౌకర్యం, వీధి దీపాలు వంటి కనీస మౌలిక వసతుల కల్పనకు స్థానిక సంస్థల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైసీపీకి ఓటేస్తే మురికి కాలువలో వేసినట్లేనంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. పట్టణ అభివృద్ధి కోసం స్థానికంగా పాలనాపరమైన సమన్వయం, నిధుల వినియోగం కీలకమని వివరించారు.

గెలిపించే బాధ్యత ప్రజలది.. అభివృద్ధి చేసే బాధ్యత మాది

ప్రజలు తమ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. కుడుము శ్రీనివాసులును చైర్మన్‌గా గెలిపిస్తే బి.కొత్తకోట నగర పంచాయతీ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. “గెలిపించే బాధ్యత మీది.. అభివృద్ధి చేసే బాధ్యత మాది” అని స్పష్టం చేశారు. ప్రచారంలో మార్కెట్ యార్డు చైర్మన్ దామచర్ల సత్య, జెడ్పీ చైర్మన్ సుగవాసి ప్రసాద్‌బాబు, టీడీపీ తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జి శంకర్‌యాదవ్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

విశాఖలో డిసెంబరు 10 నుంచి ఇంటర్నేషనల్ స్టోన్ ఫెస్ట్

- ఏపీలోని ఖనిజ సంపదను ప్రపంచానికి చూపించేలా భారీ ఎత్తున ఏర్పాట్లు
- ప్రపంచవ్యాప్తంగా మైనింగ్ వ్యాపారులు పాల్గొనాలి
- మంత్రి కొల్లు రవీంద్ర ఆహ్వానం

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లోని ఖనిజ సంపదను ప్రపంచానికి చాటిచెప్పే లక్ష్యంతో డిసెంబరు 10, 11, 12,13 తేదీల్లో విశాఖ ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో అంతర్జాతీయ స్టోన్ ఫెస్ట్-2026 నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ‘ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ గ్రానైట్ అసోసియేషన్ కలిసి స్టోన్‌ఫెస్ట్ 2026 నిర్వహిస్తున్నాం. దేశంలో మొట్టమొదటిసారిగా ఏపీలో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం గర్వంగా ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్ర మైనింగ్ శాఖ మంత్రి కిషన్‌రెడ్డి సహా దేశ, విదేశాల్లో మైనింగ్ రంగంలో ఉన్న వ్యాపారవేత్తలు హాజరు కానున్నారు. రాష్ట్రంలోని ఖనిజ సంపదని, ప్రాసెసింగ్ రంగాన్ని స్టాల్స్ ఏర్పాటుచేసి ప్రజలకు చూపించబోతున్నాం. భవిష్యత్తులో జరగబోయే మైనింగ్ బిజినెస్ గురించి కూడా చర్చించనున్నాం. ‘మైనింగ్ ఇన్ ఆంధ్ర-ఓపెన్ టు ద వరల్డ్’ నినాదంతో ఈ ఫెస్ట్ నిర్వహిస్తున్నాం’ అని మంత్రి రవీంద్ర చెప్పారు.

సముద్రంలో అణువణువూ

జల్లెడ పట్టండి

- సుబ్బంపేట మత్స్యకారుల గల్లంతుపై ఉప ముఖ్యమంత్రి ఆరా
- బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని కలెక్టర్‌కు దిశానిర్దేశం
- మెరైన్ పోలీసులు, కోస్ట్ గార్డ్, నేవీ సమన్వయంతో గాలింపునకు ఆదేశం



అమరావతి/కాకినాడ (చైతన్యరథం): సముద్రంలో వేటకు వెళ్లి గల్లంతైన కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం సుబ్బంపేటకు చెందిన ఏడుగురు మత్స్యకారుల ఆచూకీ కోసం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ఆయన కాకినాడ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌తో ఫోనులో మాట్లాడి సహాయక చర్యల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.

కలెక్టర్ వివరించిన ఘటనా క్రమం: ఈ నెల 4వ తేదీన కాకినాడ నుంచి వేటకు బయల్దేరిన మత్స్యకారులు 10వ తేదీన విశాఖ హార్బర్‌కు చేరుకుని చేపలు విక్రయించారని కలెక్టర్ వివరించారు. అదే రోజు తిరిగి సముద్రంలోకి వేటకు వెళ్లారని, 14వ తేదీ వరకు కుటుంబ సభ్యులతో ఫోనులో అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఆ తర్వాత వారి నుంచి ఎటువంటి సమాచారం లేదని చెప్పారు. విచారణలో భాగంగా ఈ నెల 18వ తేదీ వరకు ఆ బోటు ఒడిశాలోని పారాదీప్ పోర్టు సమీపంలో కనిపించిందని... ఆ తర్వాతే అదృశ్యమైనట్టు గుర్తించామని కలెక్టర్ వెల్లడించారు.

చురుగ్గా గాలింపు చర్యలు: సమాచారం అందిన వెంటనే కాకినాడ, చెన్నై, ఒడిశా కోస్ట్‌గార్డ్ అధికారులను అప్రమత్తం చేసి గాలింపు మొదలుపెట్టామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే నేవీ హెలికాప్టర్ సహాయంతో సముద్రంలో గాలింపు ముమ్మరం చేశామని... బంగ్లాదేశ్, మయన్మార్ కోస్ట్‌గార్డ్ అధికారులకు సైతం సమాచారం అందించామని చెప్పారు. బోటులోని ఏడుగురి మొబైల్ ఫోన్లు పనిచేయకపోవడం, బోటుకు అమర్చిన జీపీఎస్ ట్రాన్స్‌పాండర్ ఆన్ చేయకపోవడంతో సిగ్నల్స్ అందట్లేదని లేదని వివరించారు.

భరోసా ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి: మత్స్యకారుల ఆచూకీ కోసం గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేయాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మెరైన్ పోలీసులు, కోస్ట్‌గార్డ్, నేవీ విభాగాల సమన్వయంతో సముద్రంలో అణువణువూ జల్లెడ పట్టాలని ఆదేశించారు. సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు తనకు వివరాలు తెలియజేయాలని కలెక్టర్‌కు సూచించారు. గల్లంతైన మత్స్యకారుల కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పాలని, వారందరినీ సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలకు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు.

ఆలయాల పేరుతో వైసీపీ రాజకీయ డ్రామాలు

- భక్తుల విశ్వాసాలతో చెలగాటమా?
- భూమన కరుణాకర్‌రెడ్డి అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా.. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి
- 70 ఏళ్ల క్రితం నిర్మించిన ఆలయానికి వెయ్యేళ్ల చరిత్ర ఉందంటూ ప్రజలను తప్పుదోవ పట్టించడం సిగ్గుచేటు
- ఆలయ పరిహారం రూ.59.30 లక్షలు ఆలయం పేరుతోనే ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశాం.. ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాలేదు
- ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన ఆలయాలపై దాడులకు సమాధానం చెప్పే ధైర్యం ఉందా?
- దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



ఆత్మకూరు (చైతన్యరథం): రేణిగుంట మండలం అంజనేయపురం గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయానికి సంబంధించి వైసీపీ నాయకులు, ముఖ్యంగా టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చేస్తున్న అసత్య ప్రచారాన్ని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ అంశంపై స్పందించిన మంత్రి మాట్లాడారు. వాస్తవాలను పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం హిందూ దేవాలయాలను వివాదాల్లోకి లాగడం వైసీపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు.

ఆలయ చరిత్రపై కూడా అబద్ధాలా?

రేణిగుంట అంజనేయపురంలోని ఆంజనేయస్వామి ఆలయానికి సంబంధించి దేవాదాయ శాఖ అధికారుల నివేదిక ప్రకారం గ్రామస్తులు సుమారు 70 సంవత్సరాల క్రితం ఈ ఆలయాన్ని నిర్మించారు. అలాంటి ఆలయానికి వెయ్యేళ్ల చరిత్ర ఉందని, పురాతన ఆలయాన్ని కూల్చివేశారని ప్రచారం చేయడం పూర్తిగా అవాస్తవం. అధికారిక రికార్డులు ఒకలా ఉంటే, రాజకీయ స్వార్థం కోసం చరిత్రను వక్రీకరించి మాట్లాడటం భూమన కరుణాకర్ రెడ్డికి తగదు. మాజీ టీటీడీ చైర్మన్ హోదాలో పనిచేసిన వ్యక్తి ఆలయాల విషయంలో మరింత బాధ్యతగా వ్యవహరించాలి. కనీసం వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాను.

ఆలయ పరిహారం విషయంలో పారదర్శకత ఉంది.. దమ్ముంటే ఆధారాలతో మాట్లాడాలి

716 జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించే ప్రక్రియలో భాగంగా 2023లోనే భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైంది. 20-10-2023న భూసేకరణ అవార్డు జారీ చేశారు. ఆలయానికి సంబంధించిన సుమారు 10 సెంట్ల భూమి సేకరణకు పరిహారంగా రూ.59,30,606 మంజూరయ్యాయి. ఈ ఏడాది ఆగస్టు 1వ తేదీన ఆ మొత్తాన్ని ఆలయ ఈవో ఖాతాలో జమ చేసి అనంతరం ఆలయం పేరుతోనే ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశాం. ఇందులో ఎలాంటి దాపరికం లేదు. ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనాలకు నిధులను మళ్లించ లేదు. ఆలయానికి రావాల్సిన ప్రతి రూపాయి ఆలయ ప్రయోజనాల కోసమే భద్రపరిచాం. అయినా నిధుల దుర్వినియోగం జరిగిందంటూ ఆరోపణలు చేయడం పూర్తిగా నిరాధారం.

ఆగమ శాస్త్ర సంప్రదాయాలను పాటించిన తర్వాతే ఆలయ తొలగింపు ప్రక్రియ చేపట్టాం

ఆలయాన్ని తొలగించే ముందు అర్చకులు, దేవదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా ధార్మిక కార్యక్రమాలు నిర్వహించాం. ముందుగా బాలాలయం ఏర్పాటు చేసి, మూలవిరాట్‌ను శాస్త్రోక్తంగా తరలించి ధాన్యాధివాసంలో భద్రపరిచాం. అనంతరం పక్కనే ఏర్పాటు చేసిన తాత్కాలిక నిర్మాణంలో ప్రతిష్ఠించాం. విగ్రహాల విషయంలో ఎక్కడా నిర్లక్ష్యం చేయలేదు. భక్తుల మనోభావాలు, వైదిక సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రతి చర్య తీసుకున్నాం. ఈ విషయాలను తెలుసుకోకుండా దేవాదాయ శాఖపై బురదజల్లడం సరికాదు.

ఆలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

భూసేకరణ అనంతరం మిగిలిన స్థలంలో ఆలయ పునర్నిర్మాణానికి చర్యలు చేపడుతున్నాం. అంతే కాకుండా పక్కనే కొత్త ఆలయ నిర్మాణానికి అవసరమైన 50 సెంట్ల స్థలాన్ని కూడా కేటాయించాం. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తాం. మా ప్రభుత్వానికి ఆలయాలను కూల్చాలనే ఉద్దేశం లేదు. అభివృద్ధి పనులతో పాటు ఆలయాల పరిరక్షణకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నాం.

అంతర్వేదిలో రథం దగ్ధమైనప్పుడు వైసీపీ ప్రభుత్వం ఏం చేసింది?

ఈ రోజు ఆలయాల పరిరక్షణ గురించి మాట్లాడుతున్న వైసీపీ నాయకులు తమ ఐదేళ్ల పాలనలో జరిగిన ఘటనలకు ముందుగా సమాధానం చెప్పాలి. అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ రథం దగ్ధమైనప్పుడు, విజయవాడ కనకదుర్గమ్మ వారి అమ్మవారి వెండి సింహాలు మాయమైనప్పుడు ఎటు పోయింది మీ ప్రభుత్వం... పవిత్ర రామతీర్థంలో శ్రీరాముని శిరచ్ఛేదనంచేసిన రోజు ఏమైపోయారు.... అప్పుడు మీ ప్రభుత్వం ఏం చేసింది? రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో దేవతా విగ్రహాలు ధ్వంసమైనప్పుడు తీసుకున్న చర్యలేంటి? ఆలయాలపై దాడులు జరిగినప్పుడు బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? హిందూ ధార్మిక సంస్థలు, భక్తుల మనోభావాల పరిరక్షణ విషయంలో అప్పటి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఎక్కడుంది. ఐదేళ్ల పాలనలో జరిగిన ఘటనలకు సమాధానం చెప్పకుండా, ఇప్పుడు ఆలయాల పేరుతో రాజకీయ విమర్శలు చేయడం వైసీపీ ద్వంద్వ వైఖరికి నిదర్శనం. భూమన కరుణాకర్ రెడ్డి ముందుగా మీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఘటనలపై ప్రజలకు సమాధానం చెప్పండి. ఆ తర్వాతే ఇతరులపై విమర్శలు చేయండి.

కూటమి ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోంది

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం హిందూ ధర్మ పరిరక్షణకు, దేవాలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ధూపదీప నైవేద్య పథకం ద్వారా చిన్న ఆలయాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాం. కామన్ గుడ్ ఫండ్ ద్వారా ఆలయాల నిర్మాణం, జీర్ణోద్ధరణకు నిధులు కేటాయిస్తున్నాం. అర్చకుల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల్లో భజన మందిరాల నిర్మాణం, ఆలయాల డిజిటలైజేషన్, భక్తులకు మెరుగైన దర్శన, వసతి, ప్రసాద సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ఇవన్నీ క్షేత్రస్థాయిలో అమలవుతున్న కార్యక్రమాలు. మా ప్రభుత్వానికి హిందూ ధర్మ పరిరక్షణ అనేది రాజకీయ నినాదం కాదు.. నిబద్ధత.

భక్తుల విశ్వాసాలతో రాజకీయాలు చేయొద్దు

దేవాలయాలు రాజకీయ వేదికలు కావు. అవి కోట్లాది మంది భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకలు. ఒకవైపు ఆలయాల గురించి మాట్లాడుతూనే మరోవైపు తప్పుడు ప్రచారాలతో భక్తుల మనోభావాలను రెచ్చగొట్టడం బాధ్యతాయుతమైన రాజకీయ నాయకుల లక్షణం కాదు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై వ్యక్తిగత రాజకీయ విమర్శలు చేయడం, ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని వివాదాస్పదం చేయాలని చూడటం వైసీపీ రాజకీయ అసహనానికి నిదర్శనం. భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపణలు చేసే ముందు అధికారిక రికార్డులు పరిశీలించాలి. ఆధారాలతో మాట్లాడాలి. రాజకీయ ఉనికి కోసం దేవాలయాలను వివాదాల్లోకి లాగవద్దు.

కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్‌గా పనిచేసిన వ్యక్తి. తిరుమల వంటి పవిత్ర పుణ్యక్షేత్రానికి సంబంధించిన బాధ్యతలు నిర్వహించిన మీరు దేవాలయాల విషయంలో వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాల్సిన అవసరం ఉంది. కానీ దురదృష్టవశాత్తూ మీరు ఆలయాల పరిరక్షణ కంటే రాజకీయ విమర్శలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రతి చిన్న అంశాన్ని వివాదంగా మార్చి, భక్తుల మనోభావాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నం చేస్తున్నారు.

వైసీపీకి హిందూ ధర్మంపై మాట్లాడే నైతిక అర్హత ఉందా?

ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆలయాలపై జరిగిన ఘటనలు, భక్తుల్లో నెలకొన్న ఆందోళనలు ప్రజలు ఇంకా మరిచిపోలేదు. అంతర్వేది రథం దగ్ధం, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో వెండి సింహాల మాయంపై వివాదం, రామతీర్థంలో శ్రీరాముని విగ్రహం ధ్వంసం వంటి ఘటనలపై అప్పటి ప్రభుత్వం వ్యవహరించిన తీరును ప్రజలు ప్రశ్నిస్తూనే ఉన్నారు. ఆ ఘటన లపై సమగ్రంగా సమాధానం చెప్పకుండా ఇప్పుడు ఆలయాల పేరుతో రాజకీయ ఉపన్యాసాలు ఇవ్వడం హాస్యాస్పదం. హిందూ ధర్మం, ఆలయాల పవిత్రత, భక్తుల విశ్వాసాల గురించి మాట్లాడటం అంత సులభం కాదు. వాటిని కాపాడే బాధ్యత, చిత్తశుద్ధి కూడా ఉండాలి. అధికారంలో ఉన్నప్పుడు ఒక విధంగా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరో విధంగా మాట్లాడటం వైసీపీ నాయకులకు అలవాటుగా మారింది.

మీకు నిజంగా ఆలయాలపై అంతటి ప్రేమ, భక్తి ఉంటే మీ హయాంలో జరిగిన ఘటనలపై కూడా ఇదే స్థాయిలో మాట్లాడాలి. మీ ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను ప్రశ్నించే ధైర్యం లేకుండా, ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం మీ ద్వంద్వ వైఖరిని బయటపెడుతోంది.

ఆలయాల అభివృద్ధిని అడ్డుకోవడమే వైసీపీ రాజకీయమా?

జాతీయ రహదారుల విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి ప్రజాప్రయోజన పనులు చేపట్టినప్పుడు సంబంధిత నిబంధనల ప్రకారం వ్యవహరించాల్సి ఉంటుంది. అదే సమయంలో ఆలయాల పరిరక్షణకు కూడా ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది. ఈ రెండు అంశాలను సమన్వయం చేస్తూ మేము ముందుకు వెళ్తున్నాం. ఆలయానికి పరిహారం చెల్లించి, ఆ నిధులను ఆలయం పేరుతోనే భద్రపరిచి, తిరిగి ఆలయ నిర్మాణానికి 50 సెంట్ల స్థలాన్ని కేటాయించిన విషయాలు కళ్లముందే ఉన్నాయి. అయినా అభివృద్ధి పనులను అడ్డుకునేలా, ప్రభుత్వంపై బురదజల్లేలా తప్పుడు ప్రచారం చేయడం వైసీపీ రాజకీయాలకు పరాకాష్ట.

ప్రజలను తప్పుదోవ పట్టిస్తే వాస్తవాలు బయటపెడతాం

కరుణాకర్ రెడ్డికి, వైసీపీ నాయకులకు ఒకటే చెబుతున్నాను. రాజకీయ విమర్శలు చేయాలనుకుంటే చేయండి. కానీ దేవాలయాల చరిత్రను వక్రీకరించవద్దు. ఆలయ నిధుల విషయంలో నిరాధార ఆరోపణలు చేయవద్దు. భక్తుల విశ్వాసాలను రాజకీయ స్వార్థానికి ఉపయోగించుకోవద్దు. ప్రతి ఆరోపణకు మా దగ్గర అధికారిక రికార్డులు, ఆధారాలు ఉన్నాయి. ప్రజల ముందు వాస్తవాలను ఉంచడానికి మేము సిద్ధంగా ఉన్నాం. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవాలనుకుంటే వైసీపీ నాయకుల ప్రయత్నాలను ప్రజలే తిప్పికొడతారు. దేవాలయాల పవిత్రతను కాపాడటం, హిందూ ధర్మ సంప్రదాయాలను పరిరక్షించడం, ఆలయాల అభివృద్ధికి కృషి చేయడం మా ప్రభుత్వ బాధ్యత. ఆ బాధ్యత నుంచి మేము వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. మా ప్రభుత్వ లక్ష్యం ఆలయాల పరిరక్షణ, అభివృద్ధి, పునరుద్ధరణ. భక్తుల విశ్వాసాలను కాపాడటం మా బాధ్యత. వాస్తవాలను తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు చేసే వారికి ప్రజలే తగిన సమాధానం చెప్తాం అని మంత్రి రామనారాయణరెడ్డి చెప్పారు.

అండగా నిలవండి... అల్లూరును అభివృద్ధి పథంలో నడిపిస్తా

- మంత్రి నారాయణ



అల్లూరు (చైతన్యరథం): అల్లూరు నగర పంచాయతీ ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ భారీ ర్యాలీ నిర్వహించారు. కూటమి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు. చైర్మన్ అభ్యర్థి తోటకూర సునీల్‌కుమార్‌తో పాటు కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు. 2024 ఎన్నికల కంటే ప్రస్తుతం ప్రజాదరణ మరింత పెరిగిందన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. దివాళా తీసిన రాష్ట్రాన్ని కేంద్రం సహకారంతో తిరిగి గాడిలో పెట్టిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల అభివృద్ధికి రూ.50 వేల కోట్ల నిధులు కేటాయించడం శుభపరిణామమన్నారు. నెల్లూరు జిల్లాలో గూడూరు, కావలి, అల్లూరు ఎన్నికల్లో కూటమి తన సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. అల్లూరు ప్రజలు ఆశీర్వదిస్తే నగర పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించి చూపిస్తానని స్పష్టం చేశారు. ర్యాలీలో నెల్లూరు మేయర్ రూప్‌కుమార్ యాదవ్, టీడీపీ అల్లూరు మండల నేత శ్రీనివాసులురెడ్డి, జనసేన నేత సుకుమార్‌రెడ్డి, రాష్ట్ర వేర్‌హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ సుకు మార్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం అభివృద్ధికి 'కూటమి'కే పట్టంకట్టండి

- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్
- రాజమహేంద్రవరంలో కూటమి అభ్యర్థుల తరపున ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుతో కలిసి విస్తృత ప్రచారం



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ఎన్నికల్లో కూటమి బలపరిచిన బీజేపీ మేయర్ అభ్యర్థి రేలంగి శ్రీదేవిని, వార్డుల్లో పోటీ చేస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. నగరంలోని 18, 25, 52 వార్డుల్లో కూటమి కార్పొరేటర్ అభ్యర్థులు సూరపురెడ్డి జానకిరామయ్య (18వ వార్డు-టీడీపీ), కొల్లి లారెన్స్ రత్నకుమారి (25వ వార్డు-జనసేన),చిక్కాల రామసీత (52వ వార్డు-టీడీపీ) తరపున మంగళ వారం ఆయన విస్తృతప్రచారం నిర్వహించారు. మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు) ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ప్రజ లు వారికి పూలు చల్లుతూ, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. నగరమంతా 'జై కూటమి' నినా దాలతో మార్మోగింది. గురువారం జరిగే ఎన్నికల్లో గాజు గ్లాసు,కమలం,సైకిల్ గుర్తులపై ఓటేసి కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలని నేతలు కోరారు.

డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే సమగ్రాభివృద్ధి

ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ... ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సారధ్యంలో గత రెండున్నరేళ్లుగా రాష్ట్రంలో 'డబుల్ ఇంజిన్ సర్కార్' అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందన్నారు. 164 సీట్లతో ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికీ చేరాలంటే స్థానిక సంస్థల్లోనూ కూటమి అధి కారంలో ఉండటం ఎంతో అవసరమని స్పష్టం చేశా రు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ విజయవంతంగా అమలవుతున్నాయని వివరించారు. రాజధాని అమరా వతి, ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నా యన్నారు. కొత్త రేషన్ కార్డులు, నూతన పెన్షన్లు, పేదల గృహనిర్మాణం కేవలం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని తెలిపారు.

వైసీపీ నేతలపై తీవ్ర విమర్శలు

ఐదేళ్ల పాటు అధికారంలో ఉండి ఏమీ చేయని వైసీపీ నాయకులు నేడు ఏ మొహం పెట్టుకుని ప్రజల వద్దకు ఓట్లు అడగటానికి వస్తున్నారని మంత్రి దుర్గేష్ నిలదీశారు. అధికారం ఉన్నప్పుడే ప్రజా సమస్యలను పట్టించుకోని వారికి ఓటేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. ప్రజల ఓటు నగర అభివృద్ధికి, సంక్షేమానికి నాంది కావాలని ఆకాంక్షించారు. నగర విస్తరణ తర్వాత జరుగుతున్న ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు పట్టంకట్టి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మంత్రి కోరారు. వార్డుల్లో నెలకొన్న తాగునీరు, మురుగునీటి పారుదల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన 'జల్‌జీవన్ మిషన్', 'అమృత్' ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన మంచినీరు అందిస్తామన్నారు. విలీన గ్రామాలను నగరంతో సమానంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. కూటమి కార్పొరేటర్లను గెలిపిస్తే స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి తాను మంత్రిగా ఎల్లప్పుడూ అండగా ఉండి నిధులు తీసుకొస్తానని భరోసా ఇచ్చారు.

జనసైనికుల త్యాగానికి అభినందనలు

కూటమి ధర్మంలో భాగంగా పొత్తులో సీట్లు దక్కకపోయినా టీడీపీ, బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడుతున్న జనసైనికులు, నాయకులను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. చిన్నపాటి పొరపొచ్చాలు ఉంటే పక్కనపెట్టి అందరం సమైక్యంగా పనిచేస్తే విజయం మనదేనని శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలతో నిరంతరం మమేకమై అందుబాటులో ఉండే వారికే ప్రజలు పట్టంకడతారని, సామాన్య కార్యకర్తకు సైతం కూటమి ప్రభుత్వం సముచిత గౌరవం ఇస్తోందని గుర్తు చేశారు.



కాశీ తరహాలో రాజమహేంద్రవరం అభివృద్ధి

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్
- రూ.89 కోట్లతో హేవలాక్ బ్రిడ్జి, రూ.100 కోట్లతో దేవాలయాలను అభివృద్ధి చేస్తాం
- గోదావరి పుష్కరాలను వైభవంగా నిర్వహిస్తామని హామీ
- నగర సమగ్రాభివృద్ధికి ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేసిన కూటమి నేతలు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఆధ్యాత్మిక రాజధానిగా పేర్గాంచిన రాజమహేంద్రవరం నగరాన్ని కాశీ తరహాలో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్టు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వెల్లడించారు. చారిత్రక, వారసత్వ నగరానికి బంగారు భవిష్యత్తు అందిస్తామని, ఇందుకోసం సమగ్ర ప్రణాళిక రూపొందించామని తెలిపారు. రాజమహేంద్రవరం నగర అభివృద్ధిపై కూటమి రూపొందించిన ప్రత్యేక మేనిఫెస్టోను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిలతో పాటు జనసేన, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

మౌలిక వసతులకు పెద్దపీట

ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ... రానున్న రోజుల్లో ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చి నగరంలోని ప్రతి సమస్యనూ పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. రాబోయే గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నగర అభివృద్ధిలో భాగంగా చేపట్టనున్న పనులను ఆయన వివరించారు. రాజమహేంద్రవరం శివారు ప్రాంతాలన్నింటికీ తాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామన్నారు. రద్దీ సమస్యను అధిగమించేందుకు రోడ్ల అభివృద్ధితో పాటు రూ.89 కోట్లతో హేవలాక్ బ్రిడ్జిని అభివృద్ధి చేస్తామని చెప్పారు. దేవాలయాల అభివృద్ధికి ఇప్పటికే 'ప్రసాద్' పథకం కింద రూ.100 కోట్ల నిధులు మంజూరు చేయించామని పేర్కొన్నారు. గోదావరి నదిని 'స్వచ్ఛ గోదావరి'గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రత్యేక ప్రాజెక్టు తీసుకొస్తామని వెల్లడించారు.

ఆలోచించి ఓటు వేయండి

వైసీపీకి ఓటు వేస్తే అది దుర్వినియోగం అయినట్లేనని పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వం విధ్వంసకర పాలన అందించిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రాజమహేంద్రవరం అభివృద్ధి పథంలో అడుగులు వేస్తోందని, ప్రజలు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

మచిలీపట్నం మున్సిపాలిటీని స్వచ్ఛతా కేంద్రంగా మారుస్తాం

ఈ-ఆటోల ప్రారంభోత్సవంలో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం (చైతన్యరథం): మచిలీపట్నంలో చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేలా చిత్తశుద్ధితో పని చేస్తున్నామని, మున్సిపాలిటీని స్వచ్ఛతా కేంద్రంగా మారుస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా సమకూర్చిన ఐదు విద్యుత్ వాహనాలను మంగళవారం ఆయన మేయర్ అబ్దుల్ అబీదాతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. తడి చెత్త, పొడి చెత్తను శాస్త్రీయంగా సేకరించి, నగర పరిశుభ్రతను మరింత మెరుగుపరిచేలా మరింత చొరవ తీసుకుంటున్నామని తెలిపారు. 'పరిశుభ్రమైన, పర్యావరణహితమైన మచిలీపట్నం నిర్మాణానికి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి అడుగూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు



దోహదపడుతోంది. గత ఐదు సంవత్సరాలు మున్సిపాలిటీ పరిధిలో కనీసం చెత్త ఎత్తే పరిస్థితి కూడా లేదు. కానీ ఇప్పుడు చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాం. డంపింగ్ యార్డును తొలిగింపు పనులు వేగవంతం చేశాం. అదే సమయంలో చెత్తను రోడ్లపై ఎక్కడా వేయకుండా చూసుకుంటున్నాం. ప్రతి రోజూ ఇళ్ల వద్ద నుంచి చెత్త సేకరించి శాస్త్రీయంగా వేరు చేస్తున్నాం. అందులో భాగంగా కొత్త వాహనాలు సమకూర్చుకోవడంతో చెత్త సేకరణ మరింత వేగవంతం అవుతుంది. పర్యావరణ హాన్ని పరిరక్షించే చర్యల్లో భాగంగా విద్యుత్ వాహనాలు వినియోగించుకోవడం అభినందనీయం' అని మంత్రి రవీంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ,బీజేపీ ఇన్‌చార్జి పంతం గజేంద్ర, పలువురు నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో సరికొత్త మైలురాయి

- **గత పాలకులు పెన్షన్లను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటే.. కూటమి ప్రభుత్వం అర్హతే ప్రామాణికంగా అందిస్తోంది**
- **2029లో అధికారంలోకి వస్తామని చెప్పున్న వైసీపీ.. ప్రస్తుతం అమలవుతున్న పెన్షన్లను యథాతథంగా కొనసాగించగలదా?**
- **కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని చూసి ఓర్వలేక వైసీపీ నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారు**
- **చంద్రబాబు ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనుకుంటే.. జగన్ ప్రతి గల్లీలో ఒక గూండాను తయారు చేయాలనుకుంటున్నారు**
- **ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

మంగళగిరి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీనీ నిలబెట్టుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. రెండున్నరేళ్ల పాలనలో ప్రజల మన్ననలు పొందడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాధవి మాట్లాడుతూ... కేవలం ఎన్నికల హామీల అమలుకే పరిమితం కాకుండా ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, ఆర్థికంగా బలంగా, సంతోషంగా ఉండాలన్నది చంద్రబాబు ఆలోచన అని తెలిపారు. ఈ లక్ష్యంతోనే అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, బడుగు, బలహీన వర్గాలకు 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్లు కొండంత అండగా నిలుస్తున్నాయన్నారు. ప్రతి నెలా అందుతున్న పెన్షన్ సొమ్ము పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ గౌరవప్రదమైన జీవితానికి తోడ్పడుతోందని వివరించారు. సంక్షేమం అంటే కేవలం ఆర్థిక సాయం అందించడం మాత్రమే కాదని, ప్రతి పేద కుటుంబంలో భరోసా, సంతోషం నింపడమేనని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మాధవి స్పష్టం చేశారు.

నిరుపేద కుటుంబాలకు 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్లు పెద్దన్న ఆశీర్వాదంగా నిలుస్తున్నాయి

రాష్ట్రంలోని అవ్వాతాతలు, అభాగ్యులు, అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్లు ఒక పెద్దన్న ఇస్తున్న ఆశీర్వాదంగా, ఆపన్నహస్తంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు. నాడు అన్న నందమూరి తారకరామారావు పేదలకు అండగా నిలవాలన్న సదుద్దేశంతో ప్రవేశపెట్టిన పెన్షన్ల వ్యవస్థను నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరింత బలోపేతం చేసి ప్రతి ఒక్కరి కళ్ళల్లో నిజమైన ఆనందాన్ని నింపుతున్నారని ఆమె కొనియాడారు. గత పాలకులు పెన్షన్లను కేవలం ఓట్ల కోసం వాడుకునే ఒక రాజకీయ మ్యాజిక్‌లా చూశారు. ఐదేళ్లలో ఏడాదికి రూ.250 చొప్పున విడతల వారీగా పెంచుతూ ఏదో గొప్ప సంక్షేమం చేశామని డప్పుకొట్టుకున్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకేసారి పెన్షన్‌ను రూ. 4వేలకు పెంచి నిజమైన సంక్షేమం అంటే ఏమిటో చేసి చూపించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా వెంటిలేటర్‌పై ఉన్న సంక్షోభ సమయంలోనూ వృద్ధులు తమ మందుల కోసం ఎవరిపైనా ఆధారపడకుండా సగౌరవంగా బతకాలనే ఆశయంతో ముఖ్యమంత్రి ఈ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. కేవలం వృద్ధాప్య పెన్షన్ మాత్రమే కాకుండా... ఒంటరి మహిళలు, వితంతువులకు కూటమి ప్రభుత్వం పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. దివ్యాంగులకు రూ.6వేలు, పూర్తిగా మంచానికే పరిమితమై, ఎటూ కదలలేని స్థితిలో ఉన్న వారికి నెలకు రూ.15వేలు పెన్షన్ ఇవ్వడం కనీవినీ ఎరగని చరిత్ర అని ప్రశంసించారు. నేడు ఒక సాధారణ ఉద్యోగికి కూడా నెలకు రూ.12వేల జీతం మాత్రమే వస్తున్న పరిస్థితుల్లో మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు అందించడం ద్వారా ఆ కుటుంబాలపై ఉన్న పెనుభారాన్ని ప్రభుత్వం తగ్గించింది. కిడ్నీ ఫెయిల్యూర్, తలసేమియా, పక్షవాతం (పెరాలసిస్) వంటి తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి కూడా ఎంతో సూక్ష్మంగా ఆలోచించి ప్రత్యేక పెన్షన్లు అందిస్తూ వారి కుటుంబాల్లో వెలుగులు నింపుతోందన్నారు. రానున్న ఐదేళ్లలో కేవలం ఈ పెన్షన్ల పంపిణీ కోసమే రాష్ట్ర ప్రభుత్వంపై దాదాపు రూ.1.70 లక్షల కోట్ల ఆర్థిక భారం పడుతున్నప్పటికీ పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకే ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారన్నారు. ఇటీవల ఒంటరి మహిళలు, స్పౌస్ పెన్షన్ల కోసం కూడా భారీగా నిధులు కేటాయించి ప్రభుత్వం తన నిబద్ధత చాటుకుందని తెలిపారు. దేశంలో మరే ఇతర రాష్ట్రంలోనూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ఒక బాధ్యతాయుతమైన ప్రభుత్వంగా నిలుస్తోందని, ప్రతి ఇల్లు ఆరోగ్యవంతంగా ఉండాలని, ప్రతి ఇంటా ఒక పారిశ్రామికవేత్త ఎదగాలని, ఏ కుటుంబం పేదరికంలో మగ్గిపోకూడదనే లక్ష్యంతో నిబద్ధత కలిగిన నాయకుడిగా చంద్రబాబు పనిచేస్తున్నారని మాధవి స్పష్టం చేశారు.

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పాలన

రాష్ట్రంలోని ప్రతి కుటుంబాన్నీ పేదరికం నుంచి బయటకు తీసుకురావాలనే సత్సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని మాధవి పేర్కొన్నారు. 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్లు



కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, అవి పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. ఎన్నికల్లో చెప్పాం కాబట్టి తూతూమంత్రంగా చేస్తున్నామన్నట్లు కాకుండా, ప్రతి నెలా ఒకటో తేదీ రాగానే వార్డు, గ్రామ సచివాలయ సిబ్బందితో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు స్వయంగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందిస్తున్నారు. ఒకవేళ ఒకటో తారీఖు ఆదివారం కానీ, సెలవు రోజు కానీ వస్తే.. ఒకరోజు ముందే అంటే 30 లేదా 31నే పెన్షన్ పంపిణీ పూర్తి చేస్తున్నారు. నెల తిరిగేసరికి 'పెద్దన్నలా ప్రభుత్వం నన్ను ఆదుకుంటుంది' అనే నమ్మకాన్ని, భరోసాను ప్రజల్లో కల్పించడమే దీనికి కారణం. ప్రజలిచ్చిన తీర్పుకు, ఆశీర్వాదానికి ఎంతో బాధ్యతాయుతంగా ఈ ప్రభుత్వం పనిచేస్తోందనడానికి ఇదే నిదర్శనమని తెలిపారు.

ప్రజల ఆరోగ్యం, ఆర్థిక ఎదుగుదలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని ఆమె వివరించారు. ఏ కుటుంబమూ అనారోగ్య పాలు కాకూడదని 'సంజీవని' పథకాన్ని తీసుకొచ్చి 'ఆరోగ్య ఆంధ్రప్రదేశ్' నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అలాగే ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త ఎదగాలని, మహిళా సాధికారత సాధించాలని కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా రూపుమాపడానికి 'పీ4 కార్యక్రమాన్ని తీసుకొచ్చి, ఆంధ్రప్రదేశ్‌ను పావర్టీ ఫ్రీ స్టేట్‌గా మార్చాలనే గొప్ప ఆశయంతో ముందుకు వెళ్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వ పాలనకు, నేటి కూటమి ప్రభుత్వ పాలనకు మధ్య ఉన్న స్పష్టమైన వ్యత్యాసాన్ని ప్రజలందరూ గమనించాలని ఎమ్మెల్యే కోరారు. గత పాలకులు ప్రజలను కేవలం ఓట్ల యంత్రాలుగానే చూశారు. ఐదేళ్ల పాటు రూ.250 చొప్పున పెంచుతూ, ఎన్నికల ముందు మాత్రమే రూ. 3వేలు ఇచ్చి ఓట్ల మ్యాజిక్ చేయాలని చూశారు. అంతే కాకుండా తమకు ఓటు వేయరన్న కారణంతో ఎంతోమంది అర్హులైన పేదల పెన్షన్లను బెదిరించి తొలగించారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ఎలాంటి వివక్ష, పక్షపాత ధోరణి లేదు. పేదవాడు, అర్హుడు అని తెలిస్తే చాలు ఏ పార్టీ వారైనా సరే స్వయంగా వారి ఇంటికే వెళ్లి పెన్షన్ అందిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లు, సంక్షేమ పథకాలు నిజమైన ఆపదలో ఉన్న నిరుపేదల కోసం ఉద్దేశించినవి. ఆర్థికంగా స్థితిమంతులై ఉండి, అర్హత లేకపోయినా ఎవరైనా ఈ పథకాలను పొందుతుంటే.. వారు దయచేసి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పెన్షన్లు, సంక్షేమ పథకాల నుంచి విరమించుకోవాలి. తద్వారా ఆ నిధులు నిజమైన అర్హులకు చేరేలా సహకరించాలని కోరారు. కూటమి ప్రభుత్వం కేవలం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసమే నిలుస్తుందని, ప్రజలందరూ ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.

ప్రస్తుత పెన్షన్లను అమలు చేస్తూ ఒక్క నెలైనా పరిపాలించగలరా?

2029లో మళ్లీ అధికారంలోకి వస్తామని, రాష్ట్రాన్ని ఉద్ధరిస్తామని కలలు కంటున్న వైసీపీ నాయకులకు ఎమ్మెల్యే మాధవి మీడియా ముఖంగా బహిరంగ సవాల్ విసిరారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లను యథాతథంగా అమలు చేస్తూ కనీసం ఒక్క నెలైనా రాష్ట్రాన్ని పరిపాలించగలరా అని ఆమె ప్రశ్నించారు. నేడు కూటమి ప్రభుత్వం వృద్ధులకు రూ. 4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు, పూర్తిగా వైకల్యం, తీవ్రమైన వ్యాధిగ్రస్తులకు రూ.10వేలు చొప్పున పెన్షన్ అందిస్తోంది. పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి నెలకు రూ.15వేలు ఇస్తూ అండగా నిలుస్తోంది. వీటితో పాటు మత్స్యకారులు, చేనేత, కల్లుగీత కార్మికులకు కూడా అదనంగా పెన్షన్లు అందజేస్తోంది. ఒకవేళ 2029లో మీరు అధికారంలోకి వస్తే, ఈ పెన్షన్లన్నింటినీ యథాతథంగా ఇచ్చి ఒక్క నెలైనా పరిపాలించగలరా? కచ్చితంగా మీ వల్ల కాదు. కేవలం ఈ పెన్షన్ల భారానికే మీ ప్రభుత్వం కుప్పకూలిపోయే పరిస్థితి వస్తుంది. అందుకే మీ చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి, నేడు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని వెక్కిరిస్తూ, ప్రజల్లో లేనిపోని అనుమానాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి, వైసీపీ పాలనకు మధ్య ఉన్న విధానపరమైన తేడాను ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి వైసీపీ తరం కాని విషయం. ముఖ్యమంత్రి చంద్రబాబు 'ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త ఎదగాలి' అనే ఉన్నత లక్ష్యంతో పనిచేస్తుంటే, 'ప్రతి గల్లీలో ఒక గూండాను తయారు చేయాలి' అన్నదే వైసీపీ లక్ష్యంగా ఉండేది. వారి 'రప్పా రప్పా' అరాచక వ్యవస్థకు, నేటి అభివృద్ధి–సంక్షేమ పాలనకు ఎంతో వ్యత్యాసం ఉందని స్పష్టం చేశారు. ప్రజలందరూ ఈ వ్యత్యాసాన్ని గుర్తించి, ఎల్లప్పుడూ కూటమి ప్రభుత్వానికే అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. రాష్ట్రంలో పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో గ్రామాలు, పట్టణాల సమగ్రాభివృద్ధి కోసం ప్రజలందరూ కూటమి అభ్యర్థులను గెలిపించి విజయధంకా మోగించాలి. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే మాధవి విజ్ఞప్తి చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ప్రతి అంశంపైనా

ప్రత్యేక దృష్టి సారించాలి

- కౌంటింగ్ ప్రక్రియ వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలి
- పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పోస్టల్ బ్యాలెట్ల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- నామినేషన్ల పరిశీలనలో నిబంధనలను తు.చ. తప్పకుండా పాటించాలి
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి కౌంటింగ్ ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, నామినేషన్ల పరిశీలన, పోస్టల్ బ్యాలెట్ల నిర్వహణ, శాంతిభద్రతలు తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా సూచించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మంగళవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో మేయర్, మున్సిపల్ చైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్ల ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కోసం గతంలో కంటే రెండు నుంచి మూడు రెట్లు అధికంగా కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక్కో రౌండ్ కౌంటింగ్‌కు పట్టే సమయాన్ని ముందుగానే అంచనా వేసి అవసరమైన మేరకు టేబుళ్లు, సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల లోపు కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసి తుది ఫలితాలు ప్రకటించేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.

ఏకగ్రీవ ఎన్నికల వివరాలు

మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సుమారు 19 శాతం వరకు సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా సుమారు 36శాతం వార్డు సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు వివరించారు. ఎన్నికల నిర్వహణలో కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, పోలీసు అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఇతర క్షేత్ర స్థాయి సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశలోనూ పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి, నిబంధనల అమలుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

మిగిలిన దశల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

మొదటి, రెండు, మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు అవసరమైన పోలీసు బలగాలను ముందుగానే సమకూర్చుకోవాలని తెలిపారు. ఏకగ్రీవ ఎన్నికలు జరిగే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని, మిగిలిన ప్రాంతాల్లో ఎన్నికల నిర్వహణకు తగిన భద్రతా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.

కలెక్టర్లు, ఎస్పీల కృషి అభినందనీయం

ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు కలెక్టర్లు, ఎస్పీలు చేస్తున్న కృషిని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అభినందించారు. ప్రారంభ దశలో కొన్ని ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ, సంబంధిత జిల్లా అధికారులు తక్షణమే స్పందించి పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చారని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న సమస్యలను కలెక్టర్లు స్వయంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయడాన్ని అభినందించారు. ఎస్పీలు కూడా ఎన్నికల నిర్వహణలో సమర్థవం తంగా విధులు నిర్వర్తిస్తున్నారని ప్రశంసించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపిన వెంటనే స్పందించి పరిష్కరించడం అభినందనీయమన్నారు.

ఎన్నికల షెడ్యూల్‌పై సమీక్ష

ఎన్నికల షెడ్యూల్‌ను వివరిస్తూ ఈ నెల 26వ తేదీన 23 పట్టణ స్థానిక సంస్థలు, 26 జిల్లాల్లో (విశాఖపట్టణం, గుంటూరు మినహా) గ్రామ పంచాయతీలకు మొదటి దశ ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. అదే రోజు గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు వెలువడతాయన్నారు. 30వ తేదీన పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు ప్రకటిస్తామని తెలిపారు. 29వ తేదీన రెండో దశ, డిసెంబరు 2న గ్రామ పంచాయతీల మూడో దశ ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని, డిసెంబరు 5న 23 పట్టణ స్థానిక సంస్థలకు పరోక్ష ఎన్నికలు నిర్వహించడంతో మొత్తం ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని వివరించారు.

సుప్రీంకోర్టు ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలి

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను ప్రతి అధికారి తు.చ. తప్పకుండా పాటించాలని పునరుద్ఘాటించారు. గ్రామ పంచాయతీల్లో 3వ దశ నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసినందున, తదుపరి అవసరమైన భద్రతా ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని పునేఠా సూచించారు. రాష్ట్రంలో జరుగుతున్న గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను నిర్దేశిత గడువులోగా ప్రశాంతంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా పూర్తి చేసేందుకు అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

పోస్టల్ బ్యాలెట్లపై ప్రత్యేక శ్రద్ధ

రాష్ట్ర ఎన్నికల కార్యదర్శి డాక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ... పోస్టల్ బ్యాలెట్లలో చెల్లని ఓట్ల సంఖ్య అధికంగా నమోదవుతున్న అంశాన్ని ప్రస్తావిస్తూ దీనికి గల కారణాలను విశ్లేషించాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి సరైన శిక్షణ అందించడంతో పాటు ఓటు వేసే విధానంపై ఓటర్లకు స్పష్టమైన అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా వృద్ధులు, నిరక్షరాస్యులైన ఓటర్లకు ఓటు వేసే విధానాన్ని వివరించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అయితే ఓటు వేసే సమయంలో అభ్యర్థుల పేర్లు, ఎన్నికల గుర్తుల విషయంలో ఎలాంటి గందరగోళం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

రీ కౌంటింగ్ అభ్యర్థనలపై గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రిటర్నింగ్ అధికారులు నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ఓట్ల లెక్కింపు పూర్తయి, ఫలితాలు ప్రకటించి, రిటర్నింగ్ అధికారి సంతకం చేసిన తర్వాత మళ్లీ రీకౌంటింగ్ చేపట్టాల్సిన పరిస్థితి రాకుండా ముందుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీల్లోని పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ద్వారా అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో గరిష్ఠంగా 650 మంది ఓటర్లు మించకుండా నిబంధనలను అనుసరించి ఏర్పాట్లు చేయాలని, ఒకే లొకేషన్‌లో ఉన్న పోలింగ్ కేంద్రాలను మాత్రమే హేతుబద్ధీకరించాలన్నారు. తక్కువ సంఖ్యలో ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను నిబంధనలకు అనుగుణంగా ఒకే ప్రదేశంలో ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల మార్పులు, సర్దుబాట్లపై ఓటర్లకు ముందుగానే విస్తృతంగా సమాచారం అందించాలని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ, వాటి నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ల పంపిణీ, భద్రత విషయంలో కలెక్టర్లు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. బ్యాలెట్ పేపర్లపై సీరియల్ నంబర్లు, ఎన్నికల గుర్తుల ముద్రణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా తుది జాబితా ఖరారయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

సీసీ టీవీ నిఘా, ఫుటేజ్ భద్రతకు ప్రాధాన్యత

పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఉండేలా చర్యలు తీసుకోవాలని మల్లికార్జున ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సీసీ టీవీ ఫుటేజ్‌ను ఎన్నికల పిటిషన్ల పరిష్కారం, సంబంధిత న్యాయపరమైన అవసరాలను దృష్టిలో ఉంచుకొని కనీసం 60 రోజుల పాటు భద్రపరచాలని సూచించారు. ఏదైనా ఎన్నికల పిటిషన్ దాఖలై, ఎలక్షన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు మాత్రమే ఫుటేజ్‌ను సంబంధిత న్యాయస్థానానికి సమర్పించాలే తప్ప, వ్యక్తులకు నేరుగా కాపీలు అందించరాదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, ప్రజాస్వామ్యబద్ధమైన ఎన్నికల నిర్వహణకు కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు.

ఐజీ బి.రాజకుమారి మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసుకునేలా పూర్తి భద్రత కల్పించాలని, ఎలాంటి బెదిరింపులు, దాడులు, భయభ్రాంతులకు తావులేకుండా పోలీసు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి కొన్ని ప్రాంతాల నుంచి అభ్యర్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఆమె పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. సంబంధిత జిల్లాల ఎస్పీలు, పోలీసు కమిషనర్లు తమ పరిధిలోని అధికారులకు తక్షణం ఆదేశాలు జారీ చేయాలని ఐజీ సూచించారు. సమస్యాత్మక గ్రామాల్లో తగినన్ని మొబైల్ పోలీసు బృందాలను ముందుగానే మోహరించాలని, పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. రాత్రి సమయాల్లో కూడా ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు జరిగే గ్రామాల్లో ఇతర ప్రాంతాల నుంచి వచ్చి బస చేస్తున్న వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. 23 పట్టణ స్థానిక సంస్థలకు, మొదటి దశలో ఎన్నికలకు వెళ్లే గ్రామ పంచాయతీలకు 24వ తేదీ సాయంత్రం 5 గంటలతో ప్రచార గడువు ముగిసినందున... బయట ప్రాంతాల వారు లాడ్జీలు, హోటళ్లు, షెల్టర్ హోమ్‌లు, తదితర ప్రాంతాల్లో బస చేసారేమో తనిఖీలు నిర్వహించి, ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తుల విషయంలో చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అభ్యర్థులు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా అధికారులను నేరుగా సంప్రదించే అవకాశం కల్పించాలని, ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి అవసరమైన భద్రత కల్పించాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబా టులో ఉంటూ ప్రతి ఫిర్యాదును స్వీకరించి, బాధితులకు భరోసా కల్పించాలని తెలిపారు. అభ్యర్థులు, వారి ఎన్నికల ఏజెంట్లు స్వేచ్ఛగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా తగిన భద్రత కల్పించాలని స్పష్టం చేశారు. పట్టణ స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీల ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి బెదిరింపులు, అక్రమాలకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఐజీ రాజకుమారి ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో శాంతి, భద్రతల ఏడీజీ మధుసూదన్ రెడ్డి, సీడీఎం డాక్టర్ పి.సంపత్ కుమార్, పంచాయతీరాజ్ కమిషనర్ ఎం.కృష్ణతేజ, వివిధ జిల్లాల కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు

వైసీపీ నేతలకు లేదు

- జగన్ పాలనలో 'నరేగా' నిధుల దుర్వినియోగంలో ఏపీ మొదటి స్థానం
- దొంగ మస్టర్ల ద్వారా రూ.1,300 కోట్లు స్వాహా చేశారు
- ఉపాధి కూలీల సంక్షేమంపై జగన్ మొసలికన్నీరు కారుస్తున్నారు
- నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

మంగళగిరి (చైతన్యరథం): 'గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి కల్పించడం, వలసలను నివారించడం, గ్రామాల్లో మౌలికవసతులను అభివృద్ధి చేయడం ఉపాధి హామీ పథకం ప్రధాన లక్ష్యం. అయితే గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉపాధిహామీ పథకాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి అవినీతికి అడ్డాగా మార్చుకున్నారు. నేడు ఉపాధి హామీ పథకం, ఉపాధి హామీ కూలీలపై కపట ప్రేమ చూపిస్తూ 'సాక్షి' వంటి పత్రికల్లో వార్తలు రాయడం విడ్డూరంగా ఉంది.' అని నెల్లూరు రూరల్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. '2020-21లో రాష్ట్రంలో 94.89 లక్షలుగా ఉన్న జాబ్‌కార్డులను సాంకేతిక సమస్యలు, ఆధార్ అనుసంధానం వంటి కారణాలతో 2023-24కి 67.71 లక్షలకు తగ్గించి, 20.05 లక్షల కుటుంబాలను ఉపాధి హామీ పథకానికి దూరం చేశారు. జాతీయ స్థాయిలో జాబ్‌కార్డుల తొలగింపు 11 శాతం ఉండగా ఆంధ్రప్రదేశ్‌లో ఏకంగా 24.6శాతం తొలగించారని అప్పటి మానవ హక్కుల వేదిక విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అనురాధ పేర్కొన్న ఈ వాస్తవాలను జగన్, సాక్షి మార్చిపోయారా..? జాబ్‌కార్డులు తొలగించి పేదల పొట్ట కొట్టిన వైసీపీకి నేడు ఉపాధి హామీపై మాట్లాడే నైతిక హక్కు ఉందా? 2022-23లో కేంద్రం ప్రకటించిన కనీస వేతనం ప్రకారం ఒక కూలీకి ఏడాదిలో రూ.13,433 రావాల్సి ఉండగా, రూ.11,058 మాత్రమే ఇచ్చారు. అంటే ప్రతి కూలీ రూ.2,380నష్టపోయారు.రాష్ట్రవ్యాప్తంగా ఐదేళ్లు పనులకు హాజరైన కూలీలు మొత్తం రూ.5వేల కోట్లు



కోల్పోయారని లిబ్‌టెక్ ఇండియా సంస్థ తేల్చింది. జగన్ ప్రభుత్వంలో మెటీరియల్ నిధులతో కలిపి రూ.800 కోట్లు బకాయిలు పెట్టారు. 'నరేగా' నిధులను దుర్వినియోగం చేసిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచిందని పార్లమెంటు సాక్షిగా కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ వెల్లడించారు. నిబంధనలను తుంగలో తొక్కి దొంగ మస్టర్ల ద్వారా రూ.1,300 కోట్ల నిధులు స్వాహా చేశారని జాతీయ స్థాయి మానిటరింగ్ బృందం వెల్లడించింది. ఉపాధి హామీని రాజకీయ ప్రచారానికి వాడుకున్న గత పాలకులు నేడు కూలీల సంక్షేమంపై మొసలి కన్నీరు కారుస్తున్నారు' అని శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

వీబీ-జీ-రామ్‌జీ... గ్రామీణ శ్రామికులకు వరం

'కేంద్ర ప్రభుత్వం 2025లో తీసుకొచ్చిన వికసిత్ భారత్- రోజ్‌గార్, అజీవిక మిషన్ (గ్రామీణ్) అనే వీబీ-జీ-రామ్‌జీ పథకం గ్రామీణ ప్రజలకు మరింత బలమైన ఉపాధి హామీ, త్వరిత వేతన చెల్లింపులు, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అమలు చేస్తోంది. గతంలో ఎంజీఎన్ఆర్ఈజీఏలో ఏటా 100 రోజులు మాత్రమే ఉపాధి హామీ ఉండేది. వీబీ-జీ-రామ్‌జీ పథకంలో ప్రతి గ్రామీణ కుటుంబానికి ఏటా 125 రోజులు ఉపాధి కల్పిస్తున్నారు. రాష్ట్రంలో సగటు రోజువారీ వేతనం రూ.307 అయితే, 25 రోజులకు ఒక వ్యక్తికి సంవత్సరానికి రూ.7,675 అదనపు లబ్ధి చేకూరుతుంది. గ్రామీణ పేదలకు, కూలీలకు వీబీ-జీ-రామ్‌జీ మరింత బలమైన ఆర్థిక సహాయంగా ఉపయోగపడుతుంది. గత పాలనలో నిర్వీర్యం చేసిన పథకాన్ని నేడు బలోపేతం చేస్తూ గ్రామీణ శ్రామికుల జీవన ప్రమాణాలు పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది.' అని శ్రీధర్ రెడ్డి ఆ ప్రకటనలో చెప్పారు.

ఐదేళ్ల నీ అరాచక పాలనకు ముగింపు పలికింది రాముడే

- 'హే రామ్' అంటూ జగన్ మరో రాజకీయ నాటకం
- మాజీ సీఎం తీరుపై ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ మండిపాటు



మంగళగిరి (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ కొత్తగా 'హే రామ్' అంటూ మరో రాజకీయ నాటకానికి తెరతీశారని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జగన్ మోహన్ రెడ్డికి ఇప్పుడు హఠాత్తుగా 'హే రామ్' అనే మాట ఎందుకు గుర్తొచ్చిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2019-24 మధ్య జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే రామతీర్థంలో రాములవారి విగ్రహానికి అపచారం జరిగిందని గుర్తు చేశారు. ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న నారా చంద్రబాబునాయుడు రామతీర్థం వెళ్తుంటే అక్రమంగా అరెస్ట్ చేశారే తప్ప, ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ ఏనాడైనా అక్కడికి వెళ్లి 'హే రామ్' అన్నారా అని ప్రశ్నించారు. అంతర్వేదిలో రథం తగలబడినప్పుడు గానీ, అమ్మవారి ఆలయంలో వెండి సింహాలు దొంగిలించబడినప్పుడు గానీ జగన్ మోహన్ రెడ్డికి 'హే రామ్' గుర్తుకు రాలేదని ఎద్దేవా చేశారు. ఏనాడైనా అంతర్వేది వెళ్లి పరిస్థితిని సమీక్షించారా అని నిలదీశారు. తనకు రాజకీయ అవకాశం కావాలనుకున్నప్పుడు మాత్రమే 'హేరామ్', 'యేసు ప్రభువు' లేదా 'మహమ్మద్ ప్రవక్త' గుర్తొస్తారని, రాజకీయ అవసరాల కోసం మతాలను వాడుకునే వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని విమర్శించారు. గతంలో ఇంట్లోనే గుడి సెట్టింగ్ వేసుకోవడం, ఆలయాల్లో తీర్థం ఇస్తే కింద పారబోయడం వంటి ఘటనలను ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు.

తాజాగా కాదంబరి గ్రామంలోని ఆలయ ఘటనను, ఆంజనేయ స్వామి విగ్రహాల అంశాన్ని అడ్డంపెట్టుకుని తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లో కొత్త నాటకానికి తెరలేపారని ఆరోపించారు. జగన్ డైరెక్షన్‌లో తిరుపతిలో మాట్లాడుతున్న భూమన కరుణాకర్ రెడ్డికి అధికారం పోగానే దేవుడు గుర్తొచ్చాడని విమర్శించారు. తన కుమార్తె వివాహాన్ని క్రైస్తవ పద్ధతిలో జరిపించిన వ్యక్తిని, హిందూ ధర్మంపై విశ్వాసం లేకుండా శ్రీవారిని ఉద్దేశించి అత్యంత హేయమైన, నోటితో చెప్పలేని వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని టీటీడీ బోర్డుచైర్మన్‌గా నియమించిన ఘనత వైఎస్సార్, జగన్ మోహన్ రెడ్డిలకే దక్కుతుందని బుచ్చి రాంప్రసాద్ మండిపడ్డారు. హిందూ ధర్మాన్ని దెబ్బతీసేందుకే ఇలాంటి నియామకాలు చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. నేడు కొందరు వైసీపీ నేతలు, ముఖ్యంగా కరుణాకర్‌రెడ్డి అక్కడికి వెళ్లి ఏదో ప్రపంచమంతా మునిగిపోయినట్లుగా మాట్లాడుతున్నారు. కానీ అధికారికరికార్డులను పరిశీలిస్తే అసలునిజం ఏమిటో ప్రజలందరికీ స్పష్టమవుతుంది. భక్తికి గౌరవం ఇవ్వడం, ప్రజల భద్రతకు భరోసా కల్పించడం అనే రెండు ప్రధాన సూత్రాలపైనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. అలిపిరి ఘటన తర్వాత దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ప్రసాదించిన పునర్జన్మను ప్రజల సేవకు, హిందూ ధర్మ పరిరక్షణకు అంకితం చేసిన వ్యక్తి చంద్రబాబు. అన్ని మతాలనూ గౌరవిస్తూనే, హిందూ ధర్మానికి ఎటువంటి అపచారం జరగకుండా కాపాడే బాధ్యతను ఆయనతీసుకున్నారు.

సుమారు 70ఏళ్ల క్రితం గ్రామస్తులు నిర్మించుకున్న ఈ ఆలయాన్ని 2010లో దేవదాయశాఖ (ఎండోమెంట్) తన ఆధీనంలోకి తీసుకుంది. 2023 అక్టోబరు 20వ తేదీన ఎన్ హెచ్-716 రహదారి విస్తరణ కోసం ఈ ఆలయ భూమిని సేకరిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆసమయంలో అధికారంలో ఉన్నది వైసీపీ ప్రభుత్వమే. అప్పుడు అక్కడ ఎమ్మెల్యేగా ఉన్న కరుణాకర్ రెడ్డికి ఈ విషయం తెలియదా? తెలిసి కూడా రాజకీయ లబ్ధి కోసం నాటకాలు ఆడుతున్నారా? నాటకాలు ఆడటంలో ఒలింపిక్స్ పోటీలు పెడితే వైసీపీ నేతలకు కచ్చితంగా బంగారు పతకం వస్తుంది. పనులను సగంలో వదిలేయడం గత ప్రభుత్వానికి అలవాటైతే, వాటిని బాధ్యతతో పూర్తి చేయడం చంద్రబాబు నైజం. గతంలో నేషనల్ హైవే అధికారులు నిధులు విడుదల చేయకపోయినా, కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుని ఆలయ నిర్మాణం కోసం సుమారు రూ.59 లక్షలకు పైగా నిధులను మంజూరు చేయించింది. అంతే కాకుండా ఆలయం కోసం సుమారు 2,500 గజాల స్థలాన్ని కేటాయించి, తాత్కాలిక ఆలయ నిర్మాణానికి ఏర్పాట్లు చేసింది. మంజూరైన రూ.59 లక్షల నిధులను ఆలయ అభివృద్ధి కోసం ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో భద్రపరిచారు. ఈ నెల 22న గ్రామస్తులు, ఆలయ అర్చకులు, ఈవో సమక్షంలో పూర్తి ఆగమశాస్త్ర నియమాల ప్రకారం, సంప్రదాయబద్ధంగా మంగళవాయిద్యాల నడుమ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఎన్‌హెచ్ఏఐ నిర్మించిన తాత్కాలిక గదిలోకి తరలించి నిత్య పూజలు నిర్వహిస్తున్నారు. త్వరలోనే శాశ్వత ఆలయ నిర్మాణ పనులు కూడా పూర్తి కానున్నాయి. ఈ ప్రక్రియకు సంబంధించిన ఫొటోలు, వీడియో సాక్ష్యాలన్నీ స్పష్టంగా ఉన్నాయి. ఎక్కడా ఆలయాన్ని కూల్చివేయడం గానీ, విగ్రహాలను అగౌరవపరచడం గానీ జరగలేదు. గ్రామస్తులందరూ సంతోషంగా, సంప్రదాయబద్ధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. అన్నీ సవ్యంగా జరుగుతుంటే తమ ఉనికి ఉండదనే భయంతోనే వైసీపీ నేతలు లేనిపోని వివాదాలు సృష్టిస్తూ మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలు ఈ అసత్య ప్రచారాలను నమ్మవద్దని కోరుతున్నాము.

రాష్ట్రంలో కులమతాల మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ నేతలు చేస్తున్న ప్రయత్నాలు ఇకపై సాగవని, ప్రతి అంశం సీసీ కెమెరాలు, అధికారిక రికార్డుల ద్వారా ఆధారాలతో సహా ప్రజల ముందుకు వస్తోందని బుచ్చిరాంప్రసాద్ పేర్కొన్నారు. శ్రీశైలం ఆలయ లడ్డూ ప్రసాదంలో మేకు పెట్టి, అలాగే విజయవాడ ఆలయ లడ్డూలో బొద్దింకను పెట్టి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేశారని ఆయన ఆరోపించారు. అయితే నేడు ప్రతిచోటా సీసీ కెమెరాల నిఘా ఉండటంతో ఆ కుట్రలన్నీ రహస్య కెమెరాల్లో రికార్డై దొరికిపోయాయని, దొరకగానే మాట మార్చారన్నారు. తిరుపతి క్యూ లైన్లలో కాకినాడకు చెందిన వైసీపీ కార్యకర్తను పెట్టి భక్తులను రెచ్చగొట్టే ప్రయత్నం చేయగా, పోలీసులు పట్టుకున్నప్పుడు పార్టీ ఆదేశాలతోనే తాను అలా చేశానని ఆ కార్యకర్త ఒప్పుకుని క్షమాపణ కోరడంతో వదిలేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఓ ఆలయంలోని ఆంజనేయ స్వామి విగ్రహాన్ని దొంగిలించిన ఘటనలో పోలీసులు కేవలం 18 గంటల్లోనే ఒంగోలులో నిందితులను పట్టుకున్నారని తెలిపారు. వైసీపీ నేతలు ఎక్కడ ఎలాంటి విధ్వంసాలకు, కుట్రలకు ప్రయత్నించినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం వాటిని సాగనీయకుండా అడ్డుకుంటోందని బుచ్చి రాంప్రసాద్ అన్నారు. భక్తి లేకుండా కేవలం రాజకీయ అవసరాల కోసం 'హేరామ్' అంటూ దేవుడి పేరును వాడుకున్నందుకే 2024 ఎన్నికల్లో ప్రజలు వైసీపీని 11సీట్లకే పరిమితం చేశారని, పులివెందుల ఎన్నికల్లోనూ ఆ పరిస్థితి కనిపించిందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా జగన్మోహన్‌రెడ్డి హిందూ మతాన్ని, ఇతర మతాలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం మాని, వాటికి తగిన గౌరవం ఇవ్వాలని ఆయన కోరారు.

ఆలయ భూసేకరణ విషయంలో కరుణాకర్ రెడ్డి ప్రెస్ కాన్ఫరెన్స్‌లు పెట్టి అసత్య ప్రచారాలు చేస్తున్నారని బుచ్చిరాంప్రసాద్ మండిపడ్డారు. 2023లో వైసీపీ హయాంలోనే ఆ స్థల సేకరణ జరిగిందనే రికార్డులను తాము బయటపెట్టామని, గత ప్రభుత్వం వదిలేసిన పనులను పూర్తి చేయడంలో భాగంగానే నేడు ఆలయ నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. పాత రోజుల్లో లాగా ఒకే అబద్ధాన్ని పదేపదే చెప్పి నిజం చేయాలనే 'గోబెల్స్ ప్రచారాలను' నేటి తరం ప్రజలు నమ్మరని, ప్రభుత్వ వద్ద ప్రతిదానికీ స్పష్టమైన సాక్ష్యాధారాలు ఉన్నాయని తెలిపారు. కరుణాకర్ రెడ్డి ఇప్పటికైనా తన తీరును మార్చుకుని తప్పు ఒప్పుకోవాలని బుచ్చిరాంప్రసాద్ హితవు పలికారు.

జగన్ ధన దాహం ముందు
రక్త సంబంధాలు బలి!

కుటుంబ వివాదాలను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వెన్నుతో పెట్టిన విద్యే. నాలుగు గోడల మధ్య పరిష్కరించుకోవాల్సిన సున్నితమైన విషయాలను రోడ్డుకీడ్చి ఆ తప్పులను పక్కవారిపై నెట్టడం ఒక్క జగన్ రెడ్డికే చెల్లింది. గతంలోనూ చిన్నాన్న హత్యను మొదట గుండెపోటుగా చిత్రీకరించారు. పరిస్థితి తారుమారు కావడంతో సాక్ష్యాలను చెరపేసి ఆ హత్యను తెలుగుదేశానికి అంటగట్టే ప్రయత్నం చేశారు. షర్మిల తన కుమార్తె పెళ్లికి తండ్రి వయసున్న చంద్రబాబును ఆహ్వానిస్తే ఈ శుభ సందర్భాన్ని కూడా తన 'సాక్షి' పత్రికలో అసభ్యకరంగా రాయించారు. ఇప్పుడు యలహంక ప్యాలెస్‌లో జరుగుతున్న ఆస్తి తగాదాలకు రాజకీయ రంగు పులుముతున్నారు. బెంగళూరు ఇంట్లోకి తన చెల్లిని రానివ్వకుండా కోర్టు నోటీసులతో అడ్డుకున్న జగన్.. ఆ తప్పును కప్పిపుచ్చుకోవడానికి మరోసారి తెలుగుదేశాన్ని బూచిగా చూపిస్తున్నారు. తండ్రి అధికారంలో ఉండగా అక్రమంగా సంపాదించిన ఆస్తిలో తన చెల్లికి వాట ఇవ్వకుండా దాగుడు మూతలు ఆడుతున్న జగన్.. ఆ తప్పును మరొకరిపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. సొంత చెల్లి, తల్లిని సైతం కంటతడి పెట్టించిన ఆ యలహంక ప్యాలెస్ వివాదం ఏంటి? అసలు దానిని ఎప్పుడు నిర్మించారు. దానికి అసలు వాటాదారులు ఎవరు? సిలికాన్ బిల్డర్స్ షర్మిలకు కోర్టు నోటీసులు ఎందుకు పంపించింది? ఇలా అనేక అంశాలు ప్రస్తుత రాజకీయాల్లో చర్చనీయాంశాలుగా మారాయి.





యలహంక ప్యాలెస్ వివాదం ఏంటి?

కర్ణాటక రాజధాని బెంగళూరులోని యలహంక పరిధిలో, బాగలూరు మెయిన్‌రోడ్ సమీపంలోని కట్టెగెనహల్లి ప్రాంతంలో ఈ ప్యాలెస్ ఉంది. 2010లో ఓ ఇంగ్లీష్ న్యూస్ పేపర్ దీనిపై ఓ కథనం ప్రచురించింది. దాని ప్రకారం ఈ ప్యాలెస్ సుమారు 23 ఎకరాల విస్తీర్ణంలో ఉండే నివాస రాజ భవనం. అప్పట్లోనే ఆ భూమి విలువ సుమారు రూ.100 కోట్లు ఉండొచ్చు. ప్యాలెస్ నిర్మాణానికి మరో రూ.200 కోట్లు ఖర్చు చేయొచ్చని అంచనా. అప్పట్లో చాలా రహస్యంగా ఈ నిర్మాణం జరిగింది. బయట వ్యక్తులకు అసలు ప్రవేశం లేకుండా పటిష్టమైన భద్రత నడుమ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇతర దేశాల నుంచి తీసుకొచ్చిన ఇంటీరియర్స్‌తో ఎంతో ఇష్టంగా నిర్మించుకున్నారు. వైఎస్ మరణం తర్వాత దీనిపై వివాదం రాజుకుంది. అప్పట్లో వైఎస్ ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో అక్రమంగా సంపాదించిన డబ్బుతోనే ఈ రాజ భవనాన్ని నిర్మించారనే విమర్శలూ లేకపోలేదు. తండ్రి మరణం తర్వాత ప్యాలెస్‌లో వాటాలు తనకు కావాలని షర్మిలా వాదిస్తుంటే.. లేవు అవి తండ్రి సంపాదించింది కాదు తన మామ ఈసీ గంగిరెడ్డి సంపాదించి తన భార్య, పిల్లలకు గిఫ్ట్‌గా ఇచ్చారనేది జగన్ వాదన.

యలహంక పాల్యెస్ రహస్యం

బెంగళూరులోని యలహంకలో 60 గదులతో నిర్మించిన భారీ ప్యాలెస్ నిర్మాణం వెనుక అనేక ఆశ్చర్యకర విషయాలు దాగి వున్నాయి. మార్వెల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, హరీష్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, క్యాప్ స్టోన్, ఇథోపియా ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీల పేరు మీద ప్లాట్లను కొనుగోలు చేశారు. ఈ కంపెనీలు కొనుగోలు చేసిన భూమి మొత్తాన్ని వైఎస్ భారతిరెడ్డి, ఆమె కుటుంబసభ్యుల ఆధీనంలో ఉన్న క్లాసిక్ రియాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ పరిధిలోకి మార్చారు. ఈ క్లాసిక్ రియాలిటీలో వైఎస్ భారతిరెడ్డి, భీమిశెట్టి రమేష్‌బాబు భాగస్వాములుగా ఉన్నారు. గతంలో ఈ కంపెనీలో జగన్ రెడ్డి, విజయసాయిరెడ్డి, వేణుగోపాల్‌రాజు, హరీష్ చెన్నా, పాండురంగ్ మంత్రి డైరెక్టర్లుగా ఉన్నారు. 2016 జూన్‌లో క్విడ్ ప్రోకో కేసులో భాగంగా ఈడీ ఎటాచ్‌మెంట్‌లో బెంగళూరులోని యలహంక ప్యాలెస్‌ను కూడా జప్తు చేశారు.

ఆస్తుల బదలాయింపుపై అనేక అనుమానాలు

తండ్రి సంపాదించిన ఆస్తిలో చెల్లికి ఎక్కడ వాటా ఇవ్వాల్సి వస్తుందోననే కారణంతో తన అత్త ఈసీ సుగుణమ్మను యలహంక ప్యాలెస్‌కు బినామీగా చూపారు. తన మామ 2007లోనే ఈ ప్యాలెస్ భూమి కొనుగోలు చేశారని చెప్తున్నారు. నిజానికి జగన్ మామ గంగిరెడ్డి పులివెందుల పట్టణంలో అప్పట్లో ఒక ఆసుపత్రి నిర్వహించేవారు. ఈ చుట్టుపక్కల 'రూపాయి డాక్టర్'గా పేరుపొంది సామాన్య వ్యక్తిలా జీవితం గడిపారు. 2001 ఎంపీపీ ఎన్నికల అఫిడవిట్‌లో తన ఆస్తి కేవలం రూ. 1.30 లక్షలు చూపిన గంగిరెడ్డి.. 2007 ఏడాదిలో రూ.100 కోట్లు విలువ చేసే భూమి ఎలా కొనుగోలు చేశారు? అప్పట్లో రూ.200 కోట్లతో ప్యాలెస్ ఎలా నిర్మించారనేది అంతు చిక్కని రహస్యం. ఇదిలా ఉంటే ఈ ఆస్తి సుగుణమ్మది అని బలంగా వాదిస్తున్న జగన్.. 2009 రాజశేఖర్‌రెడ్డి రాసిన ఎంవోయూలో ఆ ప్యాలెస్ ఆస్తి నలుగురు మనవళ్లకు సమానంగా చెందాలని ఎందుకు రాశారు. గత ఏడాది విజయమ్మ పేరు మీదుగా విడుదలైన ఓ లేఖలో రాజశేఖర్ రెడ్డి చివరి ఆకాంక్ష కూడా ఇదే అని ఎందుకు ప్రస్తావించారో జగనే చెప్పాలి. ప్రస్తుతం ఈ భవనం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి భారతిరెడ్డి, ఇద్దరు కుమార్తెలు హర్ష, వర్షా రెడ్డిలపై బదిలీ అయినట్టు చెప్తున్నారు.

కుట్రలో సిలికాన్ బిల్డర్స్ పాత్ర

యలహంక ప్యాలెస్‌లోకి షర్మిలను రానివ్వకుండా కోర్టు నోటీసులు తీసుకొచ్చిన సిలికాన్ బిల్డర్స్ జగన్మోహన్ రెడ్డి బినామీ కంపెనీనే. వాన్‌పిక్ కేసులో సీబీఐ దాఖలు చేసిన నాలుగో ఛార్జ్‌షీట్‌లో సిలికాన్ బిల్డర్స్ 14వ నిందిత కంపెనీగా ఉంది. నిమ్మగడ్డ ప్రసాద్ సంస్థల నుంచి రూ.15 కోట్లు మళ్లించి భారతి సిమెంట్స్‌లో వాటాలు కొనుగోలు చేసినట్లుగా ఈడీ, సీబీఐ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. ఈ సంస్థ డైరెక్టర్ భీమిశెట్టి రమేష్‌బాబు, జగన్ గ్రూప్ సంస్థలైన కార్మెల్ ఏషియా, సండూర్ పవర్, క్లాసిక్ రియాల్టీ వంటి సుమారు 17 కంపెనీల్లో డైరెక్టర్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు ఆయన ద్వారానే కోర్టులో కేసులు వేయించి షర్మిలను ప్యాలెస్ వైపు రాకుండా అడ్డుపడుతున్నారు.

యలహంక ప్యాలెస్ వివాదం నిజానికి జగన్మోహన్ రెడ్డి కుటుంబ వ్యవహారమే కావొచ్చు. కానీ ఈ గొడవల్లో తెలుగుదేశం, చంద్రబాబునాయుడుని బూచిగా చూపించడం ఎంతవరకు సమంజసం. కుటుంబం అనగా ఎన్నో గొడవలు ఉంటాయి. కానీ ఇంట్లో జరిగిన శుభకార్యం కదా ముఖ్యం. మేనమామ అంటే తండ్రి తర్వాత తండ్రిలాంటి వారు. అలాంటి మేనమామ కంసమామగా మారితే ఎట్లా? కేవలం ఆస్తి కోసం సొంత చెల్లి, తల్లిని కంటతడి పెట్టించిన జగన్మోహన్ రెడ్డి లాంటి అన్న ఎవరైనా ఉంటారా? అలాంటి వ్యక్తి రాష్ట్రంలోని మహిళలకు న్యాయం చేస్తానంటే ఎవరైనా నమ్ముతారా? అలాంటి వ్యక్తి అసలు రాజకీయాల్లో ఉండటానికి అర్హుడా? జగన్మోహన్ రెడ్డి లాంటి వ్యక్తిని ఒక నాయకుడిగా ప్రజలు చూస్తారనేది ఆయనే పునఃపరిశీలించుకోవాలి.

శ్రీకాళహస్తి అభివృద్ధికి కూటమిని గెలిపించండి

- **పవిత్ర పుణ్యక్షేత్ర ప్రశాంతత, పవిత్రతను కాపాడాలి**
- **చైర్మన్ అభ్యర్థి బాలాజీకి మద్దతుగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహయాదవ్ ప్రచారం**



శ్రీకాళహస్తి (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి శ్రీకాళహస్తి అభివృద్ధికి, పవిత్రత రక్షణకు ప్రజలు సహకరించాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ కోరారు. కూటమి అభ్యర్థుల విజయాన్ని ఆకాంక్షిస్తూ బొజ్జల సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకాళహస్తిలో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ తిరుపతితో పాటు నారాయణవనం పరిసర ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనించారని పేర్కొన్నారు. గతంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో శ్రీకాళహస్తిలో రహదారులు, ఆలయ అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారని, భక్తుల రాక పెరిగేలా అనేక కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. బొజ్జల సుధీర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించిన తర్వాత కూడా గత ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని నరసింహ యాదవ్ ఆరోపించారు. బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన అంశాల్లో ఇబ్బందులు కల్పించడం, ఇతరుల ఆస్తుల విషయంలో దౌర్జన్యాలకు పాల్పడటం, తప్పుడు కేసులు నమోదు చేయడం, ఆస్తులను నిలిపివేయడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని విమర్శించారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో ఇటువంటి పరిణామాలు చోటుచేసుకోవడం బాధాకరమన్నారు. ప్రస్తుత స్థానిక ఎన్నికల్లో కూటమి తరపున పోటీ చేస్తున్న బాలాజీకి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన పేట రాధారెడ్డి ఎన్నో పదవుల్లో పనిచేశారని, జిల్లావ్యాప్తంగా ఆయనకు మంచి గుర్తింపు ఉందని తెలిపారు. అలాంటి నాయకుడి వారసుడిగా బాలాజీ శ్రీకాళహస్తి పురపాలక సంఘం చైర్మన్ అభ్యర్థిగా ప్రజల ముందుకు వచ్చారన్నారు. ఆయన్ను గెలిపిస్తే పుణ్యక్షేత్ర పవిత్రతను, ప్రశాంతతను కాపాడటంతోపాటు దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల వారు బాలాజీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గమనించాలన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోనూ పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ఈ అభివృద్ధి మరింత ముందుకు సాగాలంటే స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు.

జోన్ - 1

(శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అరకు)

చైతన్యరథం

సింహాచలం దేవస్థానానికి జాతీయ గుర్తింపు

● ప్రతిష్టాత్మక ఎఫ్ఎన్ఎస్ఏఐ ఈట్ రైట్ ప్లేస్ ఆఫ్ వర్షిప్



'ఈట్ రైట్ ప్లేస్ ఆఫ్ వర్షిప్' జాతీయ గుర్తింపు లభించింది. ఆహార భద్రతా అధికారులు ఈ ధ్రువీకరణ పత్రాన్ని దేవస్థానం ఈవో జల్లేపల్లి వెంకటరావుకు మంగళవారం అందజేశారు. వంటశాలల పరిశుభ్రత, ముడి సరుకుల నాణ్యత, తాగునీటి సరఫరా వంటి ప్రమాణాలను స్వతంత్ర ఆడిట్ సంస్థ పరిశీలించి, రెండేళ్ల కాలపరిమితితో కూడిన ఈ సర్టిఫికెట్ను మంజూరు చేసింది. భక్తులకు మరింత మెరుగైన అన్నప్రసాద సేవలు అందిస్తామని ఈవో ఈ సందర్భంగా తెలిపారు.

సింహాచలం (చైతన్యరథం): భక్తులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన, సురక్షితమైన అన్నప్రసాదాలు అందిస్తున్నందుకు గాను సింహాచలం దేవస్థానానికి ప్రతిష్ఠాత్మక ఎఫ్ఎస్ఎస్ఏఐ

పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలి



విజయనగరం (చైతన్యరథం): ఎమ్మెల్యే అదితి గజపతిరాజు పుట్టినరోజు సందర్భంగా విజయనగరంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మంగళవారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పేద విదార్థులకు పుస్తకాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి సేవా కార్యక్రమాలు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. రక్తం కావలసిన వారికి ఇలాంటి రక్తదాన శిబిరాలు చాలా ఉపయోగపడతాయన్నారు. మేయర్ అవనాపు భార్గవి, కమిషనర్ బాలస్వామి, కార్పొరేటర్లు, ఎంపీటీసీ సభ్యులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కూటమి అభ్యర్థులను గెలిపించాలి : కిమిడి నాగార్జున



రాజాం (చైతన్యరథం): రాజాం మున్సిపాలిటీ కూటమి అభ్యర్థి బేరు సౌజన్యలతను గాజు గ్లాస్ గుర్తుపై, కూటమి పార్టీలు బలపరిచిన 32 వార్డుల అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున కోరారు. ఈ మేరకు రాజాం పట్టణంలో మంగళవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అభివృద్ధికి ప్రజలు అండగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా కిమిడి నాగార్జున మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు ఆదరించాలని కోరారు. ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ బైక్ ర్యాలీలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ కొనసాగింది.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటా: గంటా భరోసా



విజయనగరం (చైతన్యరథం): భోగాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. విజయనగరం మహారాజా ఆస్పత్రి వద్ద మృతుల కుటుంబ సభ్యులను మంగళవారం ఆయన పరామర్శించారు. భీమిలి నియోజకవర్గానికి చెందిన వాకలపూడి శ్రీను, కుసుమ రంజని, బొర్రా సతీష్, బొర్రా శృతి, కొండపు సూరిబాబు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం కలచివేసిందని తెలిపారు. మృతులకు చిన్న పిల్లలు ఉన్నారని, ప్రభుత్వపరంగా వారిని ఏ విధంగా ఆదుకోవాలన్నది ఆలోచిస్తామన్నారు. పార్టీ సభ్యత్వం ఉందని స్థానిక తెదేపా నేతలు చెప్పారని, అదే నిజమైతే ఇన్స్యూరెన్స్ వస్తుందని పేర్కొన్నారు. పౌర్ణమి సందర్భంగా దైవ దర్శనానికి అర్ధరాత్రి భీమిలి నుంచి శ్రీముఖలింగం థార్ వాహనంలో బయలుదేరిన వారికి సరిగా నిద్ర లేకపోవడం ప్రమాదానికి కారణంగా భావిస్తున్నామని వెల్లడించారు. సంఘటన గురించి తెలిసిన వెంటనే సంబంధిత శాఖ సిబ్బందిని అప్రమత్తం చేశానని, ఎస్పీ ఎ.ఆర్.దామోదర్తో మాట్లాడి తక్షణ సాయం అందించేలా చర్యలు తీసుకున్నానన్నారు. బాధిత కుటుంబాలను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

గొడ్డలి పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదు : మంత్రి అచ్చెన్న

●అరసవల్లి పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేయలేని గొడ్డలి పార్టీకి ప్రజలను ఓటు అడిగే హక్కు ఎక్కడిది..?

●గొడ్డలి పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన మంత్రి

●అరసవల్లి ఆలయాన్నే అభివృద్ధి చేయలేని వారు నగరాన్ని ఎలా అభివృద్ధి చేస్తారు?

●శ్రీకాకుళం అభివృద్ధికి రెండున్నరేళ్లలో ప్రత్యేక కార్యాచరణ



శ్రీకాకుళం (చైతన్యరథం): శ్రీకాకుళం నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గొడ్డలి పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. గతంలో సుదీర్ఘకాలం పాలన సాగించిన నాయకులు శ్రీకాకుళం నగరానికి ఏమి చేశారో ప్రజలు ఆలోచించాలని అన్నారు. అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవాలయం ప్రత్యర్థి అభ్యర్థి నివాసానికి పక్కనే ఉన్నప్పటికీ, 25 సంవత్సరాల పాలనలో ఆ దేవాలయాన్నే అభివృద్ధి చేయలేకపోయారని విమర్శించారు. అలాంటి వారు ఇప్పుడు శ్రీకాకుళం పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని హామీలు ఇవ్వడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో మాయమాటలు, ప్రలోభాలు, వివిధ కార్యక్రమాలతో ప్రజలను ఆకర్షించే ప్రయత్నాలను నమ్మవద్దని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా గొడ్డలి పార్టీని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

గత 40 ఏళ్ల పాలనపై ప్రశ్నలు

ప్రత్యర్థి పార్టీ తరఫున పోటీ చేస్తున్న మేయర్ అభ్యర్థి, గతంలో సుదీర్ఘకాలం పాలనలో ఉన్న నాయకత్వం శ్రీకాకుళం పట్టణానికి చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని అచ్చెన్నాయుడు అన్నారు. 40 సంవత్సరాల పాటు పాలన చేసిన వారు నగరానికి ఏమి చేశారో పరిశీలించాలని పేర్కొన్నారు. దాదాపు 16 సంవత్సరాలుగా మున్సిపాలిటీకి, అనంతరం కార్పొరేషన్కు ఎన్నికలు జరగకపోవడంతో స్థానిక నాయకత్వం లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. నగరం అభివృద్ధిలో వెనుకబడిందని, స్థానికంగా నివసిస్తున్న ప్రజలే ఇందుకు ప్రత్యక్ష సాక్షులని అన్నారు.

2024 తర్వాత నగర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం

2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, ఎన్డీఏ కూటమి ఆశీస్సులతో సామాన్య కార్యకర్తగా పోటీ చేసిన గొండు శంకర్ 56 వేల మెజారిటీతో విజయం సాధించిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. 2024కు ముందు శ్రీకాకుళం పట్టణం ఎలా ఉండేది? 2024 తర్వాత గొండు శంకర్ ఎమ్మెల్యేగా, కింజరాపు రామ్మోహన్ నాయుడు కేంద్ర మంత్రిగా, తాను రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రెండున్నరేళ్లలో నగర అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టామో ప్రజలు గమనించాలని తెలిపారు.

24 గంటల తాగునీరు.. ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ

రానున్న రెండున్నరేళ్లలో శ్రీకాకుళం నగర రూపురేఖలు మార్చే బాధ్యతను తాము తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. మరో ఏడాదిలో ప్రతి ఇంటికి 24 గంటల పాటు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షం పడితే పట్టణమంతా సముద్రాన్ని తలపించే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఈ సమస్యను సవాల్గా తీసుకున్నామని, రానున్న రెండున్నరేళ్లలో డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తామని చెప్పారు. శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ను అభివృద్ధి చేయడంతో పాటు నగరంలోని మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని వెల్లడించారు.

ప్రజల వద్దకే వచ్చి సేవలందిస్తాం

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని మంత్రి అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ఎన్డీఏ కూటమి కార్పొరేటర్లే నేరుగా ప్రజల వద్దకు వచ్చి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అన్ని విధాలా సహాయపడే బాధ్యత తీసుకుంటారని భరోసా ఇచ్చారు. కేంద్ర మంత్రిగా రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రిగా తాను, ఎమ్మెల్యేగా గొండు శంకర్ ఉన్న నేపథ్యంలో నగరానికి కూటమి మేయర్ నాయకత్వం ఉంటే కేంద్రం నుంచి రాష్ట్రం వరకు సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.

మేయర్ అభ్యర్థి డా. దానేటి రాధారాణి, కార్పొరేటర్ అత్యధిక మెజారిటీతో గెలిపించండి

ఎన్డీఏ కూటమి తరఫున జనసేన పార్టీ నుంచి మేయర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డా. దానేటి రాధారాణికి గాజు గ్లాసు గుర్తు, తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులకు సైకిల్ గుర్తు, జనసేన అభ్యర్థులకు గాజు గ్లాసు గుర్తు, బీజేపీ అభ్యర్థులకు కమలం గుర్తు ఉన్న విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. కూటమి తరఫున పోటీ చేస్తున్న 59 మంది కార్పొరేటర్ల గురించి వివరించారు. రాధారాణికి ఎమ్మెల్యే గొండు శంకర్ కంటే ఒక్క ఓటైనా ఎక్కువ మెజారిటీ రావాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఇచ్చే మద్దతు తమ పనితీరుకు ప్రోత్సాహమని, ప్రజలు మెచ్చుకునే విధంగా రానున్న రెండున్నరేళ్లలో పాలన అందించే బాధ్యత తీసుకుంటామని చెప్పారు.

పెద్దపాడు నుంచి బలగ కూడలి వరకు భారీ ర్యాలీ

శ్రీకాకుళం నగర ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్, కూటమి మేయర్ అభ్యర్థి డా. దానేటి రాధారాణి, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి పెద్దపాడు నుంచి భారీ ర్యాలీగా బయలుదేరారు. పెద్దపాడు కూడలి, రామలక్ష్మణ, సూర్యమహల్, అరసవల్లి కూడలి, అరసవల్లి మీదుగా కాజీపేట, కలెక్టర్ కార్యాలయం రహదారి, సంతోషిమాత గుడి మీదుగా పాత బస్టాండ్, పాలకొండ రోడ్డు, డే అండ్ నైట్ కూడలి మీదుగా బలగ కూడలి వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా శ్రీకాకుళం నగర ప్రజలకు మంత్రి అచ్చెన్నాయుడు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నగర అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

వరల్డ్ మేయర్స్ ఫోరం సదస్సుకు పట్టాభిరామ్‌కు ఆహ్వానం

అమరావతి (చైతన్యరథం): ముంబైలో ఈ నెల 25, 26 తేదీల్లో జరగనున్న ప్రతిష్టాత్మక '3వ వరల్డ్ మేయర్స్ ఫోరం' అంతర్జాతీయ సదస్సుకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌కు ఆహ్వానం అందింది. ఈ సదస్సులో పాల్గొనేందుకు ఆయన మంగళవారం రాత్రి బయలుదేరు ముంబై వెళతారు. ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ (ఏఐఐఎల్ఎస్‌జీ) శతాబ్ది ఉత్సవాలలో భాగంగా, బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో వరల్డ్ మేయర్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఈ అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నారు. ముంబైలోని ఫెయిర్‌మాంట్ హోటల్ (ఇన్ఫినిటీ బాల్‌రూమ్ / గ్రాండ్ టెర్మినస్) వేదికగా ఈ రెండు రోజుల సదస్సు జరగనుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సుమారు 30 దేశాల నుండి 200కు పైగా నగరాలకు చెందిన మేయర్లు, మున్సిపల్ కమిషనర్లు, విధాన రూపకర్తలతో సహా 500 మందికి పైగా ప్రతినిధులు పాల్గొంటున్నారు. సదస్సులో మొదటి రోజు ప్రారంభ సమావేశం అనంతరం 'భారతదేశం 2047 కోసం ప్రణాళిక – 2047 నాటికి నగరాలను పునర్నిర్మించడం', ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భవిష్యత్ నగరాల నిర్వహణ, పట్టణ వ్యర్థాల సమస్య పరిష్కారం, సర్క్యులర్ సిటీస్ , ప్రపంచ పెట్టుబడుల ద్వారా స్థానిక అభివృద్ధి వంటి కీలక అంశాలపై సాంకేతిక సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో బుధవారం సాయంత్రం సెక్యులర్ సిటీస్ అనే అంశంపై స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ప్రసంగిస్తారు. 26వ తేది రెండవ రోజు నగరాలను మరింత సురక్షితంగా మార్చడం, నదీ నగరాల అభివృద్ధి, ప్రజల ప్రయాణానికి ప్రాధాన్యతనిచ్చే పట్టణ రవాణా వ్యవస్థ, నెట్-జీరో మౌలిక సదుపాయాలు, వాతావరణ సంక్షోభం ఎదుర్కోవడం, మెట్రోపాలిటన్ పాలన బలోపేతం, క్రీడా దౌత్యం ద్వారా ఆరోగ్యకరమైన నగరాల నిర్మాణం వంటి అంశాలపై చర్చించి ముగింపు సమావేశం నిర్వహించనున్నారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

కూటమి అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో విజయం సాధించాలి

●ఎన్నికల ప్రచారం చివరి రోజు కూటమి నాయకులతో సమీక్ష.. దిశానిర్దేశం : రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు



కాకినాడ (చైతన్యరథం): కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో విజయం సాధించేలా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచార చివరి రోజు అనుసరించాల్సిన కార్యాచరణ, ప్రచార వ్యూహాలు, క్షేత్రస్థాయి సమన్వయంపై కూటమి నాయకులతో సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. కాకినాడలో నిర్వహించిన ఈ సమావేశంలో ఎన్నికల ప్రచారానికి సంబంధించిన తుది కార్యాచరణ, వివిధ డివిజన్లలో ప్రచార సన్నద్ధత, ప్రజలతో మమేకమయ్యే కార్యక్రమాలు, నాయకులు–కార్యకర్తల సమన్వయంపై చర్చించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని, ఎన్నికల ప్రచార చివరి రోజును సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఎంపీ సూచించారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారానికి నేటితో ముగింపు పలుకుతున్న నేపథ్యంలో, చివరిరోజు ప్రచార కార్యాచరణ, అనుసరించాల్సిన వ్యూహాలపై కూటమి నాయకులతో సమీక్ష నిర్వహించాను. ఇప్పటివరకు ప్రజల నుంచి లభించిన స్పందనను దృష్టిలో ఉంచుకుని, చివరి రోజు ప్రతి డివిజన్‌లోనూ మరింత ఉత్సాహంతో ప్రచారాన్ని కొనసాగించాలని, కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రతి ఓటరును నేరుగా కలిసి మన అభివృద్ధి అజెండాను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్ణయించుకున్నాం. ఈ సమావేశంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, టీడీపీ కాకినాడ జిల్లా ప్రెసిడెంట్ జ్యోతుల నవీన్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ నిమ్మకాయల రంగనాగ్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వేగుళ్లకు జీవితాంతం రుణపడి ఉంటా

●ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా... కూటమి నాయకులను మర్యాద పూర్వకంగా కలిసిన కౌన్సిలర్ గ్రంధి కామాక్షి సత్తిరాజు



మండపేట (చైతన్యరథం): పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే సాధారణ కార్యకర్తకు అవకాశం కల్పిస్తే ప్రజలు ఏ స్థాయిలో ఆదరిస్తారో గ్రంధి రామకృష్ణ కామాక్షి (సత్తిరాజు) విజయం నిరూపించింది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 17వ వార్డు నుంచి కూటమి బలపరిచిన టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఆయన 814 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించి పట్టణంలో రికార్డు సృష్టించారు. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీపై ఎనలేని అభిమానంతో పనిచేస్తున్న సత్తిరాజు పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా తన నిబద్ధతను ఏమాత్రం తగ్గించలేదు. ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుకు వీర విధేయుడిగా ఉంటూ పార్టీ అప్పగించిన ప్రతి బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తనదైన ముద్ర వేసుకున్నారు. ముఖ్యంగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో సోషల్ మీడియా వేదికగా సత్తిరాజు చేసిన పోరాటం ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టింది. వైసీపీ నాయకులు, కార్యకర్తల విమర్శలకు ధీటుగా సమాధానమిస్తూ పార్టీ వాణిని బలంగా వినిపించారు. ఈ క్రమంలోనే అంకితభావంతో పనిచేసే కార్యకర్తగా ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు దృష్టిలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఆయనపై ఉన్న నమ్మకంతోనే 17వ వార్డు నుంచి పోటీ చేసే అవకాశాన్ని ఎమ్మెల్యే కల్పించారు. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న సత్తిరాజు ప్రజల ఆదరణతో భారీ విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో తన విజయానికి సహకరించిన పెద్దలు, ప్రముఖులను సత్తిరాజు తన సతీమణి కామాక్షితో కలిసి మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ వేగుళ్ల అజయ్ బాబు, టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు వి సాయికుమార్ బాబు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కాళ్లకూరి గొల్లబాబు, ఐఎస్టీ ఫౌండేషన్ చైర్మన్ యినపకోళ్లసత్యనారాయణ (ఐఎస్ఎన్) కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

సంక్షేమాభివృద్ధికి కూటమి ప్రభుత్వమే భరోసా : ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



కొవ్వూరు (చైతన్యరథం): మండలం అరికిరేవుల గ్రామంలో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను, కూటమి నాయకులు, కార్యకర్తలను కలుసుకుని, కూటమి బలపరిచిన అభ్యర్థి కడియం కనకదుర్గని గెలిపించాలని కోరారు. గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగేందుకు కూటమి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అన్నవరం సత్యదేవుడి గిరి ప్రదక్షిణ అంగరంగ వైభవంగా సాగింది

●30 వేల మంది భక్తులకు ప్రసాద్ సేవలో దేవస్థానం బోర్డు సభ్యులు పాలచర్ల నాగేంద్ర చౌదరి



అన్నవరం (చైతన్యరథం): ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకుని గిరి ప్రదక్షిణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. సత్యదేవుని తొలి పాంచాల వద్ద ప్రారంభమైన ఈ పాదయాత్రలో ఆలయ అనువంశిక చైర్మన్ ఐ.వి రోహిత్ కుమార్, దేవస్థానం పాలక మండలి సభ్యులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, పర్వత సురేష్, ఈవో చక్రధరరావు ఆర్.జె.సి త్రినాధరావు, తులేటి శిరీష బోర్డు మెంబర్, పాలక మండల సభ్యులు తదితరులు హాజరై గిరి ప్రదక్షిణకు వస్తున్న భక్తులందరికీ అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం 8 గంటలకు స్వామి వారి పల్లకి సేవతో మొదలైన గిరి ప్రదక్షిణ మధ్యాహ్నం ఒంటి గంటకు స్వామి వారి చైతన్య రథంతో పూర్తి కానుంది. ఉదయం తెల్లవారుజాము నుండే భక్తులు అధిక సంఖ్యలో గిరి ప్రదక్షిణకు తరలివచ్చారు. వారికి పూర్తి స్థాయిలో దేవస్థానం తరపున అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరిగింది. గత మూడు సంవత్సరాలుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో దేవస్థానం పాలక మండలి సభ్యులు పాలచర్ల నాగేంద్ర చౌదరి తన సొంత ఖర్చులతో గిరి ప్రదక్షిణ చేసే భక్తులకు సేవ చేస్తున్నారు. ఈ ఏడాది కూడా 30 వేల మంది భక్తులకు పులిహోర, రవ్వ నూక ప్రసాదం, కూల్ డ్రింక్స్, మజ్జిగ, చిన్న పిల్లలకు పాలు, చల్లని మంచినీళ్లు, వాటర్ ప్యాకెట్లు అందజేశారు. భక్తుల సేవే దైవ సేవ అని నిరూపిస్తూ, ప్రతి భక్తుడిని ఆప్యాయంగా పలకరిస్తూ నాగేంద్ర చౌదరి చేసిన వేల మందికి ప్రసాద సేవకు భక్తుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి.

47వ వార్డులో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కుడుపూడి సత్తిబాబు విస్తృత ప్రచారం



రాజమహేంద్రవరం (చైతన్యరథం): నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో భాగంగా 47వ వార్డులో కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలను కలిసి కూటమి బలపరిచిన మేయర్ అభ్యర్థిని రేలంగి శ్రీదేవి, 47వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థిని కాలేపు కుసుమలను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నగర అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, రాజమహేంద్రవరం నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల విజయమే మన లక్ష్యం : మాజీ చైర్మన్ గన్ని కృష్ణ



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కూటమి అభ్యర్థుల విజయమే మన లక్ష్యమని ఈనెల 26వ తేదీన జరగనున్న రాజమహేంద్రవరం సంస్థ ఎన్నికల్లో విజయానికి ప్రతి ఒక్కరు చేయాలని గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ పిలుపునిచ్చారు. 69వ వార్డులో కూటమి అభ్యర్థి మరకుర్తి రవియాదవ్, 58వ వార్డులో కూటమి అభ్యర్థి జవ్వాది విజయలక్ష్మి, 61వ వార్డులో కూటమి అభ్యర్థి నందివాడ రూపదేవి, ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో గన్ని కృష్ణ పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి అభ్యర్థుల విషయానికి ఆయన విజ్ఞప్తి చేశారు. రెండున్నర ఏళ్ళ కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుని ప్రజలు ఓటు వేయాలన్నారు.

అభివృద్ధి... సంక్షేమానికి కూటమి ప్రభుత్వమే భరోసా

●ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధిస్తాం

●కొత్త 72వ వార్డులో అభ్యర్థి కర్రి ఇందిరకు ... 52వ వార్డులో చిక్కాల రామసీతకు మద్దతుగా మంత్రి దుర్గేష్‌తో కలిసి ఎమ్మెల్యే ఆదిరెడ్డి ఎన్నికల ప్రచారం



రాజమహేంద్రవరం (చైతన్యరథం): నగర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులందరినీ గెలిపించి 100 శాతం స్ట్రైక్ రేట్ సాధిస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్త 72వ వార్డు కూటమి అభ్యర్థిని కర్రి ఇందిరకు మద్దతుగా వార్డులోని పలు ప్రాంతాల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. అలాగే కొత్త 52వ వార్డు అభ్యర్థిని చిక్కాల రామసీతకు మద్దతుగా మంత్రి కందుల దుర్గేష్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తోందన్నారు. సుమారు రూ.6 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కావడం, కొత్తగా వేలాది పెన్షన్లు మంజూరు చేయడం, వేలాది కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. గత ఐదేళ్ల పాలనలో కొత్త పెన్షన్ల మంజూరుకు ప్రాధాన్యత ఇవ్వని వైసీపీ నాయకులు, ఇప్పుడు ఏం సాధించామని ప్రజలను ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. నగర ప్రజలను ఎన్నో ఏళ్లుగా వేధిస్తున్న డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా పెద్దాపురంలో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. నగరంలోని చెత్తను శాస్త్రీయంగా ప్రాసెస్ చేసి విద్యుత్ ఉత్పత్తికి వినియోగించడం ద్వారా రాజమహేంద్రవరాన్ని డంపింగ్ యార్డ్ రహిత నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సిద్ధార్థనగర్ వంటి ప్రాంతాల్లో దశాబ్దాలుగా కొనసాగిన అక్రమ సారా విక్రయాలపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని, మహిళల భద్రత, కుటుంబాల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు అసాంఘిక శక్తులపై కఠినంగా వ్యవహరిస్తున్నామని తెలిపారు. మహిళలు సురక్షితంగా ఉండేలా, యువత భవిష్యత్తు దెబ్బతినకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. నగర ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులనే తేడా లేకుండా ప్రజలు కూటమి అభ్యర్థులందరినీ ఆదరిస్తున్నారని, నగరంలోని అన్ని డివిజన్లలో కూటమి విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

వినుకొండ ఆలయాల్లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ప్రత్యేక పూజలు

● స్వాములకు స్వయంగా సద్ది వడ్డించిన ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): కార్తీక పౌర్ణమి సందర్భంగా వినుకొండ పట్టణంలోని ఆలయాల్లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత పాత శివాలయంలో పరమ శివుని దర్శించుకుని, ఆలయ ప్రాంగణంలో స్వాములకు, భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మార్కాపురం రోడ్డులోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప దీక్షాపరులకు ఆయన స్వయంగా సద్ది (భోజనం) వడ్డించారు. పవిత్ర కార్తీక పౌర్ణమి రోజున స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని, భగవంతుని కృపతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

బడుగు బలహీనవర్గాల సంక్షేమమే టీడీపీ లక్ష్యం

● తాడిగడప మున్సిపల్ ఎన్నికల ప్రచారం చేపట్టిన వై.వీ.బీ



తాడిగడప (చైతన్యరథం): తాడిగడప మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు వై.వీ.బీ రాజేంద్రప్రసాద్ కానూరులోని 29, 31వ వార్డుల్లో ఇంటింటికి వెళ్లి, ఓటర్లను అభ్యర్థిస్తూ, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.... పట్టణాల అభివృద్ధి, ప్రజలకు మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు అందించడంలో తెలుగుదేశం పార్టీకి ప్రత్యేక స్థానం ఉందన్నారు. అన్న ఎన్టీఆర్ పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా టీడీపీని స్థాపించారని, అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్ళుగా, విజన్‌తో ముందుకు తీసుకెళ్తున్నారని రాజేంద్రప్రసాద్ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పట్టణాలు, గ్రామాలు బ్రష్టు పట్టిపోయి, అభివృద్ధి కుంటుపడిందని, సంక్షేమం పేరుతో ప్రజలను జగన్మోహన్‌రెడ్డి మోసం చేశారని రాజేంద్రప్రసాద్ విమర్శించారు. తాడిగడప మున్సిపాలిటీ అభివృద్ధికి టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని రాజేంద్రప్రసాద్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ నాయకులు సయ్యద్ అజ్మతుల్లా బాబు, యనమల్లకుదురు మాజీ సర్పంచ్ భూక్య బిచ్చలి, టీడీపీ నాయకులు మహమ్మద్ ఆసిఫ్, టీడీపీ 31వ వార్డు అభ్యర్థి వేముల వెంకటేశ్వరరావు, 29వ వార్డు అభ్యర్థి సింగుదాసు మౌనిక, ఇంకా టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

●మంగళగిరిలో టీడీపీ జోరుగా ఎన్నికల ప్రచారం

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ ఎన్నికలలో కూటమి బలపరిచిన తెలుగుదేశం మున్సిపల్ మేయర్ అభ్యర్థి పేరం ఏడుకొండలతో పాటు 42 డివిజన్ (కాజాలో) తెలుగుదేశం అభ్యర్థి పల్లబోతుల శ్రీనివాసరావు, తాడేపల్లిలో 55వ డివిజన్‌లో పోటీ చేస్తున్నా కూటమి అభ్యర్థి కోక్కిలిగడ్డ సరళ దేవిలకు తమ పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాతర్ల రమేష్ ఓటర్లను కోరారు. కాజా, తాడేపల్లిలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కాజా గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుక్కమళ్ళ విక్రమ్ అలిమిల్లి కృష్ణ చౌదరి, తెలుగుదేశం పార్టీ బీసీసెల్ ఉపాధ్యక్షులు చాగంటిపాటి పూర్ణచంద్రరావు, అలిమిల్లి కృష్ణచౌదరి, పాతర్లరమేష్, చాగంటిపాటి పూర్ణచంద్రరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఏపీ సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూసలరవి, సింహాద్రి భాస్కర్‌రెడ్డి, మాణిక్యాల రవి, కోటేశ్వరరావు, పల్లపోతుల వెంకటేశ్వరరావు తదితరులు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

మచిలీపట్నం మున్సిపాలిటీని స్వచ్ఛతకు కేంద్రంగా మారుస్తాం



మచిలీపట్నం (చైతన్యరథం): మున్సిపాలిటీ పరిధిలో చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేలా చిత్తశుద్ధితో పని చేస్తున్నామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మచిలీపట్నం మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా సమకూర్చిన ఐదు విద్యుత్ వాహనాలను మేయర్ అబ్దుల్ అబీదాతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. తడి చెత్త మరియు పొడి చెత్తను శాస్త్రీయంగా సేకరించి, నగర పరిశుభ్రతను మరింత మెరుగుపరిచేలా మరింత చొరవ తీసుకుంటున్నామని తెలిపారు. పరిశుభ్రమైన, పర్యావరణ హితమైన మచిలీపట్నం నిర్మాణానికి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి అడుగు ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించేందుకు దోహదపడుతోంది. గత ఐదు సంవత్సరాలు మున్సిపాలిటీ పరిధిలో కనీసం చెత్త ఎత్తే పరిస్థితి కూడా లేదు. కానీ ఇప్పుడు చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాం. డంపింగ్ యార్డును తొలిగింపు పనులు వేగవంతం చేశాం. అదే సమయంలో చెత్తను రోడ్లపై ఎక్కడా వేయకుండా చూసుకుంటున్నాం. ప్రతి రోజు ఇళ్ల వద్ద నుండి చెత్త సేకరించి శాస్త్రీయంగా వేరు చేస్తున్నాం. అందులో భాగంగా కొత్త వాహనాలు సమకూర్చుకోవడంతో చెత్త సేకరణ మరింత వేగవంతం అవుతుంది. పర్యావరణాన్ని పరిరక్షించే చర్యల్లో భాగంగా విద్యుత్ వాహనాలు వినియోగించుకోవడం అభినందనీయమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వేగేశన, జూలకంటి



బాపట్ల (చైతన్యరథం): మున్సిపాల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 10,33,34వ వార్డులలో కూటమి అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డితో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, స్థానిక వార్డులలో పర్యటించారు. వార్డు కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఇంటింటికీ వెళ్తూ కూటమి మేనిఫెస్టోను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి కూటమి అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి వార్డుల కౌన్సిలర్ అభ్యర్థి, కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

హిందూ ఆలయాలు, భక్తుల విశ్వాసాలపై గొడ్డలి పార్టీ రాజకీయాలు

● అభయాంజనేయ స్వామి ఆలయ తరలింపు వ్యవహారంపై వైసీపీ దుష్ప్రచారం : మన్నవ మోహనకృష్ణ

గుంటూరు (చైతన్యరథం): తిరుపతి జిల్లా రేణిగుంట మండలం ఆంజనేయపురంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ తరలింపు వ్యవహారంపై వైసీపీ అధినేత జగన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు వాస్తవాలను వక్రీకరించేలా ఉన్నాయని, జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చేపట్టిన భూసేకరణ, ఆలయ తరలింపు ప్రక్రియను ఉద్దేశపూర్వకంగా ఆలయ విధ్వంసంగా చిత్రీకరిస్తూ హిందూ భక్తుల మనోభావాలను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని చూడటం సరికాదని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు.

2023లోనే భూసేకరణ ప్రక్రియ.. నేడు ఎందుకీ మొసలి కన్నీరు?


శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయానికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియ 2023లోనే ప్రారంభమైందని ప్రభుత్వ వివరణ స్పష్టం చేస్తోంది. జాతీయ రహదారి 716ను నాలుగు వరుసలుగా విస్తరించే పనుల్లో భాగంగా ఆలయ భూమిలో కొంత భాగాన్ని సేకరించారు. 2023 అక్టోబర్ 20న భూసేకరణ అవార్డు ప్రక్రియలో భాగంగా రూ.59,30,606 పరిహారాన్ని మంజూరు చేశారు. అయితే ఆనాడు జరిగిన ఈ ప్రక్రియపై ఇప్పుడు ప్రశ్నలు సంధిస్తున్న జగన్ రెడ్డి, అప్పటి పరిణామాలపై సమాధానం చెప్పాలి.

ఆగమ సంప్రదాయాలకు అనుగుణంగానే ఆలయ తరలింపు

స్థానికులు, గ్రామస్థులు, భక్తులు, అర్చకులు, దేవాదాయ శాఖ అధికారులతో చర్చించిన అనంతరం ఆలయాన్ని మరోచోట పునర్నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. వైదిక సంప్రదాయాల ప్రకారం ముందుగా బాలాలయాన్ని ఏర్పాటు చేసి, అనంతరం మూలవిరాట్‌ను శాస్త్రోక్తంగా తరలించడం జరిగిందన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి ప్రత్యామ్నాయ స్థలం, పరిహారం కేటాయింపు

ఆలయ భూమిలో సేకరించిన 10 సెంట్లకు పరిహారంగా మంజూరైన రూ.59.30 లక్షలను 2026 ఆగస్టు 1న ఆలయ ఈవో ఖాతాలో జమ చేసి, ఆలయం పేరుతోనే ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినట్లు ప్రభుత్వం తెలిపింది. అంతేకాకుండా కొత్త ఆలయ నిర్మాణం



కోసం సమీపంలో 50 సెంట్ల ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించినట్లు వెల్లడించింది.

ఆలయాల గురించి మాట్లాడే ముందు వైసీపీ తన గత పాలనను గుర్తు చేసుకోవాలి

తిరుమలలో వెయ్యికాళ్ల మండపం, కృష్ణా పుష్కరాల సమయంలో ఆలయాల తొలగింపు వంటి అంశాలపై గతంలోనూ వివాదాలు, విమర్శలు వచ్చాయి. వాటిపై వైసీపీ నాయకులు సమగ్ర వివరణ ఇవ్వకుండా నేడు ఆలయాల పరిరక్షణ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. హిందూ ధర్మం, సనాతన సంప్రదాయాలపై రాజకీయ ప్రకటనలు చేయడం కంటే ఆలయాల పరిరక్షణకు సంబంధించిన ప్రతి నిర్ణయంలో పారదర్శకత, భక్తుల విశ్వాసాలకు గౌరవం ఉండేలా చూడటం ముఖ్యం.

వైభవంగా ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ... పాల్గొన్న ఆలయ ఈవో



ఇంద్రకీలాద్రి (చైతన్యరథం): కార్తిక పౌర్ణమి సందర్భంగా ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ మంగళవారం ఉదయం ఘనంగా జరిగింది. ఘాట్ రోడ్డు ఎంట్రెన్స్ వద్ద గల శ్రీ కామధేను అమ్మవారి సన్నిధి నుంచి ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ వైభవంగా ప్రారంభమైంది. ముందుగా స్థానాచార్య వి. శివ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఘాట్ రోడ్ శ్రీ అమ్మవారి గుడి, కుమ్మరిపాలెం సెంటర్, విద్యాధరపురం, పాలప్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, బ్రాహ్మణవీధి నుంచి తిరిగి ఇంద్రకీలాద్రి వరకు గిరిప్రదక్షిణ కొనసాగింది. కళా ప్రదర్శనలు, మంగళవాయిద్యముల, వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ గిరి ప్రదక్షిణ కార్యక్రమం వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ఈవో శీనా నాయక్, ట్రస్ట్ బోర్డు సభ్యులు పద్మావతి ఠాకూర్, ముఖ్య అర్చకులు ఆర్. శ్రీనివాసశాస్త్రి, ఫెస్టివల్స్ సెక్షన్ ఏఈవో డాక్టర్ కే. గంగాధర్, సూపరింటెండెంట్ హేమ దుర్గాంబ, సీనియర్ అసిస్టెంట్ శిరీష, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఈవీఎం అయినా.. బ్యాలెట్ అయినా.. ప్రజల మద్దతు కూటమికే!

●కావలి అభివృద్ధే లక్ష్యం.. కూటమి అభ్యర్థులను గెలిపించాలి:ఎంపీ,ఎమ్మెల్యే,కూ టమి పిలుపు..

●బీసీలకు పెద్దపీట, గ్రామీణ ప్రగతే ధ్యేయంగా కూటమి పాలన

●ప్రజాస్వామ్యబద్ధంగా స్థానిక ఎన్నికలు.. పంచాయతీ పోరులోనూ కూటమిదే విజయం!

●సైకిల్, కమలం, గాజు గుర్తులపై ఓటేసి కావలి అభివృద్ధికి బాటలు వేయండి



కావలి (చైతన్యరథం): ఈవీఎం అయినా, బ్యాలెట్ అయినా ప్రజల సంపూర్ణ మద్దతు కూటమికే ఉంటుందని టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నాయకులు ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా కావలిలోని ఎస్సార్ స్పార్క్ హోటల్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కావలి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా బీజేపీ తరఫున పోటీ చేస్తున్న గుండ్లపల్లి భరత్ కుమార్‌తో పాటు మున్సిపాలిటీలోని 44 వార్డుల్లో కూటమి తరఫున బరిలోకి దిగుతున్న కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలి.

కావలి అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం:

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. కావలి పట్టణ సమగ్రాభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కూటమి అభ్యర్థులు ప్రజల ముందుకు వస్తున్నారని తెలిపారు. చైర్మన్ అభ్యర్థి గుండ్లపల్లి భరత్ కుమార్‌తో పాటు 44 వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను సైకిల్, కమలం, గాజు గుర్తులపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సంక్షేమం, సామాజిక న్యాయమే ధ్యేయం:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు. రెండున్నరేళ్ల కూటమి పాలనలో బడుగు, బలహీన వర్గాలకు గతంలో ఎన్నడూ లేని విధంగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించామన్నారు. వైసీపీ హయాంలో రాజకీయంగా నష్టపోయిన బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయగా, వైసీపీ నేతలు కోర్టుల ద్వారా అడ్డంకులు సృష్టించారని విమర్శించారు. అయినప్పటికీ, పార్టీ పరంగా బీసీలకు 40 శాతం మేర ప్రాధాన్యత ఇచ్చి సామాజిక న్యాయానికి బాటలు వేశామని స్పష్టం చేశారు. కార్పొరేషన్, నగర పంచాయతీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీలు చూపిన ఐక్యతనే రాబోయే పంచాయతీ ఎన్నికల్లోనూ కొనసాగిస్తామని కూటమి నాయకత్వం స్పష్టం చేసింది. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఒకే ప్రభుత్వం ఉంటే అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని పేర్కొంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన దౌర్జన్యాలకు భిన్నంగా, నేడు పూర్తి ప్రశాంతమైన, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపింది. 2024 ఎన్నికల తరహాలోనే స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులను ఆదరించి, ప్రతి గ్రామాన్ని ప్రగతి బాటలో నడిపించాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు కూటమి అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అల్లూరులో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో విస్తృత ఎన్నికల ప్రచారం

●మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు ప్రచారంలో పాల్గొన్న నెల్లూరు నగర కార్పొరేటర్లు, టీడీపీ నాయకులు



నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు అల్లూరు నగర పంచాయతీలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో విస్తృత ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అల్లూరులోని రాజులవారి వీధి, బలిజపాళెం, వినాయకనగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో నెల్లూరు నగర 65వ డివిజన్ కార్పొరేటర్ ధర్మవరం గణేష్ కుమార్, కార్పొరేటర్లు తిరుమలనాయుడు, కాయల తిరుపతి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రత్యేక బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా 7వవార్డు కూటమి అభ్యర్థి పొన్నపూడి సురేఖని, నగర పంచాయతీ చైర్మన్ అభ్యర్థి తోటకూర సునీల్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి నారా లోకేష్, రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. కేవలం రూ.5కే నాణ్యమైన భోజనం, ఉచిత టిడ్కో ఇళ్లు, రూ.4,000 నుంచి పింఛన్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని వివరించారు. మంత్రి పొంగూరు నారాయణ అల్లూరు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, నెల్లూరు నగరంలో చేపట్టిన అభివృద్ధి తరహాలోనే అల్లూరును కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. అల్లూరు అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.47 కోట్ల నిధులు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తంబి సుజన్, చెన్నారెడ్డి హనుమంతరావు, కల్వకుంట భాస్కర్, సిద్ధకళాచారి, కంచి కృష్ణ, సురేంద్ర సింగ్, శ్రీమంతుల అనిల్, వల్లిబోయిన మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

బుర్రిపాలెంలో కూటమి విజయదుందుబి... విజయోత్సవ సంబరాల్లో కూటమి నాయకులు



బుర్రిపాలెం (చైతన్యరథం): తెనాలి మండలం, బుర్రిపాలెం గ్రామంలో కూటమి అభ్యర్థులు ఏకగ్రీవ విజయాన్ని సాధించి విజయదుందుభి మోగించారు. గ్రామ సర్పంచ్‌గా కూటమి బలపరిచిన అభ్యర్థి జెట్టి భారతి ఏకగ్రీవంగా ఎన్నికవగా, ఉపసర్పంచ్‌గా పరుచూరి రాంబాబు నిలిచారు. గ్రామంలోని మొత్తం 12 వార్డులకు గాను తెలుగుదేశం పార్టీ 8 వార్డులను, జనసేన పార్టీ 3 వార్డులను కైవసం చేసుకోగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక వార్డును దక్కించుకుంది. ఈ ఫలితాలతో బుర్రిపాలెంలో కూటమి స్పష్టమైన ఆధిపత్యాన్ని చాటుకుంది. సర్పంచ్, ఉపసర్పంచ్‌తో పాటు అత్యధిక వార్డుల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకుంటూ విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు.

కూటమి ఐక్యతకు, నాయకత్వంపై ప్రజల్లో ఉన్న విశ్వాసానికి ఈ విజయం

నిదర్శనమని కూటమి శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు సమష్టిగా పనిచేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జెట్టి భారతి మాట్లాడుతూ... ఈ విజయం ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదంగా భావిస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, అలాగే గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి చంద్రశేఖర్ మద్దతుతో ఇంతటి విజయం సాధించగలిగామన్నారు. రాబోయే ఐదేళ్లు బుర్రిపాలెం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. అలాగే పరుచూరి రాంబాబు మాట్లాడుతూ... గ్రామ ప్రజల ఐక్యత కూటమి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకానికి ఈ ఏకగ్రీవమే ఒక ఉదాహరణ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి వినోద్, జనసేన మండల పార్టీ అధ్యక్షులు దివ్య మధుబాబు, పలువురు దళిత నాయకులు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో వ్యవహరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చర్చలు



వార్డు అభ్యర్థులు, ఆ వార్డు నాయకులతో సమావేశాలు నిర్వహించారు.

మార్కాపురం (చైతన్యరథం): మరికొద్ది రోజుల్లో జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో వ్యవహరించాల్సిన వ్యూహంపై నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చర్చించారు. పొదిలి నగర పంచాయతీ కూటమి చైర్మన్ అభ్యర్థి వరికుంట్ల అనిల్‌కుమార్‌తో కలిసి జోరు వానను సైతం లెక్కచేయక పొదిలి పట్టణంలోని అన్ని వార్డుల్లో కూటమి

అల్లూరులో కూటమి జోరు.... అండగా నిలవండి

●అభివృద్ధి పథంలో అల్లూరును నడిపిస్తా: మంత్రి నారాయణ



అల్లూరు (చైతన్యరథం): అల్లూరు నగర పంచాయతీ ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ భారీ ర్యాలీ నిర్వహించారు. కూటమి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్ షోకు మద్దతు తెలిపారు. చైర్మన్ అభ్యర్థి తోటకూర సునీల్ కుమార్‌తో పాటు కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు. 2024 ఎన్నికల కంటే ప్రస్తుతం ప్రజాదరణ మరింత పెరిగిందని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. దివాలా తీసిన రాష్ట్రాన్ని కేంద్రం సహకారంతో తిరిగి గాడిలో పెట్టిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల అభివృద్ధికి రూ.50 వేల కోట్ల నిధులు కేటాయించడం శుభపరిణామమన్నారు. నెల్లూరు జిల్లాలో గూడూరు, కావలి, అల్లూరు ఎన్నికల్లో కూటమి తన సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. అల్లూరు ప్రజలు ఆశీర్వదిస్తే నగర పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించి చూపిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అత్యధిక మెజారిటీతో గెలిపించండి... అన్నివిధాల అభివృద్ధి చేస్తాం



కలసపాడు (చైతన్యరథం): అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే గ్రామపంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని వైయస్సార్ కడప జిల్లా కలసపాడు పంచాయతీ తెదేపా మద్దతు సర్పంచ్ అభ్యర్థి గోపవరపు తిరుపతిరెడ్డి తెలిపారు. తెదేపా మండల అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా, కులమతాలకు పార్టీలకు అతీతంగా పనిచేస్తానన్నారు. వృత్తి కాంట్రాక్టర్ అయినా ఎప్పటికీ ప్రజల మధ్యలోనే ఉంటానని తెలిపారు. తనపై పోటీ చేసిన ప్రత్యర్థి.. సేవ పేరుతో విద్యను వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

'తిండి, గుడ్డ, నీడ వంటి ప్రాథమిక అవసరాలతో పాటు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి పేదరికం నుంచి విముక్తి చేయడం' టీడీపీ ముఖ్య సిద్ధాంతం.

సొంత చెల్లెలి కూతురు పెళ్లి జరగకుండా అడ్డుకున్న వ్యక్తి జగన్

●మహిళల అభ్యున్నతికి పాటుపడుతున్న నాయకుడు చంద్రబాబు

●సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

●రాచానపల్లి, సోమలదొడ్డి, అక్కంపల్లి పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం

●సర్పంచ్ అభ్యర్థులు మన వారు కాకపోతే అభివృద్ధికి అవకాశం ఉండదు



రాప్తాడు (చైతన్యరథం): మహిళల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అయితే.. తన సొంత చెల్లెలి కూతురు పెళ్లి కూడా జరగకుండా అడ్డుకున్న వ్యక్తి జగన్ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వ పరిపాలన ఏ విధంగా ఉంది, గత పాలకుల తీరు ఎలా ఉందనే విషయాన్ని మహిళలంతా ఒక్కసారి ఆలోచించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. మంగళవారం అనంతపురం రూరల్ మండలంలోని సోమలదొడ్డి, రాచానపల్లి, అక్కంపల్లి పంచాయతీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాచానపల్లి పంచాయతీ, సిండికేట్ నగర్లోని స్థానిక రామాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సునీత ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఇంటింటా ప్రచారంతో పాటు రోడ్ షో కూడా నిర్వహించారు. రాచానపల్లి పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బిల్లా నాగరాజు యాదవ్ 'కత్తెర' గుర్తుతో పాటు పోటీలో ఉన్న 14 వార్డు మెంబర్ల గుర్తులకు, అక్కంపల్లి పంచాయతీ సదాశివ కాలనీలో స్థానిక సర్పంచ్ అభ్యర్థి ఆంజన్ రెడ్డి 'ఉంగరం' గుర్తుతో పాటు పోటీలో ఉన్న 12 వార్డు మెంబర్ల గుర్తులకు, అలాగే సోమలదొడ్డి గ్రామంలో కలిమిశెట్టి శ్రీనివాసులు 'కత్తెర' గుర్తుతో పాటు పోటీలో ఉన్న 8 వార్డు మెంబర్ల గుర్తులకు ప్రజలంతా తమ విలువైన ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఏమాత్రం సహకరించలేదని మండిపడ్డారు. గత సర్పంచ్ ఎన్నికల్లో వైసీపీ నేతలు దౌర్జన్యాలకు పాల్పడి, కౌంటింగ్ సమయంలో లైట్లు ఆర్పేసి మరీ అన్యాయంగా మన అభ్యర్థి ఓడిపోయినట్లు ప్రకటించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు అన్యాయానికి గురైన కలిమిశెట్టి శ్రీనివాసులునే ఇప్పుడు మళ్లీ అభ్యర్థిగా నిలబెట్టామని, చిన్న చిన్న విభేదాలను పక్కనపెట్టి ఆయనను కత్తెర గుర్తుపై గెలిపించాలని కోరారు. తాను ఎప్పుడు వచ్చినా సోమలదొడ్డి ప్రజలు ఆత్మీయ స్వాగతం పలుకుతారని, గతంలో గ్రామంలో అభివృద్ధి పనులు చేయడంతో పాటు యువతకు ఉద్యోగాలు కూడా కల్పించామని గుర్తుచేశారు. ఇప్పుడు మన సర్పంచ్ గెలిస్తే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వద్ద నుంచి మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని అందిస్తున్నామని తెలిపారు.

పంచాయతీలో ఇద్దరు ఎంపీటీసీలను గెలిపించినందుకు ధన్యవాదాలు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆశీస్సులతో పాటు ప్రజలందరి దీవెనలతో పరిటాల శ్రీరామ్ జడ్పీ చైర్మన్ అయ్యారని గుర్తుచేశారు. రాచానపల్లి పంచాయతీలో ఇద్దరు ఎంపీటీసీలను గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపిన సునీత.. సర్పంచ్ మనవాళ్లు లేకపోతే చిన్న చిన్న సంతకాల కోసం కూడా వాళ్ల చుట్టూ తిరగాల్సి వస్తుందని, పనులు జరగవని అన్నారు. పార్టీ నాయకులపైనే గెలుపు బాధ్యత ఉందని, పార్టీ మద్దతుదారుల కోసమే పనిచేయకపోతే పార్టీకి ద్రోహం చేసిన వారవుతారని హెచ్చరించారు. రాచానపల్లి పంచాయతీలో ఉన్న తాగునీటి సమస్యను తాను స్వయంగా తీరుస్తానని హామీ ఇచ్చారు. ఓటర్లు ఎక్కడ ఉన్నా ఉదయాన్నే వారిని తీసుకువచ్చి ఓటు వేయించే బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో అనంతపురం రూరల్ మండల టీడీపీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, అభ్యర్థులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

●40ఏళ్ల రాజకీయమంటారు.. రాజీవ్ కాలనీకి హైస్కూల్ కూడా తేలేకపోయారు

●రాజీవ్ కాలనీ, అనంతపురం రూరల్ పంచాయతీల్లో ముమ్మరంగా ప్రచారం

●కాలనీల్లో సమస్యలపై స్పష్టమైన హామీ ఇచ్చి ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం (చైతన్యరథం): 40ఏళ్ల రాజకీయం అని చెప్పుకునే వారు అనంతపురంకు అతి సమీపంలో ఉన్న రాజీవ్ కాలనీ పంచాయతీకి కనీసం హైస్కూల్ కూడా తీసుకుని రాలేకపోయారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మంగళవారం సాయంత్రం అనంతపురం రూరల్, రాజీవ్ కాలనీల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవితో కలిసి పాల్గొని కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఓట్లు అభ్యర్థించారు. మధ్యాహ్నం రాజీవ్ కాలనీలోని రాముల గుడి వద్ద నుంచి, అనంతరం అనంతపురం రూరల్ పంచాయతీ పరిధిలోని టీవీ టవర్ సమీపంలోని లెనిన్ నగర్, రామకృష్ణ కాలనీలలో భారీ ర్యాలీలు, రోడ్ షోలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. ఈ సందర్భంగా రాజీవ్ కాలనీ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి అవుకు హరి 'మంచం' గుర్తుకు, అనంతపురం రూరల్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి హరిత 'క్యారెట్' గుర్తుకు, అలాగే రుద్రంపేట పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి హరిప్రసాద్ బుట్ట గుర్తుతో పాటు కూటమి బలపరిచిన వార్డు మెంబర్లందరికీ ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాజీవ్ కాలనీలో నిర్వహించిన ప్రచారసభలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.... గత 30-40 ఏళ్ల నుంచి ఇక్కడ సర్పంచ్‌లు, ఎంపీటీసీలుగా వాళ్లే ఉన్నా కానీ కాలనీకి కనీసం ఒక్క హైస్కూల్ కూడా తీసుకురాలేకపోయారన్నారు. ఇన్నేళ్లలో వాళ్లు ఇంకేం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. రాజీవ్ కాలనీతో పాటు కొన్ని కాలనీల్లో విద్యార్థులు కేవలం 7వ తరగతి వరకే చదువుకునే పరిస్థితి ఉండేదని.. తాము వచ్చాక నియోజకవర్గంలోని ఆరు స్కూళ్లను 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు అప్‌గ్రేడ్ చేయించామని గుర్తుచేశారు. రానున్న రోజుల్లో రాజీవ్ కాలనీకి హైస్కూల్ తీసుకొచ్చే బాధ్యత తాను తీసుకుంటానని స్పష్టమైన హామీ ఇచ్చారు.

కాలనీలోని మౌలిక వసతులు, రక్షణ అంశాలపై స్పందిస్తూ ప్రియాంక నగర్ నుంచి రామయ్య కాలనీ వరకు ప్రమాదకరంగా కాలువ ఉందన్నారు. ఆడుకునే చిన్నపిల్లలు ఎవరైనా అందులో పడతారేమోనని భయంగా ఉందన్నారు. అన్ని నగరాల్లోకాలువల చుట్టూ ఫెన్సింగ్ ఉందని, ఇక్కడ మాత్రం లేదని.. పిల్లల ప్రాణాలకు రక్షణ కల్పించేందుకు ఆ కాలువ చుట్టూ ఫెన్సింగ్ వేయించే బాధ్యతను తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. అలాగే పొట్టిశ్రీరాములు కాలనీలో 2.50 కోట్లతో విద్యుత్ లైనింగ్ మారుస్తామని, ఇక్కడి నుంచి గుత్తి రోడ్డుకు కలిపే విధంగా 100 ఫీట్ల రోడ్డు వేస్తామని ప్రకటించారు. రాజీవ్ కాలనీలో రామాలయ నిర్మాణం కోసం పంచాయతీ అంతా కలిసి ఒక స్థలాన్ని అనుకున్నారని, ఆ ఆలయ నిర్మాణానికి టీటీడీ ద్వారా రూ.20 లక్షలు మంజూరు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, అభ్యర్థులు మరియు కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఈవీఎంలైనా, బ్యాలెట్ లైనా గెలుపు కూటమిదే : ఎమ్మెల్యే నసీర్

● రాష్ట్రంలో వైసీపీ అడ్రస్ గల్లంతే.. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా మార్చడమే ధ్యేయం



గుంటూరు (చైతన్యరథం): ఇది డబుల్ ఇంజన్ సర్కారు కాదని.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో కూడి ట్రిపుల్ ఇంజన్ సర్కార్ అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. మంగళవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రావుతో కలిసి ఎమ్మెల్యే నసీర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు బాగా బుద్ధి చెప్పారని చెప్పారు. గతంలో ఈవీఎంలపై తమ ఓటమి నెపాన్ని నెట్టిన వైసీపీ.. ఇప్పుడు బ్యాలెట్ పోరులోనూ బొక్కా బోర్లా పడిందని తెలిపారు. ఇప్పుడు ఫలితాలను చూసి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. సోషల్ ఇంజినీరింగ్ పేరిట జగన్ హయాంలో బీసీల రిజర్వేషన్‌ను 24 శాతానికి తగ్గించి 16,800 మందికి రాజ్యాంగ పదవులు రాకుండా అడ్డుకున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని చెప్పారు. కోర్టులో బీసీల రిజర్వేషన్లపై అడ్డంకులు ఎదురైనప్పటికీ టీడీపీ 34 శాతం అభ్యర్థులకు టికెట్లు ఇచ్చిందనన్నారు. అదే సమయంలో విద్యావంతులతోపాటు మహిళలకు 50 శాతం టికెట్లు అందించి గౌరవించినట్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లోనూ గ్రామీణ ప్రజలు కూటమికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలను సైతం అధిగమించి ప్రజలకు మంచి చేస్తున్నారని చెప్పారు. ఎల్ నినోతోపాటు రెండు తుఫాన్ల సమయంలోనూ ప్రజలకు కూటమి అండగా నిలిచిందన్నారు. ఐక్యతకు మారుపేరు కూటమి నాయకత్వమని, అందుకే ప్రత్యర్థి పార్టీ రాష్ట్రంలో అడ్రస్ గల్లంతు అవుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కేవలం అక్షర క్రమంలోనే కాదు.. అభివృద్ధిలోనూ నంబర్ వన్ స్థానంలో నిలవబోతోందని, రాష్ట్రానికి స్వర్ణయుగం రాబోతోందని చెప్పారు. జగన్ అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని, అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజల ఛీకొట్టారని అన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అమరావతి రాజధాని నిర్మాణం నుంచి పోలవరం ప్రాజెక్టు వరకు పరుగులు తీస్తున్నాయని తెలిపారు. యువత భవితను బంగారుమయం చేసేందుకుగాను రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొస్తున్నారని చెప్పారు.

వైసీపీకి ఉపాధి హామీపై మాట్లాడే నైతిక హక్కు ఉందా?

నెల్లూరు (చైతన్యరథం): గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉపాధిహామీని నిర్లక్ష్యం చేసి.. అవినీతికి అడ్డాగా మార్చుకున్నారంటూ ఆ పార్టీ నేతలపై నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మండిపడ్డారు. నేడు వైసీపీ అనుకూల మీడియా సాక్షి పేపర్లో కపట ప్రేమ చూపిస్తూ వార్తలు... విడ్డూరం కాదూ? అంటూ వ్యంగ్యంగా అన్నారు. మంగళవారం రాజధాని అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్ల జగన్ పాలనలో రూ.500 కోట్లు ఉపాధి కూలీలకు బకాయిలు పెట్టారని గుర్తు చేశారు. గత ఐదేళ్ల పాలనలో 20 లక్షల జాబ్ కార్డులు తోలగించడం ద్వారా పేదల పొట్టకొట్టారని విమర్శించారు. జాతీయ స్థాయిలో జాబ్‌కార్డుల తొలగింపు 11 శాతం ఉంటే.. ఏపీలో 24.6 శాతం తొలగించారని వివరించారు. నేడు ఉపాధి హామీపై మాట్లాడే నైతిక హక్కు ఉందా? అంటూ ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌ను ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదేళ్లలో కూలీలు రూ.5 వేల కోట్ల వేతనాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో నరేగా నిధుల దుర్వినియోగంలో ఏపీ మొదటి స్థానంలో ఉందని గుర్తు చేశారు. వైసీపీ పాలనలో దొంగ మస్టర్ల ద్వారా రూ.1,300 కోట్లు స్వాహా చేశారని చెప్పారు. నేడు ఉపాధి కూలీల సంక్షేమంపై మొసలి కన్నీరు కారుస్తున్నారంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నిప్పులు చెరిగారు.

రాజమండ్రి మరింత అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలి

రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాజమహేంద్రవరం నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలంటే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజమండ్రి రూరల్ 17వ డివిజన్‌లో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కూటమి నాయకులతో కలిసి దేవినేని ఉమా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ అభ్యర్థి రేలంగి రాణి శ్రీదేవి, 17వ డివిజన్ కూటమి అభ్యర్థి కందుకూరి మనోజ్ బాబులను గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి ప్రజలను అభ్యర్థించారు. కూటమి ప్రభుత్వం నగరాల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. పారిశుధ్య నిర్వహణ, సురక్షిత తాగునీటి సరఫరా, మెరుగైన రహదారులు, సమర్థవంతమైన డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌలిక వసతులను అభివృద్ధి చేయడానికి కూటమి అభ్యర్థుల విజయంతో మరింత అవకాశం కలుగుతుందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం నిరంతరం కొనసాగాలంటే కూటమికి ప్రజల మద్దతు అవసరమని రాజమండ్రి నగర భవిష్యత్తు కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలని దేవినేని ఉమా ప్రజలకు పిలుపునిచ్చారు.



ఆహ్లాదం... ఆధ్యాత్మికం

దుబాయ్‌లో పద్మశాలీల కార్తీక సందడి



దుబాయ్: ఎల్లలు దాటినా తమ సంస్కృతి, ఆచారాల పట్ల పద్మశాలీలకు ఉన్న అభిరుచి కార్తీక మాసం సందర్భంగా దుబాయ్‌లో జరిగిన వనభోజనాలలో ప్రతిబింబించింది. దుబాయ్ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకతో నిత్య యాంత్రిక జీవనంలో నిమగ్నమై ఉండే దుబాయ్ నగర పద్మశాలీల్లో ఆధ్యాత్మికత, ఆత్మీయత వెల్లివిరిశాయి. ఈ కార్యక్రమం కేవలం ఒక సంప్రదాయంగానే కాకుండా, సభ్యుల మధ్య ఆత్మీయత, ఐకమత్యాన్ని చాటిచెప్పింది. 'ఆకాశంలో సగం.. వనంలో మొత్తం తామంటూ' ఆడపడుచులు కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. యోగిత గాలిపెల్లి, దీపిక అలిగేటి, జయ బద్దూరి, లక్ష్మి గుంటుక, అనూజ అనుమల్ల వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్దేశించారు. వివిధ రకాల ఆటల పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలతో చిన్నారులు, పెద్దలు సందడి చేశారు. బాల బాలికల ఆటల పోటీలను స్థానిక మెట్రోపాలిటన్ ఇండియన్ ఇంటర్నే షనల్ స్కూల్లో చదువుతున్న నందిని ఏలిగేటి అనే బాలిక రసవత్తరంగా నిర్వహించింది. భార్యాభర్తలు కలిసి 'కపుల్ గేమ్స్'గా ఆడిన వివిధ పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమ నిర్వహణను పద్మశాలీ సంఘం నాయకులు సదానందం, లక్ష్మీనారాయణ, జగదీష్, సుధాకర్, అశోక్, శ్రీనివాస్ సమన్వయం చేశారు.





కౌలాలంపూర్‌లో 'బామ్' ఆధ్వర్యంలో

దీపావళి-దసరా ఉత్సవ్

1,300 మందికి పైగా ప్రవాస భారతీయులు హాజరు... ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

కౌలాలంపూర్: మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో భారతీయ అసోసియేషన్ ఆఫ్ మలేసియా (బామ్) ఆధ్వర్యంలో 'బామ్ దీపావళి-దసరా ఉత్సవ్ 2026' ఘనంగా జరిగింది. బ్రిక్‌ఫీల్డ్స్ ప్రాంతంలోని టానియా గ్రాండ్ హాల్లో జరిగిన వేడుకకు కౌలాలంపూర్‌లోని భారత హైకమిషన్ ప్రథమ కార్యదర్శి రాజేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దాదాపు 1,300 మందికి పైగా భారతీయులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

శాస్త్రీయ నృత్యంతో ప్రారంభమైన సాంస్కృతిక ప్రదర్శనల్లో సైబర్ జయలోని భక్తి గురుకులం చిన్నారుల భజనలు, మహారాష్ట్ర లేజీమ్ నృత్యం, మార్వాడీ నృత్యం ప్రేక్షకులను అలరించాయి. 'డ్యాన్సింగ్ దివస్' బృందం వివాహ వేడుకను నృత్య రూపంలో ప్రదర్శించగా మహిళల ఫ్యూజన్ నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రదర్శనల అనంతరం కళాకారులకు 'బామ్' కమిటీ జ్ఞాపికలు అందజేసింది. ఈ సందర్భంగా 'బామ్' ప్రధాన కార్యదర్శి రవితేజ శ్రీదాస్యం మాట్లాడుతూ... వివిధ ప్రాంతాలకు చెందిన భారతీయ కుటుంబాలు ఒకచోట చేరి మన సంస్కృతిని, పండుగలను కలిసి జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వేడుక విజయవంతానికి కృషి చేసిన కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు, కళాకారులు, ప్రాయోజకులు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి ప్రీమియం స్పాన్సర్‌గా జీఆర్‌పీసీ మలేసియా, సహ స్పాన్సర్లుగా డీఎస్ఎస్ సొల్యూషన్స్, మేపుల్‌ట్రీ సొల్యూషన్స్, స్ప్రౌట్ ఎడ్యుకేషనల్ అకాడమీ, ఎరుడైట్ స్కూల్స్, ఐడియాలాజిక్ టెక్నాలజీస్, కేవీటీ జ్యువెలర్స్, ఎస్ఎస్ టూర్స్ అండ్ ట్రావెల్స్, మద్రాస్ బేకరీ వ్యవహరించాయి. జాబిల్లి రెస్టారెంట్, మై బిర్యానీ హౌస్, వైట్‌ఫిన్స్ మై 81, శుద్ధవిలాస్, శ్రీరుచి రెస్టారెంట్ విందు ప్రాయోజకులుగా నిలిచాయి. వేడుకలో అధ్యక్షుడు చోప్పరి సత్య, ఉపాధ్యక్షుడు భాను ముత్తినేని, ప్రధాన కార్యదర్శి రవితేజ శ్రీదాస్యం, కోశాధికారి రుద్రాక్షల సునీల్‌కుమార్, సంయుక్త కోశాధికారి గజ్జడ శ్రీకాంత్, యువజన విభాగ నాయకుడు రుద్రాక్షల రవికిరణ్ కుమార్, మహిళా సాధికారత విభాగ నాయకురాలు గీత హజారే, కార్యవర్గ సభ్యులు చోప్పరి నవీన్, అపర్ణ ఉగంధర్, సాయిచరణి కొండ, రహిత, సోప్పరి రాజేష్, సురేఖ, ఆశ, రామ్, భార్గవ్, సింధూర, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

'బామ్ టాలెంట్ షోకేస్'కు 29 ఎంట్రీలు రాగా తొలి ఐదు స్థానాల్లో నిలిచిన వారిని వేదికపై సత్కరించారు. 'మిస్టరీ బాక్స్', 'లక్కీ సీట్' కార్యక్రమాల్లో ప్రేక్షకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కుటుంబాలన్నీ కలిసి పండుగ విందును ఆస్వాదించారు. చివరగా మహారాష్ట్ర డోలు మోతకు చిన్నారులు, పెద్దలు కలిసి దాండియా ఆడటంతో ఉత్సవం సందడిగా ముగిసింది.





దుబాయ్‌లో కనుల పండువగా

తెలుగు చార్టర్డ్ అకౌంటెంట్ల కార్తీక వన భోజనాలు

దుబాయ్ (యూఏఈ): మహాభారతంలో నారద మహర్షి కాలం నుంచి నేటి ఆధునిక యుగం వరకు ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులను నిరంతరం పర్యవేక్షిస్తూ కచ్చితమైన లెక్కలతో వ్యవస్థలను నడిపించడంలో చార్టర్డ్ అకౌంటెంట్ల (సీఏ) పాత్ర అత్యంత కీలకమైనది. సరళీకృత దుబాయ్ మహా నగర ఆర్థిక వ్యవస్థలో తెలుగు ప్రవాస చార్టర్డ్ అకౌంటెంట్లు తమ ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు. నిత్యం అంకెలు, ఆడిటింగ్ లెక్కల్లో తలమునకలయ్యే వీరంతా ఒక్కరోజు పని ఒత్తిడికి విరామం ప్రకటించి పచ్చని ప్రకృతి ఒడిలో ఉల్లాసంగా గడిపారు. దుబాయ్‌లోని తెలుగు చార్టర్డ్ అకౌంటెంట్ల సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన 'కార్తీక మాస వన భోజనాల' వేడుక ఆధ్యాత్మికత, ఆత్మీయత, వినోదాల కలబోతగా సాగింది. దేవతా వనాల మధ్య వేద మంత్రోచ్ఛారణలు, దీపారాధనలతో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. దీనికి తెలుగువారి ఆత్మీయ పలకరింపులు, సందడి తోడవడంతో ఆ ప్రాంగణమంతా పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ వేడుకకు దుబాయ్‌లోని భారత కాన్సుల్ జనరల్ ఇ.విష్ణువర్ధన్ రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరై సభ్యులతో కలిసి ఆత్మీయంగా గడపడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దుబాయ్‌తో పాటు ఇతర ఎమిరేట్లలో స్థిరపడిన అనేక మంది తెలుగు సీఏలు కుటుంబ సమేతంగా తరలివచ్చి ఆటపాటలు, విందు భోజనాలతో రోజంతా ఉత్సాహంగా గడిపారు. హనుమత్ కుమార్, గోపి ఆరె, సురేంద్రనాయుడు, బలరాం ఉచ్చిడి, శ్రీనివాసరావు ఎడరా, శ్రీనివాసరావు చెరుకూరి, రామకృష్ణ సుబ్రమణ్యం, జయకృష్ణ పత్తిపాటి, వెంకట్ తదితరులు సమన్వయకర్తలుగా వ్యవహరించి కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రత్యేక కృషి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.





అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

ప్రవాస భారతీయుడి దుర్మరణం

వాషింగ్టన్/బెంటన్‌విల్లే: అమెరికాలోని ఆర్కాన్సాస్ రాష్ట్రంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో అశోక్ సోమసుందరం (39) అనే ప్రవాస భారతీయుడు (ఎన్నారై) ప్రాణాలు కోల్పోయారు. బెంటన్‌విల్లే నగరంలోని ఎస్‌డబ్ల్యూ 14వ స్ట్రీట్, టన్‌బ్రిడ్జ్ డ్రైవ్ కూడలి వద్ద ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ప్రమాదంలో అశోక్‌తో పాటు కారులో ప్రయాణిస్తున్న ఆయన ఇద్దరు పిల్లలు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం... జేవియర్ ఎడ్గార్డో రేయెస్ ఒరెల్లానా (22) అనే యువకుడు అత్యంత వేగంతో కారు నడుపుతూ రెడ్ సిగ్నల్ జంప్ చేశాడు. ఎదురుగా వస్తున్న మరో వాహనాన్ని ఢీకొట్టగా ఆ వాహనం అదుపుతప్పి అశోక్ సోమసుందరం కారును బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు అశోక్ కారు పక్కనే ఉన్న ఎలక్ట్రిక్ బైక్‌ను సైతం ఢీకొట్టడంతో జాకబ్ స్టాలీ (39) అనే మరో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన అశోక్‌ను రోజర్స్‌లోని మెర్సీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. కారులో ఉన్న అశోక్ తొమ్మిదేళ్ల కుమార్తెకు తీవ్ర గాయాలు కావడంతో ప్రస్తుతం ఆసుపత్రిలోని ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. నాలుగేళ్ల కుమారుడికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదానికి కారణమైన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. భర్తను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఆసుపత్రిలో కుమార్తె వద్ద ఉన్న అశోక్ భార్యకు స్థానిక ప్రవాస భారతీయులు అండగా నిలిచారు. అశోక్ అంత్యక్రియలు, చిన్నారి వైద్య ఖర్చులు, కుటుంబ ఆర్థిక అవసరాల కోసం 'నార్త్ వెస్ట్ ఆర్కాన్సాస్ ఇండియన్ కమ్యూనిటీ' ఆధ్వర్యంలో 'గో ఫండ్ మీ' ద్వారా ఆన్‌లైన్‌లో విరాళాలు సేకరిస్తున్నారు. ఇప్పటికే వేలాది మంది దాతలు స్పందించి సుమారు 3 లక్షల డాలర్లకు పైగా విరాళాలు అందించారు.



బీజేపీ అకాలీదళ్ పొత్తు పునరావృత్తం

అకాలీ అధినేతలకు స్వయంగా ఫోను చేసి ఆహ్వానించిన ప్రధాని నరేంద్ర మోదీ





2027 పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆ రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు చోటుచేసుకుంటోంది. ఆరేళ్ల క్రితం విడిపోయిన పాత మిత్రపక్షాలు భారతీయ జనతా పార్టీ, శిరోమణి అకాలీదళ్ మళ్లీ చేతులు కలిపేందుకు సిద్ధమయ్యాయి. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఇరు పార్టీలు తమ పొత్తును అధికారికంగా ప్రకటన చేస్తారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్, శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో ఈ పొత్తుపై మాట్లాడతారు.

గురునానక్ దేవ్ 556వ ప్రకాష్ పురబ్ (జయంతి) పర్వదినం రోజునే ఈ ప్రకటన వెలువడుతుండటం విశేషం. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు పంజాబ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కేవల్ సింగ్ ధిల్లాన్, మాజీ అధ్యక్షులు సునీల్ జాఖర్, అశ్వని కుమార్ సహా సీనియర్ అకాలీదళ్ నేత బల్దేవ్ సింగ్ భుందర్ ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారు. దాదాపు 24 ఏళ్ల పాటు కలిసి ప్రయాణించిన ఈ రెండు పార్టీలు, కేంద్రం తీసుకొచ్చిన మూడు సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతుల ఆందోళనలు ఉధృతమైన నేపథ్యంలో 2020 సెప్టెంబర్‌లో విడిపోయాయి. ఆ సమయంలో అకాలీదళ్ ఎన్డీయే కూటమి నుంచి బయటకు రాగా, హర్‌సిమ్రత్ కౌర్ బాదల్ తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేశారు. గత కొద్ది నెలలుగా ఇరు పార్టీల మధ్య మళ్లీ సయోధ్య కుదిరే ప్రయత్నాలు జరిగాయి. ఇటీవల సుఖ్‌బీర్ సింగ్ బాదల్ ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ కావడం, పంజాబ్‌లో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడుతుందని అమిత్ షా సంకేతాలు ఇవ్వడంతో ఈ పొత్తు ఖరారైంది. 2022 ఎన్నికల అనుభవం: 117 స్థానాలున్న పంజాబ్ అసెంబ్లీకి 2022లో జరిగిన ఎన్నికల్లో ఇరు పార్టీలు విడివిడిగా పోటీ చేసి ఘోర పరాజయం పాలయ్యాయి (అకాలీదళ్ 3 సీట్లు, బీజేపీ కేవలం 2 సీట్లు మాత్రమే గెలుచుకున్నాయి). ఈసారి పొత్తులో భాగంగా బీజేపీ గతంలో కంటే ఎక్కువ సీట్లలో పోటీ చేయాలని భావిస్తోంది. మరోవైపు, గ్రామీణ, పంథిక్ (సిక్కు) నియోజకవర్గాల్లో తన సంప్రదాయ ఓటు బ్యాంకును తిరిగి నిలుపుకోవడంపై అకాలీదళ్ దృష్టి సారించింది. బీజేపీ, అకాలీదళ్ కలయికతో 2027 పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార ఆమ్ ఆద్మీ, కాంగ్రెస్ పార్టీల ఎన్నికల వ్యూహాలపై గట్టి ప్రభావం పడే అవకాశం ఉంది. మరోవైపు, ఈ పొత్తుపై విపక్ష పార్టీలు మండిపడుతున్నాయి.

ఐక్యతకు ప్రతీక : అమిత్ షా

ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఫోన్ చేసి అకాలీదళ్‌ను ఎన్డీఏలోకి ఆహ్వానించారని అమిత్ షా వెల్లడించారు. గురునానక్ దేవ్ జయంతి పర్వదినం రోజున ఎన్డీఏను విస్తరించడం ఆనందంగా ఉందని, ఈ పొత్తు కేవలం రాజకీయ కలయిక మాత్రమే కాదని హిందూ, సిక్కుల ఐక్యతకు, సోదరభావానికి ఒక గొప్ప సంకేతమని ఆయన అభివర్ణించారు. ఇకపై శిరోమణి అకాలీదళ్ ఎన్డీఏలో అధికారిక భాగస్వామిగా ఉంటుందని, రాబోయే పంజాబ్ ఎన్నికల్లో బీజేపీ, అకాలీదళ్ కలిసి పోటీ చేస్తాయని ప్రకటించారు. పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆ రాష్ట్ర రాజకీయాల్లో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. ఆరేళ్ల విరామం తర్వాత శిరోమణి అకాలీదళ్ మళ్లీ ఎన్డీఏ కూటమిలోకి అధికారికంగా అడుగుపెట్టింది. మంగళవారం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో అకాలీదళ్ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌కు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఘనస్వాగతం పలికారు.



భారత్ భద్రతకు మరింత ప్రాధాన్యత

దేశ భద్రతకు భారత సైన్యం అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది. దేశ రక్షణకు అవసరమైన అన్ని రకాల చర్యలను ఎప్పటికప్పుడు చేపడుతుంది. ఇందులో భాగంగా తాజాగా సైనికులు తమ మొబైల్ ఫోన్లలో వినియోగించే యాప్‌ల విషయంలో కఠిన నిబంధనలు విధించింది. ఫేస్‌బుక్, స్నాప్‌చాట్, హింజ్, పబ్‌జీ వంటి ప్రముఖ యాప్‌లతో పాటు పలు సోషల్ మీడియా, డేటింగ్, గేమింగ్ యాప్‌ల వినియోగంపై ఆంక్షలు విధించింది. మొత్తం 87 రకాల మొబైల్ అప్లికేషన్లను ఉపయోగించకూడదని సైనికులు, అధికారులు సహా సిబ్బందికి ఆదేశాలు జారీ చేసింది. ఈ యాప్‌ల ద్వారా దేశ విద్రోహశక్తులు సైనికులను లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉందని భారత సైన్యం భావిస్తోంది. వారి వ్యక్తిగత సమాచారం, లొకేషన్ వివరాలు, విధులకు సంబంధించిన కీలక వివరాలను సేకరించి ప్రమాదం ఉందని అనుమానిస్తోంది. అలాగే, ఆ సమాచారాన్ని దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తోంది. సైనికులు నెట్టింట షేర్ చేసే ఫొటోలు, వీడియోలు, వ్యక్తిగత వివరాలు దేశ భద్రతకు ముప్పుగా మారే అవకాశం ఉందని భావిస్తోంది. ఈ సమాచారాన్ని శత్రు దేశాల నిఘా సంస్థలు తమకు అనుకూలంగా ఉపయోగించుకునే ప్రమాదం ఉన్నందున భారత సైన్యం అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. అలాగే, సైనికులు హనీట్రాప్, సైబర్ దాడుల బారిన పడకుండా ఈ చర్యలు చేపట్టింది. కాగా, సోషల్ మీడియా వినియోగానికి సంబంధించి భారత సైన్యం ఎప్పటికప్పుడు మార్గదర్శకాలను సవరిస్తూ వస్తోంది. గతంలోనూ కొన్ని సోషల్ మీడియా వేదికల్లో సమాచారాన్ని వీక్షించేందుకు మాత్రమే అనుమతించింది. అక్కడ పోస్టులు పెట్టడం, కామెంట్లు చేయడం, సందేశాలు పంపడం వంటి కార్యకలాపాలపై పరిమితులు విధించింది. సైనికుల వ్యక్తిగత ఆన్‌లైన్ కార్యకలాపాల కంటే దేశ భద్రతకే అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ ఈ నిబంధనలను అమలు చేస్తోంది. కాగా, తాజా ఆంక్షల జాబితాలో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్, పబ్‌జీ, క్లాష్ ఆఫ్ కింగ్స్ వంటి గేమింగ్ యాప్‌లు ఉన్నాయి. అలాగే టిండర్, హింజ్, బంబుల్ వంటి డేటింగ్ యాప్‌లతో పాటు వీచాట్, షేర్‌ఇట్, యూసీ బ్రౌజర్, ట్రూకాలర్, జూమ్, డైలీహంట్ వంటి యాప్‌లూ ఉన్నాయి.

అడుగుపెడితే అరెస్టు ఖాయం : హసీనాకు బంగ్లా షాక్

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు షాక్ తగిలింది. వచ్చే నెల డిసెంబర్ 16న స్వదేశానికి తిరిగి వస్తానని ఆమె చేసిన ప్రతిపాదనను బంగ్లాదేశ్ ప్రభుత్వం తిరస్కరించింది. తన ప్రయాణం కోసం ఢిల్లీ నుంచి ఢాకాకు విమానంతో పాటు ఇతర ప్రయాణ పత్రాలు ఏర్పాటు చేయాలన్న హసీనా విజ్ఞప్తిని ఆ దేశ ప్రభుత్వం నిరాకరించింది. దేశంలోకి అడుగుపెడితే వెంటనే అరెస్టు చేస్తామని హెచ్చరించింది. ఈ మేరకు బంగ్లాదేశ్ ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. 'షేక్ హసీనా సాధారణ ప్రయాణికురాలు కాదు. కోర్టు శిక్షించిన నేరస్థురాలు. హసీనా వస్తే చేతులకు సంకెళ్లతో జైలుకు పంపుతాం. ఆమె బంగ్లా గడ్డపై అడుగుపెట్టిన వెంటనే అదుపులోకి తీసుకుని జైలుకు తరలిస్తాం. చట్టం తన పని తాను చేసుకుపోతుంది' అని ఆ ప్రకటనలో బంగ్లా ప్రభుత్వం పేర్కొంది.



ఈ నేపథ్యంలో భారత్–బంగ్లాదేశ్ సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా వచ్చే నెల బంగ్లాదేశ్ లిబరేషన్ డే అయిన 16న తాను తన స్వదేశానికి తిరిగి వెళ్తానని హసీనా వెల్లడించిన సంగతి తెలిసిందే.



జిల్లా కలెక్టర్‌పై టీవీకే ఎమ్మెల్యే లైంగిక వేధింపులు!

తమిళనాడు ప్రభుత్వ స్పందనపై మద్రాస్ హైకోర్టు ఆగ్రహం

టీవీకే ప్రభుత్వంపై మద్రాస్ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కళ్లకురిచ్చి జిల్లా కలెక్టర్‌పై అధికార పార్టీ ఎమ్మెల్యే అరుళ్ విఘ్నేశ్ లైంగిక వేధింపులకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం వ్యవహరించిన తీరును న్యాయస్థానం తప్పుబట్టింది. ఈ వ్యవహారం గురించి జూలై 31నే ప్రభుత్వానికి సమాచారం అందినప్పటికీ ఇంతకాలం ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించింది. ఈ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ లక్ష్మీనారాయణన్ ప్రభుత్వ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోపణలపై విచారణ జరిపేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన ఆదేశించారు. 'ఎవరినైనా కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు నాకు చిన్న అనుమానం వచ్చినా సహించేది లేదు' అని జడ్జి హెచ్చరించారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వ స్పందనను నిశితంగా పరిశీలిస్తామని స్పష్టం చేశారు. జూలై 31న ఫిర్యాదు అందినప్పుడే చర్యలు ఎందుకు తీసుకోలేదని జస్టిస్ లక్ష్మీనారాయణన్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్.జాన్ సత్యన్ కోర్టుకు లిఖితపూర్వక వివరణ సమర్పిస్తూ.. ఫిర్యాదుకు సంబంధించి మంగళవారం ఎఫ్ఐఆర్ నమోదు చేశామని తెలిపారు. అయితే, హైకోర్టు ఆ వివరణతో ఏకీభవించలేదు.

హోదాతో సంబంధం లేదు

'ఎమ్మెల్యేపై ఫిర్యాదు చేసిన మహిళా కలెక్టర్‌తో ప్రభుత్వం మాట్లాడిందా? ఆమె భద్రతకు అవసరమైన చర్యలు తీసుకుందా?' అని హైకోర్టు ప్రశ్నించింది. మహిళలపై లైంగిక వేధింపుల విషయంలో హోదా, స్థాయితో సంబంధం లేకుండా మహిళలందరికీ రక్షణ కల్పించాల్సిందేనని స్పష్టం చేసింది. 'ఆమె ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అయినా, పారిశుధ్య కార్మికురాలు అయినా లైంగిక వేధింపుల నుంచి రక్షించాలి' అని హైకోర్టు వ్యాఖ్యానించింది. అలాగే, బాధితురాలి గుర్తింపును వెల్లడించకూడదని గతంలో ఆదేశాలు ఇచ్చినప్పటికీ, ఆమె వ్యక్తిగత వివరాలు సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతుండడంపై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికలపై సమాచార వ్యాప్తిని అడ్డుకోవడం తమ పరిధిలో లేదని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అయితే, ప్రభుత్వ సమాధానంతో న్యాయస్థానం సంతృప్తి చెందలేదు.

ఎస్పీ కన్నా పైస్థాయి అధికారితో విచారణ

కలెక్టర్ తన ఫిర్యాదులో జిల్లా ఎస్పీ పేరును కూడా ప్రస్తావించినట్లు కోర్టు దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ స్థాయి కన్నా పైస్థాయి అధికారితో కేసు దర్యాప్తు చేయించాలని జస్టిస్ లక్ష్మీనారాయణ ఆదేశించారు. కాగా టీవీకే ఎమ్మెల్యే అరుళ్ విఘ్నేశ్ తనకు వాట్సాప్‌లో అసభ్యకరమైన, లైంగిక ఉద్దేశంతో కూడిన సందేశాలు పంపారని కళ్లకురిచ్చి జిల్లా కలెక్టర్ ఆరోపించారు. సుమారు మూడు నెలల క్రితం ఈ ఘటన జరిగినట్లు సమాచారం. అంతేకాకుండా ఆ ఎమ్మెల్యే మద్యం మత్తులో కలెక్టర్ అధికారిక నివాసానికి వెళ్లి, ఆమెతో అనుచితంగా ప్రవర్తించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.

అంతరిక్షంలో అణ్వాయుధాల మోహరింపు



వైరి దేశాల్లో ఆందోళన

రష్యా తన అణ్వాయుధాలను అంతరిక్షంలో మోహరించనుందా? అంటే ఇందుకు అవకాశాలు ఉన్నాయని జర్మనీ ఆందోళన చెందుతోంది. ఈ ఏడాది చివరి కల్లా అణ్వాయుధాలను శాటిలైట్‌ల ద్వారా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టే అవకాశం ఉందన్న వార్తలపై జర్మనీ ఇంటెలిజెన్స్ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. జర్మనీకి చెందిన కొన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు, మిలిటరీ అధికారులు, ఇంటెలిజెన్స్ వర్గాల నివేదికల ఫలితంగా రష్యా కార్యాచరణ గురించి ఆందోళనలు మొదలయ్యాయి. ఈ ఏడాది చివరి కల్లా రష్యా తన ప్రణాళికకు కార్యరూపం ఇవ్వొచ్చని కొన్ని నివేదికలు పేర్కొన్నాయి. కొన్ని నాటో సభ్య దేశాలతో సంబంధిత వర్గాలు ఈ వివరాలను ఇప్పటికే పంచుకున్నట్లు కూడా తెలిసింది. రష్యా ప్లాన్స్‌పై జర్మనీ మిలిటరీ వర్గాల్లో కూడా ఆందోళన వ్యక్తం అవుతోంది. జర్మనీ నేతలకు అక్కడి మిలిటరీ అధికారులు ఇప్పటికే తమ భయాందోళనల గురించి వివరించారు. ఈ వార్తలపై జర్మనీ ఛాన్సలర్ ఫ్రీడ్రిక్ మెర్జ్ ఓ పత్రికా సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రట్ కూడా ఈ సమావేశంలో ఉన్నారు. 'ఈ వార్తలు కొత్తేమీ కాకపోయినా ఇది చాలా ఆందోళనకరమైన అంశం. పరిస్థితి ఎక్కడికైనా తీసుకెళ్లేందుకు రష్యా సిద్ధంగా ఉందన్న విషయం ఈ వార్తలతో స్పష్టమవుతోంది' అని జర్మనీ ఛాన్సలర్ అన్నారు. నాటో దేశాల్లో ప్రతి అంగుళం భూభాగాన్ని కాపాడుకుంటామని సెక్రటరీ జనరల్ మార్క్ రట్ భరోసా ఇచ్చారు. ప్రస్తుతం తాము పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నామని జర్మనీ రక్షణ శాఖ పేర్కొంది.



ఎన్విడియా సీఈఓగా జెన్సన్ పునర్నియామకం

హర్షం వ్యక్తం చేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

ప్రముఖ చిప్ మేకర్ ఎన్విడియాకు సీఈఓగా జెన్సన్ హువాంగ్ పునర్ నియామకంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హర్షం వ్యక్తం చేశారు. తాజా ట్రెండ్‌కు తగ్గట్టుగా జెన్సన్‌కు ఓ మీమ్‌తో స్వాగతం పలికారు. చైనా గూఢచారిణిగా అనుమానాలున్న మహిళతో ఎఫైర్ బయటపడ్డాక జెన్సన్ సీఈఓ పదవి నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జెన్సన్‌ను మళ్లీ సీఈఓగా ఎంపిక చేసినందుకు ఎన్విడియాను కూడా ట్రంప్ అభినందించారు. 2024 అధ్యక్ష ఎన్నికలకు ముందు తనపై హత్యాయత్నం జరిగిన నేపథ్యంలో తీసిన ఫొటో ఆధారంగా ట్రంప్ ఈ మీమ్‌ను షేర్ చేశారు. జెన్సన్ ఓ యోధుడనే అర్థం వచ్చేలా ట్రంప్ ఈ మీమ్ ఎంచుకున్నారు. ఎఫైర్‌తో రేగిన కాంట్రవర్సీని గుర్తుకు తెచ్చేలా చేతిలో ఎర్రటి బ్రా, ముఖంపై రక్తం, బ్యాక్‌గ్రౌండ్‌లో ఎన్విడియా జెండాతో జెన్సన్ విజయోత్సాహంతో ఉన్నట్టు ట్రంప్ ఈ మీమ్‌ను షేర్ చేశారు. జెన్సన్‌ను ట్రంప్ ఎంతలా గౌరవిస్తారో చెప్పేలా ఈ మీమ్ ఉందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఎఫైర్ పేరిట జెన్సన్‌కు చెక్ పెట్టాలనుకున్న వారిని ఆయన చిత్తు చేశారని ట్రంప్ చెప్పే ప్రయత్నం చేశారు. రాజకీయాల్లో తన రీఎంట్రీ, కార్పొరేట్ రంగంలో జెన్సన్ రీఎంట్రీ దాదాపు ఒకటేనని ట్రంప్ చెప్పే ప్రయత్నం చేశారు. దాడి తరువాత ట్రంప్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి అమెరికా పగ్గాలు చేపట్టిన విషయం తెలిసిందే. ఇక ఎఫైర్ కారణంగా జెన్సన్ జాబ్ కోల్పోయినప్పటికీ ఆ తరువాత మళ్లీ అందరి మద్దతు కూడగట్టుకుని సీఈఓగా ఎన్విడియాలోకి రీఎంట్రీ ఇచ్చారు. ఎన్విడియా సంస్థ బోర్డు సోమవారం జెన్సన్‌ను సీఈఓగా పునర్ నియమించింది.

హష్‌మనీ కేసులో ట్రంప్‌నకు ఊరట

రద్దు చేయించుకునేందుకుడ మరో అవకాశం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు హష్‌మనీ కేసులో ఊరట లభించే అవకాశం ఉంది. తనపై నమోదైన క్రిమినల్ కేసును ఫెడరల్ కోర్టుకు బదిలీ చేయాలన్న ట్రంప్ అభ్యర్థనను మరోసారి పరిశీలించాలని రెండో సర్క్యూట్ అప్పీల్స్ కోర్టు సోమవారం ఆదేశించింది. దీంతో ఈ కేసులో అధ్యక్ష హోదాలో తనకు ఉన్న న్యాయపరమైన రక్షణ ఆధారంగా తీర్పును రద్దు చేయించుకునేందుకు ట్రంప్‌కు మార్గం ఏర్పడింది. ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన అప్పీల్స్ కోర్టు ఈ మేరకు రెండు పేజీల ఉత్తర్వులు జారీ చేసింది. కేసును ఫెడరల్ కోర్టుకు బదిలీ చేయాలన్న ట్రంప్ పిటిషన్‌పై సత్వరమే నిర్ణయం తీసుకోవాలని దిగువస్థాయి ఫెడరల్ కోర్టును ఆదేశించింది. గతంలో ట్రంప్ అభ్యర్థనలను పలుమార్లు తిరస్కరించిన ఫెడరల్ జిల్లా జడ్జి ఆల్విన్ హెల్లర్‌స్టీన్ నిర్ణయాల్లో తప్పిదాలు ఉన్నాయని అప్పీల్స్ కోర్టు పేర్కొంది. కాగా, 92 ఏళ్ల హెల్లర్‌స్టీన్ గత నెలలో మరణించారు.

2024 మేలో న్యూయార్క్ జ్యూరీ.. అధ్యక్షుడు ట్రంప్‌ను 34 నేరారోపణల్లో దోషిగా నిర్ధారించింది. అడల్ట్ ఫిల్మ్ నటి స్టార్మీ డేనియల్స్‌కు చెల్లించిన 1.30 లక్షల డాలర్లకు సంబంధించిన వివరాలను దాచిపెట్టేందుకు వ్యాపార రికార్డులను తారుమారు చేశారన్నది ట్రంప్‌పై ఉన్న ప్రధాన అభియోగం. దీంతో నేరానికి పాల్పడినట్లు నిర్ధారణ అయిన తొలి అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ నిలిచారు. అయితే, తనపై వచ్చిన ఆరోపణలను ఆయన ఖండించారు. ఈ కేసులో ఆయనకు ఎలాంటి శిక్ష పడలేదు. సోమవారం వెలువడిన తాజా ఉత్తర్వులతో న్యూయార్క్ రాష్ట్ర కోర్టులో కొనసాగుతున్న ట్రంప్ అప్పీల్ ప్రక్రియకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. కేసుపై ఫెడరల్ కోర్టు అధికార పరిధి తేలేవరకు రాష్ట్ర కోర్టుల్లో తదుపరి విచారణలు నిలిపివేయాలని ట్రంప్ తరఫు న్యాయవాది రాబర్ట్ గియుఫ్రా జూనియర్ కోరారు. ఈ మేరకు అప్పీల్స్ విభాగానికి ఆయన లేఖ రాశారు. ఫెడరల్ కోర్టుకు ఈ కేసును బదిలీ చేయకపోతే రాష్ట్ర అప్పీళ్ల ప్రక్రియ పూర్తయ్యేందుకు సంవత్సరాలు పట్టవచ్చని, ఆ తర్వాతే సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశం ఉంటుందని గియుఫ్రా వాదించారు. మరోవైపు, కేసును రాష్ట్ర కోర్టులోనే కొనసాగించాలని మాన్‌హటన్ జిల్లా అటార్నీ కార్యాలయం తరఫున అప్పీళ్ల విభాగం చీఫ్ స్టీవెన్ వూ వాదించారు. నిరుడు ఆగస్టులో ఫెడరల్ న్యాయమూర్తి హెల్లర్‌స్టీన్ ట్రంప్ అభ్యర్థనను మూడోసారి తిరస్కరించడంతో ఆయన రెండో సర్క్యూట్ కోర్టును ఆశ్రయించారు. అంతకుముందు కూడా కేసును ఫెడరల్ కోర్టుకు బదిలీ చేయాలన్న ట్రంప్ అభ్యర్థనను హెల్లర్‌స్టీన్ తిరస్కరించారు. అయితే, గతంలో ఈ వ్యవహారాన్ని పరిశీలించిన అప్పీల్స్ కోర్టు.. అధ్యక్షుడి అభ్యర్థనకు సంబంధించిన కీలక అంశాలను పరిగణనలోకి తీసుకోవడంలో హెల్లర్‌స్టీన్ విఫలమయ్యారని పేర్కొంది. ఆయన అభ్యర్థనను మరోసారి సమీక్షించాలని ఆదేశించింది. తాజా ఉత్తర్వులపై ట్రంప్ న్యాయ బృందం హర్షం వ్యక్తం చేసింది. అయితే, కేసును ఫెడరల్ కోర్టుకు బదిలీ చేయడం, అధ్యక్షుడికి ఉన్న రక్షణ ఆధారంగా తీర్పును రద్దు చేయడం వంటి అంశాలపై తుది నిర్ణయం ఇంకా వెలువడాల్సి ఉంది.



రష్యా యుద్ధనౌకపై ఉక్రెయిన్ దాడి : డ్రోన్లతో దారుణంగా పేల్చివేత

రష్యాకు ఉక్రెయిన్ ఊహించని షాక్ ఇచ్చింది. ఏకంగా 2,700 కిలోమీటర్ల దూరంలో ఉన్న రష్యా యుద్ధనౌకను డ్రోన్లతో పేల్చేసింది. లిబియాలోని బెంఘాజీ నౌకాశ్రయంలో నిలిపి ఉంచిన రష్యా నౌకాదళానికి చెందిన 'మెర్క్యురీ'పై ఏడు నౌకాదళ డ్రోన్లతో దాడి చేసింది. ఈ దాడిలో నౌక మునిగిపోయినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ ప్రకటించారు. ఈ ఆపరేషన్‌తో రష్యా నౌకాదళానికి గట్టి దెబ్బ తగిలిందని ఉక్రెయిన్ పేర్కొంది. కాగా, ఈ నెల 22న ఈ దాడి జరిగినట్లు తెలుస్తోంది.





హిజాబ్ లేకుండా పాడిన గాయక బృందానికి 74 కొరడా దెబ్బల శిక్ష

ఇరాన్ న్యాయస్థానం తీర్పుపై ప్రపంచ దేశాల నిరసన

హిజాబ్ లేకుండా పాట పాడినందుకు ఓ గాయనికి ఇరాన్ న్యాయస్థానం 74 కొరడా దెబ్బల శిక్ష విధించింది. ఈ తీర్పుతో మహిళల హక్కులపై ఆ దేశంలో మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. పరస్తూ అహ్మదీ(29) గాయనిగా ఇరాన్‌లో మంచి పేరు సంపాదించుకున్నారు. సంగీత ప్రదర్శన కోసం ఆమె 2024 డిసెంబర్‌లో ఖోమ్ నగరానికి చేరుకున్నారు. అక్కడ నలుగురు గాయకులతో కలిసి హిజాబ్ లేకుండా పాటలు పాడారు. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయగా.. లక్షల కొద్దీ లైకులు వచ్చాయి. అయితే హిజాబ్ లేకుండా అహ్మదీ పాట పాడడాన్ని అక్కడి న్యాయస్థానం తీవ్రంగా పరిగణించి కేసు నమోదు చేసింది. విచారణ జరిపిన అనంతరం పరస్తూ అహ్మదీతో పాటు ఆమె బృందంలో ఒక్కొక్కరికి 74 కొరడా దెబ్బల శిక్ష విధిస్తున్నట్లు కోర్టు ప్రకటించింది. అలాగే రెండేళ్లపాటు విదేశీ ప్రయాణాలు, సంగీత ప్రదర్శనలపైనా నిషేధం విధించింది. సోమవారం ఈ కొరడా దెబ్బల శిక్ష అమలైనట్లు సమాచారం. ఈ నేపథ్యంలో స్త్రీల స్వేచ్ఛ, వస్త్రధారణపై అంతర్జాతీయంగా చర్చ మొదలైంది. ఇరాన్‌లో మహిళలు అణచివేతకు గురవుతున్నారని కొందరు వాపోతున్నారు. ఈ ఘటన తరువాత ఆ దేశంలో పలు నిరసనలు వ్యక్తమయ్యాయి. దీనిపై మానవ హక్కుల సంస్థలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. నాలుగేళ్ల క్రితం జరిగిన అమినీ మరణ ఉదంతాన్ని ప్రస్తావిస్తూ.. మహిళల హక్కులను ఆ దేశం అణచివేస్తోందని పేర్కొంటున్నాయి. 2022లో అమినీ(22) అనే యువతి హిజాబ్ సరిగ్గా ధరించలేదన్న కారణంతో ఇరాన్‌లో అరెస్ట్ అయ్యారు. తరువాత ఆమె పోలీస్ కస్టడీలోనే మరణించారు. అప్పట్లో దీనిపై ఎన్నో ఆందోళనలు జరిగాయి.

క్రికెట్ బాల్‌పై ఆ నిషేధాన్ని ఎత్తేయాలి



బంతికి మెరుపు తెచ్చేందుకు ఉమ్మి రాయడంపై ఉన్న నిషేధాన్ని తొలగించాలని భారత క్రికెట్ జట్టు కెప్టెన్ శుభమన్ గిల్ డిమాండ్ చేశాడు. కరోనా ముగిసి ఏడెనిమిదేళ్లు అవుతున్నా ఇంకా ఆ నిషేధం కొనసాగించడం సరైంది కాదని అతను అభిప్రాయపడ్డాడు. ఆ నిషేధం ఇంకా ఎందుకు కొనసాగుతోందో తనకు అర్థం కావడం లేదని గిల్ అన్నాడు. న్యూజిల్యాండ్, భారత్ మొదటి టెస్టు డ్రాగా ముగిసిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ గిల్ ఆ వ్యాఖ్యలు చేశాడు. న్యూజిల్యాండ్‌తో ఆ టెస్టులో భారత్ తన మొదటి ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు కోల్పోయి 720 పరుగుల భారీ స్కోరు చేసి డిక్లేర్ చేసింది. ఆఖరి రోజు న్యూజిలాండ్ ఓవర్లన్నీ ఆడేసి 239 పరుగులకు 5 వికెట్లే కోల్పోయి మ్యాచ్‌ను డ్రాగా ముగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బంతికి లాలాజలం రాయడంపై ఉన్న నిషేధాన్ని తొలగించాలని గిల్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కాగా.. నిరుడు ఐపీఎల్‌లో ఈ నిషేధాన్ని ఎత్తివేశారు. బంతికి ఉమ్మి రాయకుండా 2020 కరోనా మహమ్మారి సమయంలో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఈ నిషేధాన్ని తాత్కాలికంగా అమల్లోకి తెచ్చింది. రెండేళ్ల తర్వాత ఆ నిషేధాన్ని శాశ్వతం చేసింది. ప్రస్తుతానికి ఆ నిషేధాన్ని ఎత్తేసే ఆలోచన ఐసీసీకి లేనట్లు తెలుస్తోంది. స్వీట్లు, బబుల్ గమ్, మింట్ వంటి పదార్థాలు తింటూ బంతికి ఉమ్మి రాస్తే, అది బంతిపై ప్రభావం చూపుతుందని, అలాంటి పనులు కరెక్టు కావని ఐసీసీ వాదిస్తోంది. ఈ నేపథ్యంలో నిషేధం ఎత్తివేయడానికి తగిన కారణాలు కనిపించడం లేదని ఐసీసీ చెబుతోంది.

సహచరుడికి జట్టు కెప్టెన్ అండగా ఉండాలి

ఆకాశ్‌దీప్‌పై కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తీరును తప్పుపట్టిన రహానే



న్యూజిలాండ్‌తో తొలి టెస్టు సందర్భంగా భారత్ పేసర్ ఆకాశ్‌దీప్ పైన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ వ్యవహరించిన తీరును మాజీ క్రికెటర్ అజింక్య రహానె తప్పుబట్టాడు. కెప్టెన్ అనే వాడు క్లిష్ట పరిస్థితుల్లో జట్టు సభ్యులకు మద్దతుగా ఉండాలే తప్ప.. విమర్శలు చేయకూడదని వెనక్కి వెళ్లమంటూ సంకేతం ఇచ్చాడు. ఇక మిడాన్‌లో ఫీల్డింగ్ చేస్తున్న ఆకాశ్.. బంతిని సరైన సమయంలో అందుకొని స్ట్రైకింగ్ ఎండ్ వైపు విసరలేకపోవడంతో మిచెల్ త్రుటిలో తప్పించుకున్నాడు. అప్పటికే వికెట్ల కోసం ఎదురు చూస్తున్న గిల్.. ఆకాశ్ తప్పిదంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు.దీనిపై ఓ టీవీ ఛానల్‌లో రహానె మాట్లాడుతూ.. ఆకాశ్‌కు మద్దతుగా నిలిచాడు. ఆటలో ఇవన్నీ సహజమని.. అంతమాత్రన సహచరుడిపై చిరాకు పడటం సరైన పద్ధతి కాదని హితవు పలికాడు. 'బంతివైపు చూడకుండా.. తర్వాతి ఓవర్‌ను ఎలా వేయాలనే దాని గురించి ఆకాశ్ ఆలోచిస్తున్నట్లు కనిపిస్తోందని, అందుకే సరిగా స్పందించలేకపోయాడని తెలిపాడు. ఇలాంటి సందర్భంలో కెప్టెన్‌తో పాటు సహచర ఆటగాళ్ల మద్దతు చాలా అవసరని రహానె అన్నాడు. న్యూజిలాండ్ బ్యాటర్ల పోరాడటంతో వెల్లింగ్టన్ టెస్ట్ డ్రాగా ముగిసిన సంగతి తెలిసిందే.



చెలరేగిన సూర్యవంశీ

యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో 16 బంతుల్లో అర్ధశతకం..28 బంతుల్లోనే శతకం!

టీమిండియా చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ లిస్ట్-ఏ క్రికెట్‌లో సంచలనం సృష్టించాడు. ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ వన్డే టోర్నీలో భాగంగా యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో 28 బంతుల్లోనే శతకం సాధించాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో ఇదే అత్యంత వేగవంతమైన సెంచరీ కావడం విశేషం. గతంలో జేక్ ఫ్రేజర్ ఆస్ట్రేలియా దేశవాళీ క్రికెట్‌లో 29 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. ఆ రికార్డును తాజాగా వైభవ్ బ్రేక్ చేశాడు.250 పరుగుల లక్ష్య ఛేదనలో 9 ఓవర్ల తర్వాత భారత్ 162/2 స్కోరును నమోదు చేసింది. సూర్యవంశీ, రింకు సింగ్ క్రీజులో ఉన్నారు. సూర్యవంశీ 16 బంతుల్లో తన అర్ధ సెంచరీని, 28 బంతుల్లో సెంచరీని పూర్తి చేసుకున్నాడు. అలానే 40 బంతుల్లో 150 పరుగులు, 52 బంతుల్లో డబుల్ సెంచరీ సాధించిన వైభవ్.. యూఏఈ బౌలర్లకు చుక్కలు చూపించాడు. ద్విశతకం సాధించిన అనంతరం తొలి బంతికే వైభవ్ ఔటయ్యాడు. భారత్ సెమీ-ఫైనల్స్‌లో తమ స్థానాన్ని ఖరారు చేసుకోవడానికి భారీ తేడాతో గెలవాలని కసితో ఆడుతోంది. టాస్ గెలిచిన తొలుత బ్యాటింగ్ చేసిన యూఏఈ.. 50 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 249 పరుగులు చేసింది. హర్‌ప్రీత్ సింగ్ భాటియా 144 బంతుల్లో 130 పరుగులతో రాణించాడు. భారత బౌలర్లలో అర్షద్ ఖాన్ నాలుగు వికెట్లు సాధించాడు.

యువభారతసంచలనం..!

యూఏఈపై 7 వికెట్ల తేడాతో సునాయాస విజయం



ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ వన్డే టోర్నీలో భారత్ ఎ జట్టు సెమీస్‌కు దూసుకెళ్లింది. మంగళవారం యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 250 పరుగుల లక్ష్యాన్ని కేవలం 14.2 ఓవర్లలోనే యువ భారత్ అలవోకగా ఛేదించింది. వైభవ్ సూర్యవంశీ (204) వీర విధ్వంసం సృష్టించి యూఏఈ బౌలర్లకు చుక్కలు చూపించాడు. లిస్ట్ ఎ క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ, 150, డబుల్ సెంచరీ చేసిన బ్యాటర్‌గా వైభవ్ చరిత్ర సృష్టించాడు. 16 బంతుల్లో 50, 28 బంతుల్లో 100, 40 బంతుల్లో 150, 52 బంతుల్లో 200 పరుగులు పూర్తి చేసుకున్నాడు. మ్యాచ్ విషయానికి వస్తే...టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన యూఏఈ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 249 పరుగులు చేసింది. వన్ డౌన్ బ్యాటర్ హర్‌ప్రీత్ సింగ్ భాటియా (144 బంతుల్లో 130; 12 ఫోర్లు, 4 సిక్సర్లు) సూపర్ సెంచరీతో రాణించాడు. అయితే మిగతా ప్లేయర్లు ఆశించిన స్థాయిలో బ్యాటింగ్ చేయలేదు. చివర్లో కెప్టెన్ బాసిల్ హమీద్ (36 నాటౌట్) ఓ మోస్తరు ఇన్నింగ్స్ ఆడటంతో యూఏఈ 250 మార్క్ దగ్గరగా వచ్చింది. మిగతా ప్లేయర్లలో ముహమ్మద్ షాదాద్ (28), ఈథన్ డిసౌజా (25) రెండంకెల స్కోర్లు చేశారు. భారత బౌలర్లలో అర్షద్ ఖాన్ 4 వికెట్లు పడగొట్టగా.. హర్షిత్ రాణా, సూర్యాంశ్ షేడ్గే, హర్ష్ దూబే, షాబాజ్ అహ్మద్ తలో వికెట్ తీశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన భారత్.. ఆరంభ నుంచి దూకుడుగా ఆడింది. అభిషేక్ శర్మ 12 పరుగులకే ఔటయ్యాడు. ఇదే సమయంలో వైభవ్ రూపంలో యూఏఈ బౌలర్లకు పట్టపగలు చుక్కలు కనిపించాయి. అతడి విధ్వంసం ధాటికి బంతులు ఎటు వెయ్యాలో అర్థం కానీ అయోమయస్థితిలోకి యూఏఈ బౌలర్లు చేరారు. 250 టార్గెట్‌లో వైభవ్ ఒక్కటే 52 బంతుల్లో 204 పరుగులు చేశాడంటే.. అతడు ఏ స్థాయిలో చెలరేగి ఆడాడో అర్థం చేసుకోవచ్చు. 50 ఓవర్ల మ్యాచ్.. ఈ చిచ్చర పిడుగు దెబ్బకు టీ20గా మారింది. మిగిలిన బ్యాటర్లలో రింకూ సింగ్ 27, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ 3 పరుగులు చేశారు. తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో అదిరిపోయే ప్రదర్శన చేసిన యంగ్ ఇండియా.. ఘన విజయంతో సెమీస్‌లోకి దూసుకెళ్లింది.

చైతన్య రథం
సినిమా
బుధవారం 25 నవంబరు 2026 IX

స్ఫూర్తిని కలిగించే సినిమా!

'ఆకాశంలో ఒక తార'పై మెగాస్టార్ ప్రశంసలు



టాలీవుడ్‌లో తెరకెక్కిన లేటెస్ట్ చిత్రం 'ఆకాశంలో ఒక తార'పై మెగాస్టార్ చిరంజీవి తాజాగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఈ సినిమా తన మనసును ఎంతో కదిలించిందని మెగాస్టార్ చిరంజీవి కొనియాడారు. ఇంత స్ఫూర్తిదాయకమైన కథను ఎంతో నమ్మకంతో, అద్భుతంగా తెరకెక్కించిన దర్శకుడు పవన్ సాధినేనిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యంగా సినిమా సెకండాఫ్ అంతా తను ఎంతో భావోద్వేగానికి లోనయ్యానని పేర్కొన్నారు. దుల్కర్ సల్మాన్, సాత్విక వీరవల్లి తమ సహజమైన నటనతో పాత్రలకు ప్రాణం పోశారని, శృతి హాసన్, రుహానీ శర్మ సహా నటీనటులందరూ తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారని చిరంజీవి ప్రశంసించారు. అలాగే జి.వి. ప్రకాష్ సంగీతం, సుజిత్ సారంగ్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ కథలోని భావోద్వేగాలను మరింతగా మనసుకు హత్తుకునేలా చేశాయని, ప్రతి సాంకేతిక విభాగం పనితీరు ప్రశంసనీయమని అన్నారు. తల్లిదండ్రులందరూ తప్పకుండా తమ పిల్లలతో కలిసి ఈ సినిమా చూడాలని, ఈ కథ వారిలో గొప్ప స్ఫూర్తిని నింపుతుందని తాను మనస్ఫూర్తిగా నమ్ముతున్నట్లు మెగాస్టార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్మాణ సంస్థలు స్వప్న సినిమా, గీతా ఆర్ట్స్, లైట్ బాక్స్ మీడియాతో పాటు చిత్ర బృందం మొత్తానికి చిరంజీవి తన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.



సాలిడ్ యాక్షన్ డ్రామా రౌడీ జనార్ధన...

గ్యాప్ నుంచి యాక్షన్ మొదలెట్టిన విజయ్ దేవరకొండ!

టాలీవుడ్ సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా నటించిన రీసెంట్ సినిమా 'రణబాలి' ఇప్పుడు ఓటిటిలో అదరగొడుతున్న సంగతి తెలిసిందే. ఇక ఈ సినిమా తర్వాత తన నుంచి రానున్న తదుపరి అవైటెడ్ సినిమానే రౌడీ జనార్ధన. యువ దర్శకుడు రవికిరణ్ కోలా తెరకెక్కిస్తున్న ఈ సాలిడ్ యాక్షన్ డ్రామా చాలా వరకు షూట్‌ని పూర్తి చేసుకుంది.

అయితే రణబాలి రిలీజ్ తర్వాత తీసుకున్న కొంచెం గ్యాప్ నుంచి మళ్ళీ యాక్షన్‌ని మొదలు పెట్టినట్టు తెలుస్తుంది. చిన్న వెకేషన్ తర్వాత వచ్చిన విజయ్ ఇప్పుడు రౌడీ జనార్ధన కొత్త షెడ్యూల్ ని మహారాష్ట్రలో మొదలు పెట్టినట్టుగా తెలుస్తుంది. సో మొత్తానికి రౌడీ బాయ్ ఫ్యాన్స్ ని అలరించేందుకు సిద్ధం అయ్యాడని చెప్పాలి. ఇక ఈ సినిమాలో కీర్తి సురేష్ విజయ్ సరసన హీరోయిన్ గా నటిస్తుండగా క్రిస్టో గ్జావియర్ సంగీతం అందిస్తున్నాడు. అలాగే దిల్ రాజు ఈ సినిమాని నిర్మాణం వహిస్తున్నారు.



27న 'భోగి' విడుదల

చార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'భోగి' ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. దర్శకుడు సంపత్ నంది డైరెక్ట్ చేస్తున్న ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా చిత్రాన్ని నవంబర్ 27న గ్రాండ్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అయ్యారు. పలుమార్లు వాయిదా పడుతూ వచ్చిన ఈ చిత్రంపై మేకర్స్ పూర్తి ధీమాగా ఉన్నారు. ఇక ఈ సినిమా తాజాగా సెన్సార్ పనులు కూడా ముగించుకుంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డ్ 'U' సర్టిఫికెట్ జారీ చేసింది. 1960ల నేపథ్యంలో సాగే ఈ చిత్రం తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు బ్యాక్‌డ్రాప్ కథతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతుంది. ఇక ఈ చిత్రానికి 2 గంటల 29 నిమిషాల రన్‌టైమ్‌ను మేకర్స్ లాక్ చేసినట్లు తెలుస్తోంది. అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్ పై ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత కె.కె.రాధామోహన్ ప్రొడ్యూస్ చేస్తున్నారు.

మహేశ్ పుట్టిన రోజు కానుకగా రాజమౌళి వారణాసి



టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న ప్రెస్టీజియస్ చిత్రం 'వారణాసి' కోసం ప్రేక్షకులు ఏ రేంజ్‌లో ఎదురుచూస్తున్నారో అందరికీ తెలిసిందే. ఈ సినిమాను దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కిస్తుండటంతో ఈ సినిమాపై అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఇక ఈ సినిమాతో రాజమౌళి, మహేష్ ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేసేందుకు రెడీ అవుతున్నారు. అయితే, ఈ చిత్రాన్ని తొలుత ఏప్రిల్ 7, 2027లో రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. కానీ, ప్రస్తుతం కొన్ని కారణాల వల్ల ఈ చిత్రం వాయిదా పడే అవకాశం ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో ఈ సినిమా కొత్త రిలీజ్ డేట్ ఎప్పుడు ఉంటుందా అని అభిమానులు ఆసక్తిగా చూస్తున్నారు. ఈ క్రమంలో రాజమౌళి వారణాసి చిత్రాన్ని పర్ఫెక్ట్ టైమ్‌లో అందించేందుకు ప్లాన్ చేస్తున్నాడట. ఈ చిత్రాన్ని ఆయన జూలై లేదా ఆగస్టులో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, ఆగస్టు తొలి వారంలో ఈ సినిమాను రిలీజ్ చేస్తే, మహేష్ బాబు బర్త్ డే అయిన ఆగస్టు 9కి ఫ్యాన్స్‌కి సాలిడ్ ట్రీట్ ఇచ్చినట్లు ఉంటుందని మేకర్స్ భావిస్తున్నారు. కానీ, ఇప్పటికే ఈ సినిమాపై నెలకొన్న బజ్, క్రేజ్ దృష్ట్యా ఈ చిత్రాన్ని మరింత లేటుగా రిలీజ్ చేయడం మంచిది కాదని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. అంతేగాక, ఈ సినిమా కోసం ఫ్యాన్స్‌ను మరింత వెయిట్ చేయించడం కూడా బాగుండదని పలువురు కామెంట్స్ చేస్తున్నారు. దీంతో ఏదేమైనా ఈ చిత్రాన్ని అనుకున్న సమయానికే తీసుకురావాలని వారణాసి మేకర్స్ గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.

తెలుగులోనూ అదే రీతిగా రామాయణం

ఈ ఏడాది బాలీవుడ్ సినిమా నుంచి వచ్చిన లేటెస్ట్ భారీ చిత్రమే 'రామాయణ పార్ట్ 1'. బాలీవుడ్ సూపర్ స్టార్ రణబీర్ కపూర్ హీరోగా సాయి పల్లవి, యష్ లాంటి బిగ్ స్టార్స్ కలయికలో దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కించిన ఈ భారీ విజువల్ అండ్ ఎమోషనల్ డ్రామా విడుదల అయ్యి బాలీవుడ్ హిస్టరీలో రికార్డు వసూళ్లు అందుకుంటుంది.

అయితే బాలీవుడ్ మార్కెట్ మన తెలుగులో కూడా మెల్లగా పుంజుకుంటూ వస్తుంది. ఇది వరకు బాలీవుడ్ నుంచి వచ్చిన పలు సినిమాలు తెలుగు వెర్షన్ లో బాగానే వసూళ్లు రాబట్టాయి. అయితే మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ నటించిన యాక్షన్ సినిమా వార్ 2 మొత్తం వసూళ్ళని రామాయణం పార్ట్ 1 క్రాస్ చేసినట్టు ఇప్పుడు తెలుస్తుంది. వార్ 2 సినిమా 56.7 కోట్ల గ్రాస్ ని తెలుగు వెర్షన్ లో రాబడితే ఈ లైఫ్ టైం వసూళ్ళని రామాయణం 19 రోజుల్లో క్రాస్ చేసినట్టు పి ఆర్ లెక్కలు చెబుతున్నాయి.

దీనితో రామాయణ తెలుగు వెర్షన్ లో అత్యధిక వసూళ్లు సాధించిన బాలీవుడ్ సినిమాగా నిలిచింది అని చెప్పవచ్చు. ఇక ఈ చిత్రానికి హన్స్ జిమ్మర్, ఏ ఆర్ రెహమాన్ లు సంగీతం అందించగా నమిత్ మల్హోత్రా నిర్మాణం వహించారు.

